# విశ్వంవాయిస్

అవినీతిపై- అక్షరసమరం...

తెలుగు దినపత్రిక VISWAMVOICE TELUGU DAILY





SIMULTANEOUSLY PUBLISHED FROM EAST GODAVARI DISTRICT, CERCULATED AT IN WEST GODAVARI, VISAKHAPATNAM, SRIKAKULAM, VIJAYANAGARAM, VIJAYAWADA, HYDERABAD, BANGLORE, CHENNAI, DELHI, MUMBAI, TIRUPATHI, ANANTAPUR, GUNTUR, KADAPA, KHAMMAM, KARIMNAGAR, KURNOOL, NELLORE, NIZAMABAD, ONGOLE

సంపుటి : 07 | సంచిక : 334 | అమలాపురం | ఎడిటర్ :కె. సునీల్‌కుమార్ | శుక్రవారం 2 ఆగస్టు 2024 | పేజీలు : 12 | వెల : 2/-


### మళ్లీ ఇరుక్కున్న వివాదాస్పద మహిళా

## ఐఏఎస్ అధికారి!



**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ :** ఏపీ ఐఏఎస్ అధికారి వై. శ్రీలక్ష్మి గురించి తెలియనివారెవరూ లేరంటే అతిశయోక్తి కాదు. వైఎస్సార్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు గనుల శాఖ కార్యదర్శి హోదాలో ఓబుళాపురంలో అక్రమ మైనింగ్ కు అనుమతులు ఇచ్చారని ఆమె **మిగతా 2లో..**

### యువ నేతకు బీజేపీ

## జాతీయ అధ్యక్ష పదవి!



**న్యూఢిల్లీ, విశ్వంవాయిస్ న్యూస్ :** బీజేపీ జాతీయ అధ్యక్ష పదవికి మహారాష్ట్ర బీజేపీ నేత, ఆ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, ప్రస్తుత ఉప ముఖ్యమంత్రి అయిన దేవేంద్ర ఫడ్నవీస్ ఎంపికవుతారని తెలుస్తోంది. ఈ మేరకు జాతీయ మీడియా కథనాలు పేర్కొంటున్నాయి. మహారాష్ట్రలో విదర్భ ప్రాంతంలో బీజేపీకి గట్టి నాయకుడిగా దేవేంద్ర ఫడ్నవీస్ ఉన్నారు. ముఖ్యంగా నాగపూర్ ప్రాంతంలో ఆయనకు మంచి పలుకుబడి ఉంది. కాగా ప్రస్తుతం **మిగతా 2లో..**

### ఎప్పుడు బడితే అప్పుడు

## మీడియాను పిలుస్తారా?



**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ :** నేను వస్తుంటే.. కనీసం మీరు మీడియా వాళ్లను కూడా పిలవడం లేదు. చిన్నచిన్నవి కాదు.. కదా? మెయిన్ మీడియా.. మెయిన్ మీడియాను పిలవండి. మన వాయిస్ వినిపించాలంటే.. మెయిన్ మీడియా ఉండాలి" - నిన్న మొన్నటి వరకు మీడియా గురించి.. బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు.. దగ్గుబాటి పురందేశ్వరి చేసిన వ్యాఖ్యలు ఇవి. నిజమే.. బీజేపీ రాష్ట్ర చీఫ్‌గా ఆమెకు ఆ అధికారం.. ఆ ప్రచారం **మిగతా 2లో..**



## ఎస్సీ, ఎస్టీ వర్గీకరణపై సుప్రీం

# సంచలన తీర్పు

### మంద కృష్ణమాదిగ భావోద్వేగం



సుప్రీంకోర్టు తీర్పుతో మంద కృష్ణమాదిగ భావోద్వేగానికి గురయ్యారు. మీడియా ఎదుట కంటనీరు పెట్టుకున్న మంద కృష్ణ.. తమ 30 ఏళ్ల పోరాటానికి న్యాయం జరిగిందంటూ వ్యాఖ్యానించారు. సుప్రీంకోర్టు తీర్పు న్యాయాన్ని **మిగతా 2లో..**

### మంద కృష్ణమాదిగ భావోద్వేగం

### మాదిగ విశ్వరూప సభలో ప్రధాని మోదీ ప్రసంగం

### చంద్రబాబు, జగన్‌లలో ఎవరికి మేలు ?

**న్యూఢిల్లీ, విశ్వంవాయిస్ న్యూస్ :** ఎస్సీ వర్గీకరణపై సుప్రీం కోర్టు చారిత్రక తీర్పును వెల్లడించింది. ఎస్సీల ఉపవర్గీకరణకు రాష్ట్రాలకు అవకాశం ఇవ్వాలని సర్వోన్నత న్యాయ స్థానం తమ తీర్పులో చెప్పింది. ఎస్సీ వర్గీకరణ చెల్లుబాటుపై ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ చంద్రచూడ్ నేతృత్వంలోని ఏడుగురు న్యాయమూర్తుల ధర్మాసనం ఈ తీర్పును వెలువరించింది. ఎస్సీ వర్గీకరణ అంశంపై ఈ ఏడాది ఫిబ్రవరిలో సుప్రీంకోర్టులో 3 రోజుల పాటు విచారణ జరిగింది. వర్గీకరణ సమర్థనీయమేనని నాడు కేంద్ర ప్రభుత్వం కోర్టుకు తెలిపింది. సుదీర్ఘ **మిగతా 2లో..**

### సూపర్ 6 కాదు..

## 'సూపర్ -3' సక్సెస్ !




ఎన్నికల సమయంలో టీడీపీ అధినేత చంద్రబాబు ప్రకటించిన సూపర్ -6 పథకాల అమలు వ్యవహారం.. ఇప్పటికీ సందిగ్ధంగానే ఉంది. అమలు చేసే విషయంపై నాయకులు ఎలాంటి వ్యాఖ్యలు చేయడం లేదు. జగన్ రాష్ట్రాన్ని ఆర్థిక విధ్వంసం చేశారని.. సో.. ఇప్పటికిప్పుడు వాటిని అమలు చేయలేమని.. అన్న విధంగానే చంద్రబాబు వ్యాఖ్యానించారు. అయితే.. క్షేత్రస్థాయిలో పరిస్థితి మాత్రం దీనికి భిన్నంగా ఉంది. అప్పులు ఉన్న విషయం ముందుగా తెలియదా!? అంటూ.. కొందరు ప్రశ్నిస్తున్నారు. మరోవైపు.. కమ్యూనిస్టులు కూడా సూపర్ -6 పథకాలను అమలు చేయాల్సిందేనని పట్టుబడుతున్నారు. వీరు ఉద్యమాలు చేసినా చేయకపోయినా.. మీడియా మీటింగుల్లో మాత్రం దంచి కొడుతున్నారు. దీంతో సర్కారు ఇప్పుడు అంతర్మథనంలో పడిపోయింది. సూపర్ -6 ను ఎలా అమలు చేయాలన్న విషయంపై ఆలోచన చేస్తోంది. దీనిలో భాగంగా **మిగతా 2లో..**

### సుప్రీం తీర్పు..

## వర్గీకరణకు సిద్ధం


### ఉద్యోగ నోటిఫికేషన్లనూ సవరిస్తాం : రేవంత్



**హైదరాబాద్, విశ్వంవాయిస్ న్యూస్ :** సరిగ్గా అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్న సమయంలో ఎస్సీ, ఎస్టీ వర్గీకరణపై సుప్రీం కోర్టు **మిగతా 2లో..**

### వైసీపీ కీలక నేత పెద్దిరెడ్డికు

## దెబ్బ మీద దెబ్బ !



**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ :** పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఆయన భార్యకు సంబంధించి 142 స్థిరాస్తుల వివరాలను ఎన్నికల **మిగతా 2లో..**

## లోకేష్ ఓఎస్డీగా యంగ్ ఆఫీసర్

**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ :** ప్రస్తుతం కూటమి ప్రభుత్వం కొలువుదీరిన వేళ కేబినెట్ లో ఎక్కువ మంది యంగ్ మంత్రులే ఉన్నారనే చర్చ ఇటీవల బాగా జరిగింది. ఇదే సమయంలో.. ఎమ్మెల్యే టిక్కెట్లు కూడా ఎక్కువగా ఉన్నంతలో యువకులకే ఎక్కువ ప్రిఫరెన్స్ ఇచ్చారనే మాటలూ వినిపిస్తున్నాయి. అయితే... ఇలా యువకులకు పెద్ద పీట వేయడం వెనుక లోకేష్ పాత్ర కీలకం అనే మాటలు వినిపించాయి. ప్రధానంగా.. యంగ్ అండ్ ఎక్స్ పీరియన్స్ మేళవింపును ఆయన ప్రిఫర్ చేస్తున్నారని అంటున్నారు! ఈ నేపథ్యంలో తన ఓఎస్డీగా లోకేష్ తాజా ఎంపిక కూడా ఆ దిశగానే ఉందని తెలుస్తోంది. ఈ సమయంలో తాజాగా కడప జిల్లా నుంచి ఏరి కోరి ఓ యంగ్ ఆఫీసర్ ను మానవ వనరుల శాఖలో లోకేష్ తన ఓఎస్డీగా నియమించుకున్నారు! ఆయన పేరు ఆకుల వెంకటరమణ. అవును.. ఏపీ **మిగతా 2లో..**






## మా 30 ఏళ్ల పోరాటానికి న్యాయం జరిగింది

4

### కేఏ పాల్ మళ్లీ

## సంచలన వ్యాఖ్యలు



**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ :** ఆయన చేసే వ్యాఖ్యలు, ఇచ్చే హామీలు నమ్మశక్యం కాదు కాబట్టి ఆయన మాటలను అంతా లైట్ తీసుకుంటూ ఉంటారు. కాబోయే తెలంగాణ **మిగతా 2లో..**

## పిఠాపురానికి పొలిటికల్ గ్లామర్




**పిఠాపురం, విశ్వంవాయిస్ న్యూస్ :** పిఠాపురం అంటే ఇపుడు పొలిటికల్ గా వెరీ ఫ్యామస్ అని చెప్పాలి. జనసేన అధినేత పవన్ కళ్యాణ్ భారీ మెజారిటీతో గెలిచిన సీటు అది. ఆ మీదట పవన్ కళ్యాణ్ ఉప ముఖ్యమంత్రిగా కూడా స్థానం అందుకుని కీలక బాధ్యతలు స్వీకరిస్తున్నారు. దాంతో ఏపీలో దీంతో ఏపీలో ఏ నియోజకవర్గానికి లేని పొలిటికల్ గ్లామర్ పిఠాపురానికి వచ్చేసింది. పిఠాపురాన్ని దేశంలోనే అగ్ర స్థానంలో నిలబెడతామని జనసేన నేతలు ఎన్నికల వేళ చెప్పారు. ఇపుడు దానికి అనుగుణంగా పవన్ కళ్యాణ్ పిఠాపురంలోనే తన నివాసం ఏర్పాటు చేసుకుంటున్నారు. అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో అభివృద్ధి కార్యక్రమాల కోసం ఒక యాక్షన్ ప్లాన్ ని తయారు చేస్తున్నారు. పవన్‌తో పాటుగా పిఠాపురం బాధ్యతలు చూసుకునేందుకు జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి హోదాలో నాగబాబు ఉన్నారు. కాకినాడ జనసేన ఎంపీ తంగెళ్ళ ఉదయ్ శ్రీనివాస్ కూడా ఆ మధ్య **మిగతా 2లో..**

### మొదలయిన

## జగన్ 'దర్బార్'



ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల్లో వైసీపీ అనూహ్యంగా పరాజయం పాలైంది. వై నాట్ 175 అంటూ చివరకు 11 స్థానాలకే చాప చుట్టేసింది. వైసీపీ అధినేత జగన్, మంత్రి పదవులు నిర్వహించినవారిలో పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి మినహా మిగిలినవారంతా ఓటమి పాలయ్యారు. జగన్ అధికారంలో ఉన్న ఐదేళ్లు పూర్తిగా తాడేపల్లి క్యాంప్ ఆఫీసు, నివాసానికే పరిమితమయ్యారని.. ప్రజలకు ఆయన దూరమయ్యారని.. అందుకే ఓటమి పాలు కావల్సి వచ్చిందని విశ్లేషణలు సాగాయి. 2019 ఎన్నికల ముందు ప్రత్యేక హోదా, రైతుల కోసం **మిగతా 2లో..**

(మొదటిపేజీ తరువాయి)

## ఐఏఎస్ అధికారి!

అభియోగాలు ఎదుర్కొన్నారు. ఆ కేసులో కొన్నాళ్లు జైలుపాలు కూడా అయ్యారు. అయితే 2019లో జగన్ ప్రభుత్వం వచ్చాక శ్రీలక్ష్మి దశ తిరిగింది. ఆమెకు ఏకంగా ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా హోదా కల్పించారు. కీలకమైన పురపాలక, పట్టణాభివృద్ధి శాఖలకు శ్రీలక్ష్మి స్పెషల్ చీఫ్ సెక్రటరీగా వ్యవహరించారు. ఈ క్రమంలో అమరావతి రాజధాని విషయంలో పలు వివాదాస్పద నిర్ణయాలను తీసుకున్నారనే విమర్శలు ఉన్నాయి. ఈ నేపథ్యంలోనే ఇటీవల చంద్రబాబు ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టాక శ్రీలక్ష్మి కలవడానికి వెళ్తే.. ఆమెతో మాట్లాడటానికి చంద్రబాబు ఇష్టపడలేదనే వార్తలు వచ్చాయి. కనీసం ఆమె ఇచ్చిన పూల బొకేను కూడా తీసుకోలేదని టాక్ నడిచింది. ఈ నేపథ్యంలో ఇటీవల భారీ ఎత్తున జరిగిన ఐఏఎస్ అధికారుల బదిలీల్లో శ్రీలక్ష్మికి ఎక్కడా చంద్రబాబు ప్రభుత్వం పోస్టింగ్ ఇవ్వలేదు. ఆమెను జీఏడీలో రిపోర్టు చేయాలని ఆదేశాలు ఇచ్చింది. కాగా ఇప్పుడు శ్రీలక్ష్మి మరో వివాదంలో కూరుకుపోయారు. కృష్ణా జిల్లా కేంద్రం మచిలీపట్నంలో ఆమె తన తండ్రి యర్రా నాగేశ్వరరావు పేరుతో పార్కు నిర్మించారని వెల్లడైంది. తన తండ్రి పేరుతో పార్కు నిర్మించడంతో ఏ ఇబ్బంది లేకపోయినా ఇందుకోసం ప్రజాధనాన్ని వెచ్చించారనే విషయం బయటపడింది. దీంతో శ్రీలక్ష్మి వివాదంలో కూరుకుపోయారు. ఈ ఏడాది జనవరి 24న మచిలీపట్నంలో తన తండ్రి పేరుతో శ్రీలక్ష్మి పార్కును ప్రారంభించారు. ఈ పార్కుకు మచిలీపట్నం నగరపాలక సంస్థ రూ.18 లక్షలు ఖర్చు చేయగా ఏపీ గ్రీనరీ అండ్ బ్యూటిఫికేషన్ విభాగం ఏకంగా రూ.2 కోట్లు వెచ్చించినట్లు సమాచారం. ఇలా మొత్తం మీద తన తండ్రి పేరుతో ఏర్పాటు చేసిన పార్కుకు శ్రీలక్ష్మి ఏకంగా రూ.2.18 కోట్ల ప్రజ్యాధనాన్ని వెచ్చించారనే విమర్శలు రేగుతున్నాయి. కాగా శ్రీలక్ష్మి తండ్రి ఒక సాధారణ రైల్వే ఉద్యోగి అని తెలుస్తోంది. రైల్వేలో ఇంజనీర్ గా పనిచేసి పదవీ విరమణ చేశారు. ప్రజాధనంతో ఏర్పాటు చేసిన పార్కులకు జాతీయ నాయకులు, స్వాతంత్ర్య సమరయోధుల పేర్లు, వివిధ రంగాల్లో లబ్ధిప్రతిష్టులైనవారి పేర్లు పెడుతుంటారు.

## వర్గీకరణకు సిద్ధం

తీర్పు రావడంతో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించారు. ఎస్సీ వర్గీకరణపై సుప్రీం కోర్టు తీర్పునకు అనుగుణంగా ఏబీసీడీ వర్గీకరణ చేసేందుకు తమ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుందని స్పష్టం చేశారు. అంతేగాక మరో కీలక ప్రకటననూ ఆయన చేశారు. తెలంగాణలో ఇప్పుడు అమలులో ఉన్న ఉద్యోగ నోటిఫికేషన్ లలో కూడా మాదిగ, మాదిగ ఉప కులాలకు రిజర్వేషన్లను అమలు చేసేందుకు ప్రభుత్వం తగిన చర్యలు చేపడుతుందని వివరించారు. ఇందుకోసం అవసరమైతే ఆర్డినెన్స్ తీసుకొస్తామని తెలిపారు.

**అసెంబ్లీలో పోరాడాం :** మాదిగ, ఎస్సీ ఉప కులాలకు వర్గీకరణకు గతంలో వాయిదా తీర్మానం ఇస్తే బీఆర్ఎస్ ప్రభుత్వం అలంపూర్ అప్పటి ఎమ్మెల్యే సంపత్ కుమార్ ను సస్పెండ్ చేసిందని సీఎం రేవంత్ విమర్శించారు. ఇక తమ ప్రభుత్వం వచ్చాక 2023 డిసెంబర్ 23న ఉప ముఖ్యమంత్రి భట్టివిక్రమార్క, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహలు సుప్రీంకోర్టులో వాదనలు వినిపించేందుకు అడ్వొకేట్ జనరల్ ను పంపించారని పేర్కొన్నారు. వర్గీకరణపై సుప్రీంకోర్టు లో న్యాయ నిపుణులతో వాదనలు వినిపించామన్నారు. ఈ మేరకు తెలంగాణ ప్రభుత్వం చేసిన ప్రయత్నం ఫలించిందని చెప్పుకొచ్చారు. వర్గీకరణపై సుప్రీంకోర్టు రాజ్యాంగ ధర్మాసనం ఇచ్చిన తీర్పునకు మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు చెబుతున్నామని సీం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.

**ఇదీ వర్గీకరణ కథ :** ఎస్సీ, ఎస్టీల్లో రిజర్వేషన్ల ఫలాలు అందరికీ సమానంగా అందడం లేదనే వాదనతో వర్గీకరణ డిమాండ్ మొదలైంది. 2011 జనాభా లెక్కల ప్రకారం ఉమ్మడి ఏపీలో ఎస్సీ జనాభా 1,38,78,078. వీరిలో మాదిగలు 67 లక్షలు. మాలలు 55 లక్షలు. ఈ ప్రకారం మాదిగలు 12 లక్షలు ఎక్కువ. కానీ, తమకు రిజర్వేషన్ ఫలాలు జనాభా ప్రకారం అందడం లేదనేది మాదిగల వాదన. మరోవైపు 30 ఏళ్ల కిందట మంద క్రిష్ణ మాదిగ సారథ్యంలో మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి (ఎమ్మార్పీఎస్) మొదలైంది. ఉమ్మడి ఏపీలో చంద్రబాబు సీఎంగా ఉండగా వర్గీకరణ చేపట్టారు. అయితే, వైఎస్ ప్రభుత్వం ఏర్పడ్డాక సుప్రీం కోర్టు దీనిని కొట్టివేసింది. ఎస్సీ వర్గీకరణ రాజ్యాంగ విరుద్ధం అని పేర్కొంది. అదే న్యాయస్థానం సరిగ్గా 20 ఏళ్ల అనంతరం సంచలన తీర్పు ఇచ్చింది. అయితే, అప్పటి ఉమ్మడి ఏపీ రెండుగా విడిపోయింది.

## దెబ్బ మీద దెబ్బ !

అఫిడవిట్ లో ప్రకటించలేదని బోడె రామచంద్ర యాదవ్ తన పిటిషన్ లో పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ లో జగన్ ప్రభుత్వ హయాంలో నంబర్ టూగా చక్రం తిప్పారు.. పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి. విద్యుత్, గనుల శాఖ మంత్రిగా పనిచేసిన ఆయన రాయలసీమను తన కనుసైగతో శాసించారు. రాయలసీమలో ఆయన చెప్పినవారికే వైసీపీ తరఫున సీట్లు దక్కాయి. టీడీపీ అధినేత చంద్రబాబును కుప్పం నియోజకవర్గంలో కాలుపెట్టనీయకుండా అడ్డుకోవడంతోపాటు ఆయనను ఓడించడానికి పెద్దిరెడ్డి గట్టిగానే ప్రయత్నించారు. అయితే డామిట్.. కథ అడ్డం తిరిగింది అన్నట్టు ఇటీవల ఎన్నికలలో వైసీపీ ఓడిపోవడంతో పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డికి కష్టాలు మొదలయ్యాయి. ఇటీవలి అసెంబ్లీ ఎన్నికల్లో చిత్తూరు జిల్లా పుంగనూరు నుంచి పెద్దిరెడ్డి గెలుపొందినా చాలా తక్కువ మెజారిటీతోనే బయటపడ్డారు. మంత్రిగా ఉన్న సమయంలో గనులు, విద్యుత్ శాఖలో భారీ అవినీతి, అక్రమాలకు పాల్పడ్డారని, అలాగే అసైన్డ్ భూములు, చుక్కల భూములను పెద్ద ఎత్తున తన కుటుంబం పరం చేసుకున్నారని పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిపైన అభియోగాలు ఉన్నాయి. ఈ విషయాలపైన కూటమి ప్రభుత్వం దృష్టిపెట్టింది. తమ భూములను కబ్జా చేశారని పెద్ద ఎత్తున బాధితులు అధికారులకు ఫిర్యాదులు అందజేస్తున్నారు. మదనపల్లి సబ్ కలెక్టరేట్ లో భూముల రికార్డులు కాలిపోవడం వెనుక కూడా పెద్దిరెడ్డి పాత్ర ఉందనే అభియోగాలు వ్యక్తమవుతున్నాయి. ఈ క్రమంలో పెద్దిరెడ్డి ముఖ్య అనుచరులు, ఆయన పీఏ, తదితరులను పోలీసులు ప్రశ్నిస్తున్నారు. పెద్దిరెడ్డికి సహకరించారనే ఆరోపణలు ఎదుర్కొంటున్న కొందరు అధికారులను ప్రభుత్వం సస్పెండ్ చేసింది. ఇప్పుడు ఈ కష్టాలు చాలవన్నట్టు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డికి మరో ఇబ్బంది ఎదురైంది. ఎన్నికల అఫిడవిట్ లో పెద్దిరెడ్డి అన్ని విషయాలను వెల్లడించలేదని.. కొన్ని విషయాలను దాచారని.. ఎన్నికల్లో ఆయనపై పోటీ చేసిన భారత చైతన్య యువజన పార్టీ (బీసీవై) అధ్యక్షుడు బోడె రామచంద్ర యాదవ్ కోర్టులో పిటిషన్ వేశారు. పెద్దిరెడ్డి ఎన్నికను చెల్లనిదిగా కొట్టేయాలని కోరారు. పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఆయన భార్యకు సంబంధించి 142 స్థిరాస్తుల వివరాలను ఎన్నికల అఫిడవిట్ లో ప్రకటించలేదని బోడె రామచంద్ర యాదవ్ తన పిటిషన్ లో పేర్కొన్నారు. తద్వారా ఎన్నికల సంఘాన్ని, ప్రజలను మోసం చేశారని ఆరోపించారు. ఈ నేపథ్యంలో ఆయన ఎన్నికను రద్దు చేయాలని కోర్టును విన్నవించారు.

### సామాజిక న్యాయం కోసం అమరులైన ప్రతి ఒక్కరికి

## సుప్రీంకోర్టు తీర్పు అంకితం

### ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి ధూళి జయరాజ్ మాదిగ



**రాయవరం, విశ్వంవాయిస్ న్యూస్:** సామాజిక న్యాయం కోసం అలుపెరు గని పోరాటం చేసి అమరులైన ప్రతి ఒక్కరికి సుప్రీంకోర్టు తీర్పు అంకి తం చేస్తున్నామని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకుడు ధూళి జయరాజు మాదిగ అన్నారు. గురువారం మండల కేంద్రమైన రాయవరంలో మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జయరాజు మాట్లాడుతూ మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ 30 ఏళ్ల సుదీర్ఘ పోరాటం ఫలితం ఈరోజు ఫలించిందని అన్నారు. ఎస్సీ ఉప కులాల్లోని సామాజిక న్యాయం కోసం అలుపెరుగని పోరాటం చేసి అమరులైన ప్రతి ఒక్కరికి సుప్రీంకోర్టు తీర్పు అంకితం చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ చంద్రమళ్ళ రామకృష్ణ, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు చంద్రమళ్ళ సామ్యూల్ రాజ్, మందపల్లి కొండలరావు, పెదపాటి శాంతరాజు, చంద్రమళ్ళ సంజయ్ రాజు, దార్ల సతీష్ కుమార్, వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

## సంచలన వ్యాఖ్యలు

ముఖ్యమంత్రిని తానేనని, జగన్ తన పార్టీలో చేరితే ప్రధానిని చేస్తానని, పవన్ కల్యాణ్ తన పార్టీలో చేరితే ఏపీ ముఖ్యమంత్రిని చేస్తానని కేఏ పాల్ గతంలో పలుమార్లు చెప్పారు. దేశంలో పార్లమెంటు ఎన్నికల్లో 175 స్థానాల్లో పోటీ చేస్తానని కూడా ఆయన గతంలో ప్రకటించారు. అయితే ఇవేమీ జరగలేదనుకోండి. అయినా.. కేఏ పాల్ తనపై వచ్చే మీమ్స్, సెటైర్లను పెద్దగా పట్టించుకోరు. యథాలాపంగా తాను చెప్పాలనుకున్నది చెప్పే తీరతారు. ఇప్పుడు కూడా కేఏ పాల్ మరోసారి ఏసేశారు. తన సలహా వల్లే అమెరికా ప్రస్తుత అధ్యక్షుడు జో బైడెన్ వచ్చే ఎన్నికల బరి నుంచి తప్పుకున్నారని కేఏ పాల్ తెలిపారు. జో బైడెన్ వచ్చే అమెరికా అధ్యక్ష ఎన్నికల బరి నుంచి తప్పుకోవాలని తానొక వీడియో చేశానని.. ఆ వీడియో విడుదల అయిన 48 గంటల్లోనే ఎన్నికల బరి నుంచి తప్పుకుంటున్నట్టు జో బైడెన్ ప్రకటించారని కేఏ పాల్ చెప్పుకొచ్చారు.

## జాతీయ అధ్యక్ష పదవి!

బీజేపీ జాతీయ అధ్యక్షుడిగా జేపీ నడ్డా ఉన్నారు. ఆయన పదవీకాలం జూన్ లోనే ముగిసింది. అంతేకాకుండా నడ్డా ఇప్పటికే రెండు పర్యాయాలు బీజేపీ జాతీయ అధ్యక్షుడిగా వ్యవహరించారు. ప్రస్తుతం మోదీ ప్రభుత్వంలో వైద్య, ఆరోగ్య శాఖలకు కేబినెట్ మంత్రిగా ఉన్నారు. ఈ నేపథ్యంలో బీజేపీలో యువ నేతగా, ఎలాంటి అవినీతి ఆరోపణలు లేని దేవేంద్ర ఫడ్నవీస్ పై బీజేపీ పెద్దలు దృష్టి సారించారని తెలుస్తోంది. అందులోనూ ఆయన ఆర్ఎస్ఎస్ కు అత్యంత ఇష్టుడని సమాచారం. ఆర్ఎస్ఎస్ కేంద్ర కార్యాలయం ఉన్న నాగపూర్ కు చెందిన నేతే దేవేంద్ర ఫడ్నవీస్ కావడం గమనార్హం. ఈ క్రమంలో కొద్ది రోజుల క్రితం ఢిల్లీలో జరిగిన నీతిఆయోగ్ సమావేశానికి మహారాష్ట్ర ఉప ముఖ్యమంత్రి హోదాలో దేవేంద్ర ఫడ్నవీస్ కూడా హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ ఆయనతో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. తమ మనసులో మాటను ఫడ్నవీస్ కు చెప్పినట్టు తెలుస్తోంది. ఈ సందర్భంగా ప్రధాని మోదీతో ఫడ్నవీస్ కుటుంబం ఫొటో కూడా దిగింది. ఈ నేపథ్యంలో ప్రస్తుతం మహారాష్ట్ర ఉప ముఖ్యమంత్రిగా ఉన్న దేవేంద్ర ఫడ్నవీస్ తన పదవికి రాజీనామా చేస్తారని తెలుస్తోంది. ఇక ఆయన ఢిల్లీకి వెళ్తారని చెబుతున్నారు. కాగా 2014 అక్టోబర్ నుంచి 2019 నవంబర్ వరకు ఐదేళ్లు దేవేంద్ర ఫడ్నవీస్ మహారాష్ట్ర ముఖ్యమంత్రిగా ఉన్నారు. ఆ తర్వాత జరిగిన ఎన్నికల్లోనూ బీజేపీ, శివసేనకు కూటమికి మెజార్టీ సీట్లు రావడంతో ఫడ్నవీస్ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టారు. అయితే శివసేన తమకు ముఖ్యమంత్రి పీఠం కావాలని కూటమి నుంచి వైదొలిగింది. దీంతో మెజార్టీ లేక ఫడ్నవీస్ కొద్ది రోజులకే రాజీనామా చేయాల్సి వచ్చింది. ఈ క్రమంలో రెండేళ్లపాటు శివసేన అధ్యక్షుడు ఉద్ధవ్ థాకరే.. కాంగ్రెస్, ఎన్సీపీల మద్దతుతో ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టారు. ఈ ఏడాది చివరలో మహారాష్ట్ర అసెంబ్లీకి ఎన్నికలు జరగాల్సి ఉంది. ఈ నేపథ్యంలో ఆయన ఎంపిక బీజేపీకి మేలు చేస్తుందనే ఆశాభావంతో ఆ పార్టీ పెద్దలు ఉన్నారని తెలుస్తోంది.

## మీడియాను పిలుస్తారా?

కావాల్సిందే. ఎవరూ తప్పుబట్టరు. కానీ, కీలకమైన సమయంలో మాత్రం మీడియాకు ఆమె ముఖం చాటేయడం ఇప్పుడు చర్చకు దారితీస్తోంది. "మేడం వస్తున్నారు. మీడియాను పిలుద్దామా?" అని తాజాగా ఓ నాయకుడు చెప్పారు. దీనికి ఆమె ఖస్సు న బుస కొట్టారట. "మైండుందా లేదా? సమయం సందర్భం చూసుకోవక్కర్లేదా? ఎప్పుడు పడితే అప్పు డు మీడియాను పిలుస్తారా?" అని ఫోన్‌లోనే నిప్పులు చెరిగారు. ప్రస్తుతం పార్లమెంటు సమావేశాలు జరుగుతున్న నేపథ్యంలో ప్రతిశనివారం-ఆదివారం ఆమె ఏపీలోనే ఉంటున్నారు. ఈ సందర్భంగా మీడియాతోనూ మాట్లాడుతున్నారు. కానీ, గత రెండు వారాలుగా మాత్రం మీడియాకు ముఖం చాటేస్తున్నారు చిన్నమ్మ. సైలెంట్‌గా పరుచూరుకు, రాజమండ్రికి వచ్చి వెళ్లిపోతున్నారు. ఇదేసమయంలో స్థానిక నాయకులకు కూడా కొన్ని సూచనలు చేశారని బీజేపీ నేతల మధ్య చర్చ సాగుతోంది. "ఎవరూ కూడా రాష్ట్ర ప్రభుత్వం గురించి మాట్లాడొద్దు!" అన్నది దాని సారాంశం. దీంతో మీడియా ముందుకు వచ్చేందుకు మిగిలిన నాయకులు కూడా రావడం లేదు. వచ్చినా. మోడీ భజన, సీతమ్మ స్తోత్రాలతో సరిపుచ్చుతున్నారు.

## సంచలన తీర్పు

వాదనల తర్వాత ఫిబ్రవరి 8న తీర్పును రిజర్వు చేసిన సుప్రీంకోర్టు.. ఇవాళ నిర్ణయాన్ని వెల్లడించింది.. విద్యా ఉద్యోగాల్లో రిజర్వేషన్ల కోసం ఎస్సీ, ఎస్టీ వర్గీకరణ అవసరమని చీఫ్ జస్టిస్ చంద్రచూడ్ నేతృత్వంలోని ఏడుగురు సభ్యుల ధర్మాసనం 6:1 నిష్పత్తితో తీర్పును వెల్లడించింది.. దీనివల్ల ఎస్సీ ఎస్టీలోని వెనుకబడిన కులాలకు లబ్ధి చేకూరుతుందని అభిప్రాయపడింది. వర్గీకరణతో సమానత్వానికి భంగం వాటిల్లదని.. సీజెఐ చంద్రచూడ్ పేర్కొన్నారు. వర్గీకరణతో ఆర్టికల్ 14లోని సమానత్వ హక్కుకు భంగం వాటిల్లదు.. వర్గీకరణ అనేది ఆర్టికల్ 341/2కి ఉల్లంఘన కాదు .. ఆర్టికల్ 15, 16లో వర్గీకరణ వ్యతిరేకించే అంశాలూ లేవని తెలిపారు. ఎస్సీ, ఎస్టీల్లో క్రిమీలేయర్‌ను గుర్తించడానికి రాష్ట్రాలు.. ఒక నిర్దిష్టమైన విధానాలు తీసుకురావాలని.. జస్టిస్ గవాయ్ పేర్కొన్నారు. కాగా..వర్గీకరణపై ఈవీ చెన్నయ్య వెర్సస్ స్టేట్ ఆఫ్ ఏపీ' కేసులో.. 2 దశాబ్దాల క్రితం ఇచ్చిన తీర్పును సుప్రీంకోర్టు పక్కకుపెట్టింది.

**లైవ్ వీడియో :** ఇదిలాఉంటే.. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల ముందు హైదరాబాద్ మాదిగ విశ్వరూప సభలో ప్రధాని మోదీ సైతం వర్గీకరణకు అనుకూలంగా మాట్లాడారు. ఎస్సీ వర్గీకరణ న్యాయమైన డిమాండ్ అని, సుప్రీం కోర్టులో కూడా వర్గీకరణకు అనుకూలంగా తీర్పు వచ్చేలా కేంద్ర ప్రభుత్వం కృషి చేస్తుందని నాడు ప్రధాని మోదీ అన్నారు.

ఎస్సీ వర్గీకరణ : చంద్రబాబు జగన్ లలో ఎవరికి మేలు ? దేశ జనాభాలో వారి వాటా పాతిక నుంచి ముప్పయి శాతం అని అంచనాలు ఉన్నాయి.

దేశంలోనే ఒక బలమైన సామాజిక వర్గానికి సంబంధించి దేశ అత్యున్నత న్యాయస్థానం సంచలన తీర్పు వెలువరించింది. సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ చంద్రచూడ్ నాయకత్వంలోని ఏడుగురు సభ్యుల ధర్మాసనం ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా నిర్ణయం తీసుకుంది. ఏడింట ఆరుగురు సభ్యుల అనుకూల మద్దతుతో ఈ తీర్పు వెలువరించారు. ఇదిపుడు దేశవ్యాప్తంగా రాజకీయ ప్రకంపనలు సృష్టిస్తోంది. దేశంలో ఎస్సీలు అత్యంత బలమైన సామాజిక వర్గం. దేశ జనాభాలో వారి వాటా పాతిక నుంచి ముప్పయి శాతం అని అంచనాలు ఉన్నాయి. ఇక ఉమ్మడి ఏపీలో చూస్తే మాలలు మాదిగలు సరిసమానంగా ఉంటారు. అయితే ఏపీలో మాలల ఆధిక్యం ఎక్కువ. మాదిగలు తెలంగాణాలో అధికంగా ఉంటారు. ఇపుడు ఎస్సీ వర్గీకరణ తరువాత రెండు తెలుగు రాష్ట్రాల రాజకీయం ఎలా ఉండబోతోంది అన్న చర్చ మొదలైంది. ఈ సంచలన తీర్పు ఎవరికి మేలు చేకూరుస్తుంది అన్నది కూడా ఇపుడు అందరిలో ఏర్పడుతున్న ఒక భావన. ఏపీలో మాలలు అత్యధికంగా ఉంటారు. మాదిగల సంఖ్య తక్కువ. మొత్తం రిజర్వుడు సీట్లు 29తో పాటు అనేక ఇతర నియోజకవర్గాలలో మాలలు ఎక్కువగా ప్రభావితం చేసే స్థాయిలో ఉన్నారు. అలాగే కొన్ని చోట్ల మాదిగల డామినేషన్ ఉంది. ఇక ఎస్సీ వర్గీకరణకు ఆద్యుడు టీడీపీ అధినేత చంద్రబాబు అని చెప్పాలి. తెలుగుదేశం పార్టీకి ఎస్సీలలో మొదటి నుంచి మద్దతు లేదు. దాంతో 1997లో మంద క్రిష్ణ మాదిగ ప్రారంభించిన మాదిగల రిజర్వేషన్ పోరాటానికి టీడీపీ సానుకూలంగా స్పందించింది. అలా ఉమ్మడి ఏపీ సీఎం గా చంద్రబాబు ఎస్సీ వర్గీకరణ చేశారు. అలా మాదిగల మద్దతు పొందారు. ఆయన సొంతంగా 1999లో గెలిచినపుడు మాదిగల మద్దతు తెలంగాణాలో అపారంగా అందుకున్నారు. ఇక 2004లో కాంగ్రెస్ అధికారంలోకి రావడంతో ఈ వర్గీకరణకు వైఎస్సార్ అడ్డుకట్ట వేశారు. అలా మొదటి నుంచి ఉన్న మాలల మద్దతుని కాంగ్రెస్ కి అందేలా చూసారు. ఇక ఎస్సీల వర్గీకరణ మీద అనేక రాజకీయ న్యాయ పోరాటాల తరువాత తుది తీర్పు వెలువడింది. దీంతో ఇపుడు ఏపీలో ఎవరికి లాభం అన్న చర్చ వస్తోంది. ఏపీలో చూస్తే కాంగ్రెస్ ఓటు బ్యాంక్ ని జగన్ 2012 నుంచే కొల్లగొట్టారు. అది కాస్తా 2019 నాటికి పూర్తిగా వైసీపీ పరం అయింది. ఎస్సీ ఎస్టీ నియోజకవర్గాలలో వైసీపీ ఆనాడు విజయఢంకా మోగించింది. అదే 2024 వచ్చేసరికి మాత్రం ఎస్సీలు వైసీపీకి దూరంగా జరిగి టీడీపీ కూటమికి మద్దతు ఇచ్చారు. ఇది రాజకీయంగా మార్పు కోరుతూ తీసుకున్న నిర్ణయం తప్పితే సామాజికవర్గం పరంగా దన్ను అయితే కాదని విశ్లేషణలు ఉన్నాయి. ఇపుడు చూస్తే సుప్రీం కోర్టు తీర్పుతో మాలలు మధనం చెందుతున్నారు. తమ అవకాశాలు ఇపుడు తగ్గిపోతాయన్న ఆందోళన వారిలో ఉంది. అసలు ఎస్సీ వర్గీకరణకు కారకుడు చంద్రబాబు అన్నది కూడా వారిలో ఉందని అంటారు. ఈ పరిణామాల క్రమంలో మంద క్రిష్ణ మాదిగ కూడా చంద్రబాబుని పొగిడారు. ఆయన వల్లనే ఈ వర్గీకరణ సాధ్యపడింది అని తీర్పు తరువాత చేసిన వ్యాఖ్యలలో చెప్పారు. ఇక చంద్రబాబు కూడా దీని మీద రియాక్ట్ అయ్యారు. మాదిగలకు అవకాశాలు ఇచ్చింది తామే అని అన్నారు. అన్ని సామాజిక వర్గాలను తాము ఆదుకుంటామని బాబు చెప్పినా మాదిగలు అయితే టీడీపీకి శాశ్వత ఓటు బ్యాంక్ కాబోతున్నారు అలాగే మాలలలో మాత్రం భిన్నమైన వైఖరి కనిపిస్తోంది. వారు తిరిగి వైసీపీ వైపు మళ్ళేలా ఈ తీర్పు ఉండబోతోంది అని అంటున్నారు.

### నాగంపల్లిలో ఆరోగ్యంపై

## అవగాహన కార్యక్రమం



**సీతానగరం విశ్వం వాయిస్ న్యూస్:** తూర్పుగోదావరి జిల్లా సీతానగరం మండలం నాగంపల్లి గ్రామంలో మండల వైద్యాధికారి ఎన్. రాజు ఆధ్వర్యంలో ఫ్యామిలీ ఫిజీషియన్ ప్రోగ్రాం జరిగింది. ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని దీర్ఘకాలిక రోగాలతో బాధపడే వారికి ఫ్యామిలీ ఫిజీషియన్ ప్రోగ్రాం ద్వారా మంచి వైద్యం అందించాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు వైద్యాధికారి తెలిపారు. ప్రతి ఒక్కరు ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించి వైద్యుల సలహా మేరకు నడుచుకోవాలని తెలియజేశారు. వచ్చిన రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి ఎన్ రాజు ఎం ఎల్ హెచ్ పి జ్ఞాన సుందరి, ఏఎన్ఎం మంగ, ఆశాలు విజయ, లక్ష్మి, వెంకమ్మ తదితర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## 'సూపర్ -3' సక్సెస్ !

ప్రభుత్వంపై ఆర్థిక భారపడని సూపర్ -3 పథకాలను అమలు చేసేదిశగా అడుగులు వేస్తుండడం గమనార్హం. సూపర్ -6 పథకాలు చూస్తే.. 1) పింఛన్లను పెంచడం, 2) తల్లికి వందనం పేరుతో స్కూలుకు వెళ్లే ప్రతిచిన్నారికీ రూ.15000 చొప్పున ఇవ్వడం. 3) నిరుద్యోగ భృతి కింద రూ.3000 ఇవ్వడం. 4) మహిళలకు ఆర్టీసీలో ఉచిత ప్రయాణం. 5) రైతులకు ఇన్ పుట్ సబ్సిడీ కింద ఏటా రూ.20000. 6) ఆడబిడ్డ నిధి కింద 18 ఏళు నిండిన యువతుల నుంచి మహిళలకు రూ.1500 చొప్పున నెల నెలా ఇవ్వడం. ఈ ఆరు పథకాలను చంద్రబాబు చాలా సీరియస్‌గా తీసుకున్నారు. ఇప్పుడు ఏం చేస్తారు? సూపర్ -6ను తాము అమలు చేస్తామని చెప్పిన చంద్రబాబు.. ఇప్పుడు వాటి విషయంలో కొంత ఆలోచన పడినట్టు చెప్పుకొచ్చారు. భయం వేస్తోందనికూడా అన్నారు. అయినా. వీటిని అమలు చేసి తీరాలన్న డిమాండ్లు వస్తున్న నేపథ్యంలో ప్రజలకు వ్యతిరేకత అనే ఆయుధం ఇవ్వకుండా.. ముందుగా మూడు పథకాలను అమలు చేయాలని నిర్ణయించారు. వీటిలో 1) పింఛన్లను పెంచడం. దీనిని అమలు చేస్తున్నారు. 2) ఆర్టీసీలో మహిళలకు ఉచిత ప్రయాణం. దీనివల్ల ఇప్పటికిప్పుడు సర్కారుపై వేల కోట్ల భారం పడదు. నెలకు 250 కోట్ల వరకు భారం పడుతుందని అంచనా. దీనిని పెద్ద ఇబ్బందిగా భావించడం లేదు. 3) సూపర్ సిక్స్‌లో లేని.. అన్నా క్యాంటీన్లను ఏర్పాటు చేయడం. వీటిని ఆగస్టు 15న రాష్ట్రంలో 100 క్యాంటీన్లను ఏర్పాటు చేయడం ద్వారా.. వ్యతిరేకత పెరగకుండా చూడాలని నిర్ణయించారు.

## మంద కృష్ణమాదిగ భావోద్వేగం

బతికించిందంటూ పేర్కొన్నారు. కోటాలో సబ్‌కోటాపై సుదీర్ఘకాలంగా కోర్టులో కేసులు ఉన్నాయి.. ఈ క్రమంలో ఉపవర్గీకరణ కోరుతూ ఎమ్మార్పీఎస్ సుప్రీంను ఆశ్రయించింది.. పంజాబ్ ప్రభుత్వం సైతం వర్గీకరణపై సుప్రీంలో కేసు వేసింది.. ఈ ఏడాది ఫిబ్రవరిలో సుప్రీంలో 3 రోజులు సుదీర్ఘ వాదనలు సైతం జరిగాయి.

## లోకేష్ ఓఎస్డీగా యంగ్ ఆఫీసర్

మంత్రి లోకేష్ ఓఎస్డీగా యంగ్ ఆఫీసర్ ఆకుల వెంకటరమణ నియమితులయ్యారు. దీంతో... లోకేష్ ఈ స్థాయిలో కడపలో ఉన్న ఆయన్ను ఏరి కోరి మరీ తెచ్చుకొన్నారంటే.. ఈయనలో ఉన్న ప్రత్యేకత ఏమిటనే చర్చ మొదలైంది. ఇప్పుడు ఆయన వివరాలు తెలుసుకొందాం...! ప్రకాశం జిల్లా మార్కాపురానికి చెందిన శ్రీరాములు - లక్ష్మీనరసమ్మల కుమారుడు ఈ వెంకట రమణ. సాధారణ రైతు కుటుంబంలో జన్మించిన ఆయన.. చిన్ననాటి నుంచీ కష్టపడి చదివారు. ఈ క్రమంలో విద్యాభ్యాసం మొత్తం మార్కాపురంలో జరిగింది. 2000లో ఇంటర్ పూర్తయ్యాక బీటెక్ సీటు కోసం ఏడాది పాటు సొంతంగా ఎంసెట్ కు ప్రిపేర్ అయ్యి 2001లో వెయ్యి ర్యాంక్ సాధించారు. ఈ క్రమంలో... నాలుగేళ్లు బీటెక్ తర్వాత క్యాంపస్ సెలక్షన్స్ లో ఓ ప్రముఖ ఎలక్ట్రానిక్స్ సంస్థలో సర్క్యూట్ డిజైనర్ ఇంజినీర్ గా ఉద్యోగం సాధించారు. ఇలా ప్రైవేట్ ఉద్యోగం చేస్తూనే ఖాళీ సమయాల్లో కొలీగ్స్ తో కలిసి సమీప ప్రాంతాల్లోని స్కూళ్లకు వెళ్లి, అక్కడ విద్యార్థులకు పాఠాలు చెప్పేవారు! ఈ నేపథ్యంలోనే ప్రజలకు మరింత సేవ చేయాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వ ఉద్యోగం కోసం ప్రయత్నాలు ముమ్మరం చేశారు. ఇందులో భాగంగా... ఏపీపీఎస్సీ గ్రూప్-1 కు తొలిసారిగా 2011లో హాజరుకాగా, ఇంటర్వ్యూ వరకూ వెళ్లారు. అయితే... దురదృష్టవసాత్తు అది కాస్తా రద్దైంది.

## పిఠాపురానికి పొలిటికల్ గ్లామర్

దాకా పిఠాపురం పార్టీ ఇంచార్జిగా చేసినవారే. దాంతో పార్టీ అధినేత సొంత నియోజకవర్గం కాబట్టి అభివృద్ధి కార్యక్రమాల విషయంలో ఆయన కూడా ఎంపీగా తన వంతు బాధ్యతను నిర్వహిస్తూ పిఠాపురం మీద స్పెషల్ ఫోకస్ పెడుతున్నారు. ఇపుడు వీరికి తోడుగా జనసేన నుంచి తొలిసారి ఎమ్మెల్సీగా గెలిచి ఆ పార్టీకి శాసనమండలిలో మొదటి ప్రాతినిధ్యం అందించిన పిడుగు హరిప్రసాద్ కూడా జై పిఠాపురం అంటున్నారు. ఆయన పిఠాపురాన్ని దత్తత తీసుకుంటాను అని సంచలన ప్రకటన చేశారు. ప్రోటోకాల్ ప్రకారం ఒక ఎమ్మెల్సీకి ఏదో ఒక అసెంబ్లీ నియోజకవర్గాన్ని సొంత నియోజకవర్గంగా చేసుకునే అవకాశం ఉంది. అలా హరిప్రసాద్ కూడా పిఠాపురాన్ని దత్తత తీసుకుని అభివృద్ధి చేస్తాను అని చెబుతున్నారు. ఎమ్మెల్సీగా ఆయన తన పరపతిని పలుకుబడిని ఉపయోగించి పిఠాపురం అభివృద్ధికి తన వంతు గా పనిచేస్తాను అని చెప్పడంతో జనసైనికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. పిఠాపురం ఎంతో అదృష్టం చేసుకుందని కూడా అంటున్నారు. పిఠాపురం కోసం ఇంత మంది ఇన్ని రకాలుగా ముందుకు వచ్చి పనిచేస్తుంటే ఆ నియోజకవర్గం దేశంలోనే నంబర్ గా రానున్న అయిదేళ్ళలో ఎదగడం ఖాయమని అంటున్నారు. మొత్తం మీద ఒక్క పవన్ కళ్యాణ్ ని గెలిపించుకుంటే ఇంతలా నియోజకవర్గం కోసం తామూ ఉన్నామని తలా ఒక చేయి వేసి పనిచేసేందుకు రెడీ అవుతున్న జనసేన ప్రజా ప్రతినిధులను పార్టీ నేతలను చూసిన వారంతా పిఠాపురం ప్రజలకు మంచి రోజులు వచ్చాయని అంటున్నారు. మరి రానున్న అయిదేళ్లలో పిఠాపురం ఏ విధంగా అభివృద్ధి సాధిస్తుందో చూడాల్సి ఉంది.

## జగన్ 'దర్బార్'

ధర్నాలు, పాదయాత్ర ఇలా అనేక రూపాల్లో జగన్ ప్రజల్లోనే ఉన్నారు. అయితే 2019లో అధికారంలోకి వచ్చాక పూర్తిగా జగన్ ప్రజలకు దూరమయ్యారని.. సలహాదారులు, ప్రాంతీయ సమన్వయకర్తలపైనే ఆధారపడ్డారని విమర్శలు వ్యక్తమయ్యాయి. పార్టీ నేతలు, కార్యకర్తలు, ప్రజలకు దూరం కావడం వైసీపీ ఓటమికి ప్రధాన కారణాల్లో ఒకటనే అభిప్రాయాలు వ్యక్తమయ్యాయి. ఈ నేపథ్యంలో వైఎస్ జగన్ పార్టీ నేతలు, కార్యకర్తలు, ప్రజలకు దగ్గరవడానికి శ్రీకారం చుట్టారు. ఎన్నికలు అయ్యాక రెండు పర్యాయాలు బెంగళూరులోని ఇంటిలో కొద్దిరోజులు గడిపిన జగన్ తాజాగా తాడేపల్లికి తిరిగొచ్చారు. ప్రజలు ఆయనను కలిశారు. పలు సమస్యలపై ఆయనకు వినతిపత్రాలు అందించారు. అదేవిధంగా వివిధ జిల్లాల నుంచి వైసీపీ నేతలు, కార్యకర్తలు కూడా తరలివచ్చారు. జగన్ ను కలిశారు. జగన్ కూడా గతంలో జరిగిన తప్పును గుర్తించి నేతలు, కార్యకర్తలకు బాగానే సమయం ఇచ్చారని అంటున్నారు. ప్రతి ఒక్కరితోనూ మాట్లాడి.. వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారని చెబుతున్నారు. తనను కలవడానికి వచ్చిన ప్రతి ఒక్క నేత, కార్యకర్తతో ఆయన ఫొటోలు తీసుకున్నారు. దీంతో ఇన్నాళ్లూ ఏదైనా సమస్య ఉంటే పార్టీ రీజినల్ కోఆర్డినేటర్లతోనూ, సజ్జల రామకృష్ణారెడ్డి వంటి సలహాదారులకు చెప్పుకోవడానికి మాత్రమే పరిమితమైన పార్టీ నేతలు ఇప్పుడు జగన్ తమకు సమయం ఇస్తుండటం, ఆప్యాయంగా మాట్లాడుతుండటంపై సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

## ఎడిటర్ వాయిస్

# హృదయ విదారకం

మెప్పాడి పంచాయతీ పరిధిలోని ముండక్కై, అట్టామల, నూల్‌పూజా గ్రామాలతో పాటు, చూరాలమల పట్టణంలోనూ బీభత్స దృశ్యాలు చోటుచేసుకున్నాయి. నివాస స్థలాలు ఉండాల్సిన చోట బురదమట్టి దిబ్బలు కనపడుతున్నాయి. ముండక్కై గ్రామం స్థానంలో మట్టి, బురద, రాళ్లు నేలకూలిన చెట్లతో నిండిన నది ప్రవహిస్తోందంటూ వస్తున్న వార్తలు పరిస్థితి తీవ్రతను తెలియచేస్తాయి. ఇక్కడ యుద్ధ ప్రాతిపదికన సహాయక చర్యలు చేపట్టడానికి వచ్చిన రెస్క్యూ టీమ్ బుధవారం మధ్యాహ్నం వరకు ఆ గ్రామంలో అడుగు పెట్టలేకపోయింది. మరోవైపు సంఘటన స్థలానికి కిలోమీటరు దూరంలో ఉన్న చలియార్ నదిలో ఛిద్రమైన మృత దేహాలు కొట్టుకువస్తూనే ఉన్నాయి. సంఘటన స్థలంలో కన్నా, ఈ నదిలోనే ఎక్కువ మృత దేహాలను రక్షణ సిబ్బంది వెలికి తీస్తున్నారు. కేరళకు ప్రకృతి విపత్తులు కొత్తేమీ కాదు. కానీ, వయనాడ్‌లో చోటుచేసుకున్నది ఆ రాష్ట్ర చరిత్రలోనే అతి పెద్ద విపత్తులలో ఒకటి. కొండచరియలు విరిగి నదిలో పడటంతో రెండింతలైన బురద మట్టి ప్రవాహం ఊళ్లకి ఉళ్లు ముంచెత్తింది. కిలోమీటర్ల పొడవునా, కొన్ని అడుగుల మేర ఎక్కడ చూసినా బురద మట్టే కనపడుతోంది. ఇళ్లు, ఆస్పత్రులు, బడులు, ప్రార్థనాలయాలు అన్నీ ఆ మట్టి కిందే. దీంతో సహాయ చర్యలు ఎక్కడి నుండి ప్రారంభించాలో కూడా రెస్క్యూ సిబ్బందికి అర్థం కాని పరిస్థితి ఏర్పడిందంటే ఏ స్థాయిలో విపత్తు చోటుచేసుకుందో అర్థం చేసుకోవచ్చు. ఈ ప్రాంతానికి సమీపంలోనే ఉన్న పుత్తుమలలో 2019లో కొండచరియలు విరిగిపడి 17 మంది మరణించారు. 60 మంది మృతి చెందిన కవలపర కూడా దగ్గరలోనే ఉంది. 2020లో కూడా ఈ ప్రాంతంలో కొండచరియలు విరిగిపడ్డాయి. తాజాగా ఈ అన్ని ప్రాంతాల్లోనూ గత ఆదివారం నుండి భారీ వర్షం కురుస్తోంది. 2019 ఆగస్టు 8న నమోదైన వర్షపాతానికి దగ్గరగా ఈ వర్షం ఉంది. మృత్యు రక్కసి విరుచుకుపడిన ప్రాంతంలో 48 గంటల్లో 572 మి.మీ వర్షపాతం నమోదైంది. ఈ స్థాయి వర్షపాతం వయనాడ్ జిల్లా కనీవిని ఎరుగదు. భారత వాతావరణ పరిశోధన సంస్థ (ఐఎండి) కూడా ఈ వర్ష బీభత్సాన్ని అంచనా వేయలేకపోయింది. అరేబియా సముద్రపు ఉష్ణోగ్రతలు భారీగా పెరగడం కూడా ఉత్పాతానికి కారణంగా చెబుతున్నారు. ఇంత భయానక పరిస్థితుల్లోనూ స్థానిక ప్రజానీకం కదులుతోంది. ముండక్కై గ్రామంలో తొలివిడత విధ్వంసం తరువాత పరిసర ప్రాంతాల్లోని ప్రజానీకం పెద్ద ఎత్తున సహాయ చర్యలు చేపట్టారు. ఆ పనులు జరుగుతుండగానే, రెండవసారి కొండ చరియలు విరుచుకుపడి సర్వస్వాన్ని భూ స్థాపితం చేశాయి. అయినా, స్థానికులు వెరవలేదు. రెస్క్యూ బృందాలకు తమ వంతు సహకారాన్ని అందిస్తున్నారు. మరోవైపు రాష్ట్ర ప్రభుత్వం సహాయ చర్యలను ముమ్మరం చేసింది. దాదాపు 50 సహాయ శిబిరాలను ఏర్పాటు చేసింది. పలువురు మంత్రులు సంఘటనా స్థలానికి చేరుకున్నారు. ముఖ్యమంత్రి పినరయి విజయన్ మంగళవారం తెల్లవారు జాము నుండి నిరంతరంగా సహాయ చర్యలను పర్యవేక్షిస్తున్నారు. 2018 వరదలు, కోవిడ్ సంక్షోభాన్ని ఎదుర్కున్న అనుభవంతో యంత్రాంగానికి దిశా నిర్దేశం చేస్తున్నారు. ఈ ప్రమాదాన్ని జాతీయ విపత్తుగా ప్రకటించి ఉదారంగా ఆదుకోవాలని ఆయన కేంద్రానికి విజ్ఞప్తి చేశారు. ఈ దిశలో తక్షణం కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి. కేంద్రం ఎన్‌డిఆర్‌ఎఫ్ బృందాలనైతే పంపింది కానీ, కేరళ ప్రభుత్వంపై హోంమంత్రి నిందా పూర్వక వ్యాఖ్యలు చేయడం తగని పని. బాధిత ప్రజానీకాన్ని ఆదుకోవడంపైనే అందరూ సర్వశక్తులను ఒడ్డి, సహకారం సమకూర్చి, ప్రకృతి విలయంలో చిక్కుకున్న వారిని ఒడ్డున పడేయాలి.



ఎడిటర్ : కె. సునీల్‌కుమార్

# స్తంభించిన మైక్రోసాఫ్ట్ - గ్లోబల్ పాఠాలు

క్లౌడ్ స్ట్రైక్‌కు రాజకీయ వర్గాల్లో, ఇంటెలిజెన్స్ వ్యవస్థలలో శక్తివంతులైన స్నేహితులు ఉన్నారు. రష్యా తమ ఈ మెయిళ్లను హ్యాక్ చేసి, అమెరికన్ ఎన్నికలలో జోక్యం చేసుకున్నదని 2016లో అమెరికా ఎన్నికల్లో పోటీ చేసిన హిల్లరీ క్లింటన్ ఆరోపించగా అందుకు తమ దగ్గర రుజువులు ఉన్నాయని 'క్లౌడ్ స్ట్రైక్' ప్రకటించింది. కానీ ఈ ఆరోపణలు పూర్తిగా తప్పని తేలింది. అంతేకాక హిల్లరీ క్లింటన్ ఎన్నిక ప్రచార ధోరణులు, లిబియా ఆక్రమణలో ఆమె పాత్ర, వికీలీక్స్ ద్వారా బయటకు వచ్చి అపఖ్యాతి పాలైంది. క్లౌడ్ స్ట్రైక్ సీఈవో చైనా మీద కూడా హ్యాకింగ్ ఆరోపణలు చేశాడు. ఇజ్రాయిలీ సైబర్ సెక్యూరిటీ సంస్థలతో క్లౌడ్ స్ట్రైక్‌కు బలమైన సంబంధాలే ఉన్నాయని గమనించాలి. క్లౌడ్ స్ట్రైక్ నిర్లక్ష్యాన్ని, తప్పులను నియంత్రణ అధికారులు సహించి, రక్షించడానికి ఇటువంటి రాజకీయ, ఇంటెలిజెన్స్ వ్యవస్థలతో వున్న సంబంధాలే కారణం కావొచ్చు. ఇంతటి విపత్తు జరిగినా, ఒప్పందం ప్రకారం, తీసుకున్న ఫీజులను వెనక్కి చెల్లిస్తే చాలు. 'జులై 19 సంఘటన వల్ల చేయాల్సి వచ్చే అదనపు పనికి" ఉద్యోగులకు పది డాలర్ల ఉబర్ ఆహారపు గిఫ్ట్ కార్డులను ప్రకటించేంత తేలికగా దీన్ని తీసుకున్నారు. తన సాఫ్ట్‌వేర్‌తో పునరావృతమవుతున్న ఈ సంఘటనలకు మైక్రోసాఫ్ట్ కూడా బాధ్యత నుంచి తప్పించుకోలేదు. ఈ క్రౌడ్ స్ట్రైక్ అప్‌డేట్ అనేది లైనెక్స్ సర్వర్లను దెబ్బ తీయలేకపోయింది. వ్యక్తిగత కంప్యూటర్లపై గుత్తాధిపత్యం కలిగిన ఖరీదైన మైక్రోసాఫ్ట్ సాఫ్ట్‌వేర్ కంటే, ఉచితంగా లభించే లైనెక్స్ ఓపెన్ సోర్స్ సాఫ్ట్‌వేర్ సుస్థిరంగా, సురక్షితంగా ఉందని రుజువైంది. మైక్రోసాఫ్ట్‌లా కాకుండా, లైనెక్స్ ఎప్పటికప్పుడు బహిరంగంగా పరీక్షింపబడే ఓపెన్ సోర్స్‌గా ఉండటం వల్లే ఇది సాధ్యమైంది. సాఫ్ట్‌వేర్ క్లౌడ్ సర్వీసుల కోసం మనం అమెరికా గుత్తాధిపత్య కంపెనీలైన మైక్రోసాఫ్ట్, గూగుల్, యాపిల్, అమెజాన్, ఫేస్‌బుక్ లపై దాదాపు




పూర్తిగా ఆధారపడుతున్నాం. ఒకే ఒక తప్పుడు అప్‌డేట్ మొత్తం ప్రపంచాన్నే కుదిపివేసిన పరిస్థితుల్లో ఉన్నాం. ప్రభుత్వ సేవలు, బ్యాంకింగ్, టెలి కమ్యూనికేషన్లు, ఆరోగ్యం, విద్యుత్ సరఫరా, విమానాలు, రైళ్లు లాంటి కీలక రంగాలన్నీ కూడా ఈ కంపెనీలపై ఆధారపడి ఉండటం ఆందోళన కలిగిస్తున్నది. పూర్తిగా అమెరికా నియంత్రణలో ఉన్న ఈ కంపెనీలు, దేశ సార్వభౌమత్వానికి కూడా ముప్పుగా మారగలవు. అమెరికా నిఘా వ్యవస్థలైన అమెరికా నేషనల్ సెక్యూరిటీ ఏజెన్సీ, సిఐఏ సాంకేతిక ఉత్పత్తులలోకి ఎంత విస్తృతంగా చొచ్చుకొని పోయి ఉన్నాయనేది వికీలీక్స్ 2013 లోనే బట్టబయలు చేసింది. బుల్‌రన్ అనే కోడ్ పేరుతో, ఎన్ఎస్ఏ ఒక ప్రోగ్రాం నడిపింది. సాంకేతిక ఉత్పత్తుల, భద్రతా వ్యవస్థలను ఛేదించడం దీని లక్ష్యం. దీనికోసం ఈ కంపెనీలతో కలసే, 'బ్యాక్ డోర్' అనే పేరుతో ఒక నిఘాను, దాదాపు ప్రతి సాంకేతిక ఉత్పత్తిలో చొప్పిస్తారు. కమ్యూనికేషన్ పరికరాలు, ఎంక్రిప్షన్ సాఫ్ట్‌వేర్‌లు, మైక్రోసాఫ్ట్, యాపిల్, ఆండ్రాయిడ్ లాంటి ఆపరేటింగ్ వ్యవస్థలు, గూగుల్, అమెజాన్, ఫేస్‌బుక్ లాంటి బహుళ ప్రాచుర్యంలో ఉన్న సేవలు అన్నింటిలోనూ ఈ 'బ్యాక్ డోర్' ప్రవేశ పెట్టబడి ఉంటుంది. అమెరికా నిఘా వ్యవస్థల కోసం ఈ బ్యాక్ డోర్ పని చేస్తూ ఉంటుంది. ప్రపంచవ్యాప్తంగా సిఐఏ చేస్తున్న హ్యాకింగ్ విస్తృతిని వికీలీక్స్ 2017లో 'వాల్ట్ 7' పత్రంలో వెల్లడి చేసింది. వేల సంఖ్యలో ఉన్న సిఐఏ హ్యాకింగ్ వ్యవస్థలు, ట్రోజన్లు, వైరస్ లతో ఐఫోన్, ఆండ్రాయిడ్ లాంటి స్మార్ట్ ఫోన్లను, ఐపాడ్లను, స్మార్ట్ టీవీలను తమ నియంత్రణలోకి తీసుకొంటున్నాయి. మనం మాట్లాడేవన్నీ రహస్యంగా వినే ఆయుధాలుగా మారుతున్నాయి. కొత్తగా వస్తున్న కార్లు, ట్రక్కులలో ఉండే నియంత్రణా వ్యవస్థలలో కూడా వీటిని చొప్పించవచ్చు. సిఐఏ ఇంకొన్ని కొత్త పద్ధతులను కూడా అభివద్ధి చేసింది. స్మార్ట్ ఫోన్లను హ్యాక్ చేసి వాట్సాప్, సిగల్, టెలిగ్రామ్ లలో ఉన్నట్టు చెప్పబడుతున్న భద్రతా వ్యవస్థలను కూడా అధిగమించే కొత్త పద్ధతులు ఇవి. విండో ఆపరేటింగ్ సిస్టమ్‌ల మీద, ఇంటర్నెట్ రౌటర్ల పైన కూడా దాడి జరుగుతోంది. ఈరోజు రష్యాపై అమెరికా విధించినట్టుగా చటుక్కున ఆర్థిక ఆంక్షలు, విధించడమే కాదు. డిజిటల్ వ్యవస్థలను కూడా స్తంభింపజేస్తోంది. తద్వారా దేశాలను లొంగదీసుకుంటున్నది. టెక్నాలజీకున్న కీలక ప్రాధాన్యత రీత్యా దేశాల స్వతంత్రత నిలబడాలంటే దేశీయంగా, స్థానికంగా టెక్నాలజీ వ్యవస్థలను అభివృద్ధి చేసుకోవడం ఒకటే మార్గం.

## హెల్త్ వాయిస్

# మెంతి కూర మంచిదే !



మెంతి కూర ఇదేంటి అని మాత్రం అనకండి. ఎందుకంటే మెంతి ఆకు తో చాలానే లాభాలు ఉన్నాయని తెలుస్తోంది .బ్లడ్ షుగర్ నియంత్రణ,బరువు ఊబకాయం తగ్గడం లో మెంతి ఆకు చాలా బాగా పనిచేస్తుంది మెంతి ఆకు వల్ల లాభాలు ఏమిటో చూద్దాం. చలికాలం లో పచ్చటి ఆకు కూరలు బగాలభిస్తాయి. పచ్చటి మెంతి కూర ఆకులు ఈ వాతావరణం లో లభిస్తాయి. ఈ ఆకుతో కూరవండుతారు. మెంతికూర పెసర పప్పు,మెంతికూర టమాట కాస్త చెడు గా తగిలినా నోటికి రుచిగా ఉంటుంది. మెంతికూర పప్పు అదుర్స్,మెంతికూర పరాటా ఇంకా అదుర్స్ఆరోగ్యానికి మంచిది. ఒక వేళా మీకు మార్కెట్లో మెంతికూర లేదా మెంతి ఆకు లభిస్తే తీసుకోండి మెంతి ఆకు వల్ల లాభాలు ఏమిటో తెలుసుకుందామా మరి.

**బరువు :** మెంతి ఆకులో పీచు పదార్థం అధిక మొత్తంలో ఉంటుంది. మెంతి ఆకు తినడం వల్ల మీకు ఆకలి వేయదు. మీపొట్ట నిండుగా ఉంటుంది.మెంతులు కూడా బరువు తగ్గించేందుకు దోహదం చేస్తాయి. మీరు బరువుతగ్గాలంటే మీరోజువారీ ఆహారం లేదా డైట్ ప్లాన్ లో కూరగా వాడండి.లేదా పులుసుగా వాడవచ్చు.

**బ్లడ్ షుగర్ :** మీ బ్లడ్ షుగర్ వస్తే మీకు మెంతి ఆకును తీసుకోవచ్చు. ఇందులో డయాబెటిస్ ను నియంత్రించే గుణాలు ఉన్నట్లు గుర్తించారు. మీ ఆరోగ్యానికి అత్యంత లాభాదాయకం కాగలదని నిపుణులు వివరించారు.

**పంచేంద్రియాలు :** శరీరంలో ఉండే పంచేంద్రియాలలో వచ్చే సమస్యను దూరం చేయడం లో సహాయ పడుతుంది. అది గుండెకు సంబందించిన సమస్యలతో బాధపడే వారికి మెంతి ఆకు కూర తీసుకోవచ్చు.

**కొలస్ట్రాల్ :** శరీరంలో బ్లడ్ కొలస్ట్రాల్ ను పెరగడం వల్ల తీవ్ర అనారోగ్య సమస్యలు వస్తాయి. ఈ సమయం లో మీరు మెంతికూర తీసుకుంటే కొలస్ట్రాల్ ను తగ్గించడం లో మీకు సహాయ పడుతుంది.

**నోటి దుర్వాసన :** మీనోటి నుండి దుర్వాసన వస్తుంటే మెంతి ఆకును తినడం ద్వారా మెంతి ఆకు టీ తాగవచ్చు అలా చేయడం ద్వారా నోటి దుర్వాసన నుండి విముక్తి కల్పించడం లో సహాయ పడుతుంది మెంతి ఆకుకు సంబంధించి వచ్చే సమస్య నుండి దూరం చేసేది మెంతి ఆకు మాత్రమే అని నిపుణులు అంటున్నారు.

# ఓట్స్ పకోడి




కావాల్సిన పదార్థాలు:
సాధారణ ఓట్స్ -1 కప్పు. శనగపిండి - పావు కప్పు
బియ్యంపిండి - పావు కప్పు, ఉప్పు -రుచికి సరిపడినంత
పచ్చిమిర్చి - 2 చిన్నగా తరిగినవి, కరివేపాకు - 1 రెమ్మ
కొత్తిమీర - కొద్దిగా, పసుపు - పావు టీస్పూన్
కారం -1 టీస్పూన్, గరంమసాలా - అరటీస్పూన్
అల్లం వెల్లుల్లి పేస్ట్ - అర టీస్పూన్
ఉల్లిపాయలు - పొడవుగా తరిగినవి, జీడిపప్పు పలుకులు- కొద్దిగా, నూనె - డీప్ ఫ్రైకి సరిపడా

**తయారీ విధానం:** ముందుగా ఒక బౌల్లోకి ఓట్స్ తీసుకోవాలి. తర్వాత వాటిపై నీళ్లు చల్లుకుని కలుపుకోవాలి. ఓట్స్ తడిసిన తర్వాత వాటిపై మూత పెట్టి పది నిమిషాలు పక్కన పెట్టుకోవాలి. తర్వాతర ఇందులో నూనె తప్ప మిగిలిన పదార్థాలన్నీ వేసి కలపాలి. అవసరమైతే కొద్దిగా నీళ్లు చల్లుకోవాలి. ఇలా చక్కగా కలుపుకున్న తర్వాత కళాయిలో నూనె పోసి వేడి చేయాలి. నూనె వేడయ్యాక పిండిని తీసుకుని పకోడీలా వేసుకోవాలి. వీటిని తక్కువ మంటపై ఎర్రగా అయ్యే వరకు కాల్చుకుని ప్లేట్ లోకి తీసుకోవాలి. ఇలా చేస్తే ఎంతో రుచిగా ఉండే ఓట్స్ పకోడి రెడీ అవుతుంది. ఈ విధంగా తయారు చేసిన ఈ పకోడీలు చాలా రుచికరంగా ఉంటాయి.

## మినీ కథ

# తిన్నరేవు తలవాలె




రామన్నపల్లి అనే పల్లెటూరిలో సీతయ్య అనే రైతు కూలీ ఉన్నాడు. అతనికి ముగ్గురు పిల్లలు. ఒక కూతురు, ఇద్దరు కుమారులు. జమిందార్ల దగ్గర పొలం పనులు చేస్తూ, వారిచ్చిన కూలి డబ్బులతో కుటుంబాన్ని పోషిస్తున్నాడు. సీతయ్య భార్య రాములమ్మ కూడా భర్తకు చేదోడుగా కూలి పనులకు వెళ్తుంటుంది. సీతయ్య తన కూతురికి పెళ్ళి చేయడానికి జమీందారు దగ్గర లక్ష రుపాయల అప్పు తీసుకున్నాడు. తను ఒక్కడే అంత అప్పు తీర్చలేనని, పదో తరగతి చదువుచున్న పెద్ద కుమారుడు రాజు చదువు మాన్పించాడు. చదువుపై ఎంతో మక్కువ ఉన్న రాజు, కుటుంబ ఆర్థిక పరిస్థితి అర్థం చేసుకుని జమీందారు దగ్గర పొలం పనులు చేసేందుకు జీతగాడిగా చేరాడు. చిన్న కుమారుడు శివను మాత్రం చదివించారు. పది సంవత్సరాలు గడిచాయి. సీతయ్య, రాజులు కష్టపడి పనులు చేస్తూ జమిందారు అప్పు తీర్చారు. అదే ఊరిలో అరు ఎకరాల పొలాన్ని కొనుగోలు చేసి, వ్యవసాయం చేసుకునే స్థాయికి ఎదిగారు. రాజుకు లావణ్యతో పెళ్ళి జరిగింది. పెళ్ళి అయినప్పటికిని వేరు కాపురం పెట్టకుండా, ఉమ్మడి కుటుంబ బాగు కోసం కృషి చేసాడు రాజు. మరో పది సంవత్సరాలు గడిచాయి. సీతయ్య భూమి పది ఎకరాలు దాటింది. శివ బ్యాంకు ఆఫీసరు ఉద్యోగం వచ్చింది. శివకు పెద్దింటి అమ్మాయితో పెళ్ళి జరిగింది. సీతయ్య హోదా పెరిగింది. ఆ ఊరిలోనే ప్రముఖ వ్యక్తిగా పెద్దరికం వచ్చింది. చిన్న కుమారుడు శివ పట్టణంలో నివాసం. సీతయ్య, రాములమ్మకు పట్నవాసంపై ఆకర్షణ ఎక్కువైంది. ఊరుని విడిచిపెట్టి చిన్న కుమారుడి దగ్గరే ఉన్నారు. ఉమ్మడి కుటుంబాన్ని విడదీసి, భూమిని రెండు భాగాలు చేశారు. శివ తనకు వచ్చిన పొలాన్ని అమ్మేసి, ఆ డబ్బులతో పట్టణంలో వ్యాపారం మొదలుపెట్టాడు. వ్యాపారంలో లాభాలు వచ్చి కొన్ని రోజుల్లోనే శివ కోటీశ్వరుడయ్యాడు. మరోవైపు వ్యవసాయాన్ని నమ్ముకున్న రాజుకు కష్టాలు ప్రారంభమయ్యాయి. వరుస కరువు కారణంగా పంటలు పండ లేదు. ఎదిగిన పిల్లల చదువుల ఖర్చులు భారమయ్యాయి. కుటుంబ పోషణ కష్టతరమైనది. తన చదువు పదో తరగతితోనే ఆగిపోయింది. తనలా కాకుండా తన పిల్లలకు మంచి చదువు ఇవ్వాలి. చదువు కావాలంటే పొలం అమ్మాలి. కూలిపని చేసి కష్టపడి కొన్న పొలం అమ్మడానికి రాజుకు మనసు ఒప్పలేదు. ఏమి చేయాలో తోచడం లేదు. తల్లి దండ్రుల గౌరవం నిలబెట్టడం కోసం, తమ్ముని చదువుకోసం తను జీవితాన్నే త్యాగం చేసాడు. ఇప్పుడు తన పిల్లల చదువుకోసం తమ్ముడు సాయం చేస్తే బాగుండుననుకున్నాడు. భార్య అనారోగ్య నిమిత్తం ఖర్చుల కోసం రాజు ఆత్మాభిమానం చంపుకుని తమ్ముని వద్దకు వెళ్ళి 'శివ, పది వేలు ఉంటే ఇవ్వు, తర్వాత తిరిగి ఇస్తాను' అని అడగలేక అడిగాడు. దానికి శివ ఎక్కడ లేని కష్టాలు తనకే ఉన్నట్లు కట్టు కథలు అల్లి డబ్బులు లేవని చెప్పాడు. శివ కావాలని ఇవ్వడం లేదని రాజుకు అర్థమైనది. ఎంతటి ఆపద వచ్చినా తనకు చిరు సహాయం కూడా చేయరని తెలిసింది. రాజు ఆర్థిక పరిస్థితి చూసి శివ, సీతయ్య, రాములమ్మ ఏమాత్రం కనికరం చూపలేదు. ఎవరి దారి వారిదే అన్నట్లు ప్రవర్తించారు. సాయం చేసే స్థితిలో ఉండి కూడా ఒక్క రూపాయి ఇవ్వకపోవడం రాజును భాధించింది. తల్లిదండ్రులు శివను ఒప్పించేందుకు ప్రయత్నం చేయక పోవడం రాజు మనసుని గాయపరిచింది. రాజు కుటుంబ పోషణకై పరాయి దేశం వలస వెళ్ళాడు. అక్కడ పగలు, రాత్రులు తేడా లేకుండా ఎదురైన ప్రతి పనిని చేసాడు. ఊరిలో రాజు భార్య లావణ్య కూలి పనులు చేసి, పిల్లలను పెంచింది. కాలం ఎప్పుడూ ఒకేలా ఉండదు. రాజు పొలాన్ని అమ్మకుండానే ఇద్దరి పిల్లలను ఉన్నత చదువులు చదివించాడు. పిల్లలిద్దరూ ఉన్నత ఉద్యోగాల్లో స్థిరపడినారు. తమ ఇద్దరు పిల్లలు పట్టణాల్లో ఉన్నప్పటికి రాజు, లావణ్య అదే పల్లెటూరిలో వ్యవసాయం చేస్తున్నారు. పిల్లలిద్దరూ సంపాదనపరులు కావడంతో రాజు కూడా ఇప్పుడు కోటీశ్వరుడయ్యాడు. అనుభవలేమి చేత వ్యాపారంలో దివాళా తీసిన శివ, విలాసాల కొరకు అప్పులు చేయసాగాడు. రోజు రోజుకు క్షీణిస్తున్న శివ ఆర్థిక పరిస్థితి చూసి తట్టుకోలేక సీతయ్య, రాములమ్మ తిరిగి రాజు దగ్గరకు వచ్చారు. వారిని సంతోషంతో స్వాగతించాడు. అప్పుల ఊబిలో కూరుకుపోయి, సర్వస్వం కోల్పోయిన శివకు ఆర్థిక సహకారం అందించి, మళ్ళీ ఎదిగేందుకు రాజు తోడ్పడ్డాడు. క్షమాపణలు చెప్పిన తమ్మునితో తిన్న రేవును ఎప్పుడూ మరవొద్దు అని హితబోధ చేశాడు.

## భక్తి వాయిస్

# శ్రీకృష్ణుడు కాల నియమాన్ని ఉల్లంఘించాడు

మహావిష్ణువు అవతారం అయిన శ్రీకృష్ణుడు ప్రతి భారతీయునికి గొప్ప గురువుతో సమానం. ఆయన దేవుడని అందరూ అంటారు కానీ దేవుడికంటే కూడా గొప్ప గురువు, ఆధ్యాత్మికత వైపు ప్రజలను నడపడానికి అవతరించిన పరమాత్మ అని చెప్పవచ్చు. ధర్మ సంస్థాపన సంరక్షణ కొరకు ప్రతి యుగంలోనూ జన్మిస్తానని సాక్షాత్తూ ఆ శ్రీకృష్ణ భగవానుడే చెప్పాడు. ఆయన కురుక్షేత్ర భూమిలో అర్జునుడికి చేసిన గీతాబోధన ప్రతి వ్యక్తి తన జీవితంలో తెలుసుకుని, అర్థం చేసుకుని వాటిని వాస్తవ జీవితంలో అనుసరించాల్సిన అవసరం ఎంతో ఉంది. మహాభారత కాలంలో శ్రీకృష్ణుడు చాలా కాల నియమాలను ఉల్లంఘించాడు. కాలచక్రాన్ని కూడా తలకిందులు చేశాడు. అవేంటో తెలుసుకుంటే.. కాల నియమం ప్రకారం మనిషిగా పుట్టిన ఏ వ్యక్తి కూడా శాశ్వతంగా జీవించలేడు. కానీ శ్రీకృష్ణుడు మాత్రం అశ్వత్థామను అమరత్వంలో ఉండమని శపించాడు. అది శాపమే అయినా అశ్వత్థామకు మరణం లేకుండా చేయడం సృష్టి విరుద్ధ కార్యం. ఇలా కాల నియామాన్ని ఉల్లంఘించాడు శ్రీకృష్ణుడు. సాందీపుడు శ్రీకృష్ణుడి గురువు అనే విషయం అందరికీ తెలిసిందే.. అయితే విద్య పూర్తైన తర్వాత గురువుకు గురుదక్షిణ ఇవ్వడానికి ఏం అడిగినా ఇస్తామని చెబుతారు శ్రీకృష్ణుడు, బలరాముడు. యమలోకంలో యముడి దగ్గర ఉన్న తన కుమారుడిని తెచ్చివ్వమని సాందీవుడు అడుగుతాడు. ఈ కారణంగా సాందీపుని కుమారుడిని



శంఖాసురుడు అనే రాక్షసుడు తిన్నాడని తెలుసుకుని అతన్ని వధించి మరీ సాందీపుని కుమారుడిని తెచ్చి గురువుకు అప్పగిస్తాడు. ఇలా కాల నియమాన్ని ఉల్లంఘించాడు. కృష్ణుడు జన్మించడానికి పూర్వం దేవకి, వసుదేవులకు జన్మించిన 6మంది శిశువులను కంసుడు బలి తీసుకుంటాడు. అయితే కృష్ణుడి అభ్యర్థన మీద బలి రాజు మరణించిన ఆరుగురు శిశువులను కృష్ణుడికి అప్పగిస్తాడు. దేవకి, వసుదేవులతో పాటూ ఆ ఆరుగురు స్వర్గానికి వెళ్ళిపోతారు. ఇలా మరణించిన వారిని తిరిగి స్వర్గానికి పంపి శ్రీకృష్ణుడు కాల నియమాన్ని ఉల్లంఘించాడు. మహాభారత యుద్ధం తర్వాత అర్జునుడు అశ్వమేధ యాగం చేశాడు. అర్జునుడు వదిలిన గుర్రం నేటి మణిపూర్ ప్రాంతానికి చేరుకున్నప్పుడు అక్కడి రాజుకు, అర్జునుడికి మధ్య యుద్ధం జరిగింది. ఆ యుద్ధంలో అర్జునుడు మరణించాడని చెబుతారు. కానీ కృష్ణుడు సృష్టికి విరుద్ధంగా అరునుడిని బ్రతికించాడని చెబుతారు.

**బ్రహ్మాస్త్రం :** మహాభారత యుద్ధంలో కౌరవులు ఓటమి చెందారనే కోపంతో అశ్వత్థామ బ్రహ్మాస్త్రాన్ని ప్రయోగిస్తాడు. పాండవ వంశాన్ని నాశనం చెయ్యాలనేది అశ్వత్థామ ఆలోచన.. కానీ కృష్ణుడు తన దివ్య శక్తితో బ్రహ్మాస్త్ర ప్రభావాన్ని తగ్గించి, అభిమన్యుడి భార్య ఉత్తర గర్భంలో పెరుగుతున్న బిడ్డను రక్షించాడు.

**భీముడి మనుమడు :** తల నరికిన తరువాత ఏ మనిషి ప్రాణం తిరిగి దక్కదు. కానీ భీముడి మనుమడు బర్బరీకుడిని మహాభారత యుద్ధంలో పాల్గొనకుండా చేస్తాడు. యుద్ధంలో బర్బరీకుడు పాల్గొమకుండా బర్బరీకుడి తలను మాత్రం ప్రాణంతో ఉంచి కురుక్షేత్ర యుద్ధానికి సాక్ష్యంగా మారుస్తాడు. ఇలా కృష్ణుడు కాల నియమాన్ని ఉల్లంఘించాడు. వీటి వెనుక కారణాలు ఎన్ని ఉన్నా.. అవన్నీ లోక కళ్యాణం కోసం చేసినవే అయినా కాలచక్రాన్ని తలకిందులు చేయగలిగినవాడు ఆ పరమాత్ముడే.

# విశ్వం వాయిస్

అవినీతిపై- అక్షరసమరం...



కాకినాడ తూర్పు గోదావరి
డా బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ

శుక్రవారం/ ఆగస్టు/2/2024

www.viswamvoice.com




# మా 30 ఏళ్ల పోరాటానికి న్యాయం జరిగింది

**సుప్రీంకోర్టు తీర్పు హర్షణీయం.. రాజమండ్రిలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో సుప్రీంకోర్టు తీర్పుపై ఆనందోత్సవాలు**

**మందకృష్ణ మాదిగ చిత్రపటానికి క్షీరాభిషేకం.. ఆగస్టు 1వ తేదీ మాదిగలకు స్వతంత్ర దినోత్సవం**



**రాజమహేంద్రవరం, విశ్వంవాయిస్ న్యూస్ :** ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా సుప్రీంకోర్టు తీర్పు వెలువడడం హర్షనీయమని ఎమ్మార్పీఎస్ రాజమండ్రి నగర శాఖ హర్షం వ్యక్తం చేసింది. ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు వైరాల అప్పారావు ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మార్పీ ఎస్ ఉత్తరాంధ్ర కోస్తా జిల్లాల ఇన్చార్జ్ ముమ్మిడివరం చిన్న సుబ్బారావు హాజం య్యారు. ఈ సందర్భంగా ఎంఆర్పీఎస్ నాయకులు మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో 30 సంవత్సరాల సుదీర్ఘ పోరాట ఫలితంగా నేడు సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిందని, ఈ తీర్పు మాదిగ మాదిగ ఉపకులాల కు ఎంతో మేలు జరుగుతుందని హర్షం వ్యక్తం చేశారు. ఎమ్మార్పీఎస్ సుదీర్ఘ పోరాటం లో ఎస్సీ వర్గీకరణ కోసం అనేక మంది యువకులు అమరులయ్యారని అన్నారు. ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో హైదరాబాదులో బహిరంగ సభకు హాజరైన మోడీ ఎస్సీ వర్గీకరణకు కృషి చేస్తానని హామీ ఇచ్చారని తెలిపారు. ఇచ్చిన మాటకు కట్టబడి ఎన్డీఏ ప్రభుత్వం ప్రధాన నరేంద్ర మోడీ, రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా కృషి చేశారని వారికి ఈ సందర్భంగా అభినందనలు తెలిపారు. అలాగే రాజమండ్రి ఎం.పీ పురందేశ్వరి, రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చియ్య చౌదరి, నగర ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు, మాజీ ఎమ్మెల్సీ ఆదిరెడ్డి అప్పారావులకు కృతజ్ఞతలు తెలిపారు. మందకృష్ణ మాదిగ పిలుపుమేరకు అసెంబ్లీ ఎన్నికలలో ఎన్డీఏ కూటమికి మాదిగలు మద్దతు పలికి ఎన్డీఏ విజయానికి కృషి చేశారని తెలిపారు. ఎస్సీ రిజర్వేషన్లు వర్గీకరించడం వల్ల మాదిగల అభివృద్ధి పథంలో పయనిస్తారని అన్నారు. గత 75 సంవత్సరాల కాలంగా మాదిగలు అన్ని రంగాలలో వెనుకబడి ఉన్నారని అన్నారు. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో ఒక్క ఎంపీ స్థానాన్ని, ఒక్క ఎమ్మెల్యే స్థానాన్ని కూడా మాదిగలకు కేటాయించకుండా అన్యాయం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం రిజర్వేషన్ అమలు చేస్తే మాదిగలకు రిజర్వేషన్లు ఫలాలు అందుతాయి అని ఆనందం వ్యక్తం చేశారు. వర్గీకరణ కోసం గత 30 సంవత్సరాల కాలంగా ఆరోగ్యాన్ని సైతం లెక్కచేయకుండా ఎస్సీ వర్గీకరణ కోసం అలుపెరుగని పోరాటం చేసిన మంద కృష్ణ మాదిగ చిత్రపటానికి ఈ సందర్భంగా క్షీరాభిషేకం చేశారు. వర్గీకరణ జరిగే వరకు మాదిగలు శాంతియుతంగా వ్యవహరించాలని సూచించారు. కొందరు స్వార్ధపరులు రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేస్తారని వాటిని పట్టించుకోకుండా శాంతియు తంగా వ్యవహరించి ఎస్సీ వర్గీకరణ సాధించుకోవాలని పేర్కొన్నారు. ప్రముఖ న్యాయవాది యార్లగడ్డ అశోక్ కుమార్ మాట్లాడుతూ మంద కృష్ణ మాదిగ మాదిగ జాతికి తండ్రి వంటి వారిని అన్నారు. మాదిగ బిడ్డలు పడుతున్న కష్టాలు చూసి ఆయన ఎస్సీ వర్గీకరణ ద్వారానే మాదిగల అభివృద్ధి సాధ్యమని 30 సంవత్సరాలుగా ఉద్యమించారని అన్నారు. ఆగస్టు 1వ తేదీ న మాదిగలకు అనుకూలంగా సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుతో మాదిగలకు స్వతంత్రం వచ్చిందని ఆనందం వ్యక్తం చేశారు. ఆగస్టు 1వ తేదీ మాదిగలకు నిజమైన స్వతంత్ర దినోత్సవం అని అన్నారు. ఈ కార్యక్రమంలో లాయర్లు ఫెడరేషన్ కొత్తపల్లి ప్రసాద్, ఎమ్మార్పీఎస్ టౌన్ ప్రెసిడెంట్ తోలేటి రాంప్రసాద్ మాదిగ,ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి డాన్ సూరి మాదిగ,కో కన్వీనర్ రాచర్ల సుధాకర్,వైరాల రమేష్ మాదిగ, పెద్దపూడి యల్లారావ్,నగర ఎమ్మార్పీఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

**జోరు వానలో ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ**

# చేతుల మీదుగా పెన్షన్ల పంపిణీ



**జగ్గంపేట, విశ్వంవాయిస్ న్యూస్ :** జగ్గంపేటలో ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ జోరు వానలో సచివాలయ సిబ్బంది, టిడిపి నాయకులతో కలిసి పెన్షన్ల పంపిణీ కార్యక్రమం ఉదయం 6:30కు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆధ్వర్యంలో ఉదయం ఐదు గంటల నుంచి 64 లక్షల 82,000 మందికి సచివాలయ సిబ్బంది టిడిపి నాయకులు, మంత్రులు ఎమ్మెల్యేలతో పెన్షన్ ల పంపిణీ కార్యక్రమం కొనసాగుతుంది అని నియోజకవర్గంలో నాలుగు మండలాల్లో ప్రతి గ్రామంలో టిడిపి నాయకులు సచివాలయ సిబ్బంది. లబ్ధిదారుల ప్రతి ఇంటికి వెళ్లి ఇవాళ సాయంత్రం లోగా 96% పంపిణీ పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకుని పెన్షన్ల పంపిణీ కార్యక్రమం చేపట్టామని వృద్ధులు వితంతువులకు 4000 దివ్యాంగులకు 6000, దీర్ఘకాలిక లేదా క్రానిక్ జబ్బులు ఉన్నవారికి 10,000 నూటికి నూరు శాతం అంగవైకల్యం ఉన్నవారికి 15,000 రూపాయలు పెన్షన్లు అందిస్తున్నామని ఇచ్చిన మాటకు కట్టుబడే వ్యక్తి ముఖ్యమంత్రి చంద్రబాబు అని ఈరోజు పేదల ముఖంలో చిరునవ్వులు చిందిస్తున్నాయంటే దానికి కారణం కూటమి ప్రభుత్వం అందిస్తున్న పెన్షన్ పథకం పెంచి వారి ఆదుకోవడమేనని ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ తెలిపారు.ఈ కార్యక్రమం లో ఎస్వీఎస్ అప్పలరాజు, మారిశెట్టి భద్రం, జగ్గంపేట ఎంపీడీవో, సర్పంచ్ బచ్చల నాగరత్నం సుధీర్, పంచాయతీ కార్యదర్శి చిరంజీవి రాజు, కొండ్రోతు శ్రీను, వైబోగుల కొండబాబు యాదవ్, చేలికాని హరి గోపాల్, కోడూరి రమేష్, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

**ప్రభుత్వ పాఠశాలల్లో**

# మోగిన ఎన్నికల నగారా !

**2024 స్కూల్ పేరెంట్స్ కమిటీ ఎన్నికలు షురూ**

**2024 ఎన్నికల ప్రకటకన, మార్గదర్శకాలు విడుదల**



**శంఖవరం, విశ్వంవాయిస్ న్యూస్ :** ప్రభుత్వ పాఠశాలల్లో ఎన్నికల నగారా మోగింది. ప్రభుత్వ పాఠశాలల్లో యాజ మాన్య కమిటీ(ఎస్ ఎంసీ) లకు ఆగష్టు 8 వ తేదీన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలను నిర్వహించ నున్నది. రాష్ట్రంలోని 26 జిల్లాల వ్యాప్తంగా ప్రభుత్వ (ప్రైవేటేతర) పాఠశాలల్లో ఎన్నికలను నిర్వహించేందుకు రాష్ట్ర విద్యాశాఖ సన్నద్ధమైంది. ఈ మేరకు రాష్ట్ర పాఠశాలల విద్యాశాఖ 2024 పేరెంట్స్ కమిటీ ఎన్నికల ప్రకటకన, మార్గదర్శకాలను మంగళవారం విడుదల చేసింది. ఈ ఎన్నికలకు సంబంధించి పాఠశాలల వారీగా సంబంధిత ప్రధాన ఉపాధ్యాయులు గురువారం ఎన్నికల ప్రకటనను జారీ చేసారు. ఈ ఎన్నికల్లో పిల్లల తల్లి, దండ్రులు ఆయా పాఠశాల పరిధిలో పాల్గొనున్నారు. ప్రభుత్వ పాఠశాలల యాజమాన్య కమిటీల్లో విద్యార్థుల తల్లి దండ్రులు, ఉపాధ్యాయులు, ప్రజాప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థల సభ్యుల భాగస్వామ్యంతో వీటిని ఏర్పాటు చేస్తారు. పాఠశాలలో తరగతుల నిర్వహణ, నిధుల వినియోగం, ప్రభుత్వ పథకాలు అమలు తీరు తదితర విషయాలను ఈ కమిటీలు పర్యవేక్షిస్తాయి. ఎన్నికల అధికారిగా పాఠశాల ప్రధాన ఉపాధ్యాయుడు వ్యవహరిస్తారు. ఆగస్టు 8 వ తేది ఉదయం 7 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు ఓటింగ్ నిర్వహిస్తారు. ఈ ఎన్నికల్లో ప్రతీ పాఠశాల నుంచి ముగ్గురు తల్లి దండ్రులను సభ్యులుగా ఎన్నుకుంటారు. వీరిలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఇతరుల సామాజిక వర్గాల నుంచి ఒక్కొక్కరు చొప్పున ఖచ్చితంగా సభ్యులు ఉంటారు. ఎన్నికైన సభ్యుల కాల పరిమితి రెండేళ్లు ఉంటుంది. పేరెంట్స్ కమిటీ పేరును స్కూల్ మేనేజ్మెంట్ కమిటీగా మార్చాలని, రాష్ట్రంలోని అన్ని జిల్లా విద్యాశాఖ అధికారులు, అదనపు ప్రాజెక్ట్ కోఆర్డినేటర్లు అందరూ విద్యా హక్కు చట్టం – 2009 ప్రకారం పిల్లల ఉచిత, నిర్బంధ హక్కులోని సెక్షన్ 21 ప్రకారం ఎన్నుకోబడిన సంస్థకు పేరు పెట్టడానికి “పేరెంట్ కమిటీ”కి బదులుగా “స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ” అనే పదాన్ని ఉపయోగించాలని ప్రభుత్వం నిర్దేశించింది. రాష్ట్రంలోని అన్ని జిల్లా విద్యాశాఖ అధికారులు, అదనపు ప్రాజెక్ట్ కోఆర్డినేటర్లు తమ జిల్లాల్లో స్కూల్ మేనేజ్మెంట్ కమిటీలను పునర్నిర్మించడానికి, తీసుకున్న చర్యలను నివేదించడానికి ప్రైవేట్ మేనేజ్మెంట్ స్కూల్ మినహా అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో ఎన్నికల నిర్వహణలో అవసరమైన చర్యలు తీసుకోవాలని పాఠశాల విద్యాశాఖ ఆదేశించింది. స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ ఎన్నికల నిర్వహణకు పలు మార్గదర్శకాలను విద్యాశాఖ వెలువరించింది.

# ముగ్గురు గంజాయి ముఠా అరెస్టు

**గంజాయి, టాబ్లెట్లు, రసాయనం బాటిళ్లు స్వాధీనం**



**కాకినాడ క్రైమ్, విశ్వంవాయిస్ న్యూస్ :** కాకినాడ నగరంలో గంజాయిని సరఫరా చేస్తున్న ముగ్గురు ముఠా సభ్యులను కాకినాడ వన్ టౌన్ పోలీసులు అరెస్టు చేశారు. వీరి వద్ద నుండి ఆరున్నర కేజీల గంజాయి, 48 గంజాయి రసాయన బాటిళ్లు, 150 స్ట్రిప్పులున్న 4500 టాబ్లెట్లను స్వాధీనం చేసుకున్నారు. వీరిపై కేసు నమోదు చేసి నిందితులను కోర్టులో రిమాండ్కు పంపించినట్లు కాకినాడ డీఎస్పీ డాక్టర్ కే హనుమంతరావు తెలిపారు. ఈ గంజాయి ముఠాకు సంబంధించిన వివరాలను కాకినాడ డీఎస్పీ కే హనుమంతరావు తన కార్యాలయంలో విలేకరులతో సమావేశంలో వివరించారు. ఈ సందర్భంగా డిఎస్పీ హనుమంత రావు మాట్లాడుతూ కాకినాడ జగన్నాధపురం మామిడిపల్లి వారి వీధికి చెందిన షేక్ ఇస్మాయిల్, షేక్ మౌలాలి, అల్లూరి సీతారామరాజు జిల్లా జి మాడుగుల మండలం గొప్పులపాలెం గ్రామానికి చెందిన జగ్గందొర కొండబాబులు బీహార్ రాష్ట్రానికి చెందిన ఒక వ్యక్తి నుండి గంజాయి కొనుగోలు చేసి కాకినాడ నగరంలో ఉన్న యువతకు అలవాటు చేసి వాటిని అధిక మొత్తంలో విక్రయించి డబ్బులు సంపాదిస్తున్నారన్నారు. కాకినాడ జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ బాధ్యతలు చేపట్టి నుండి గంజాయికి అడ్డుకట్ట వేయాలనే లక్ష్యంతో బృందాలను ఏర్పాటు చేశారన్నారు. అప్పటినుంచి గంజాయి అమ్మకం, కొనుగోలు దారులపై నిఘా పెట్టడంతో కాకినాడ వన్ టౌన్ పరిధిలో కమర్షియల్ రోడ్డులో ఉన్న బిఎస్ఎన్ఎల్ కార్యాలయం వద్ద గంజాయి విక్రయదారులు ఉన్నారని తమకు సమాచారం వచ్చిందని అక్కడ షేక్ ఇస్మాయిల్, షేక్ మౌలాలి, జగ్గందొర కొండబాబులను అరెస్టు చేసామని డిఎస్పీ చెప్పారు. ఇంకా ఈ కేసుకు సంబంధించి మత్తు పదార్థాలు ఇచ్చిన బీహార్ రాష్ట్రాన్ని వ్యక్తిని అరెస్ట్ చేయాల్సి ఉందని డీఎస్పీ చెప్పారు. ముద్దాయిలను పట్టుకోవడంలో ప్రత్యేక కృషిచేసిన వన్టౌన్ సీఐ వి సురేష్ బాబు, క్రైమ్ సీఐ చిట్టిబాబులను డీఎస్పీ అభినందించారు. తాను కాకినాడ డీఎస్పీగా సుమారు ఆరు నెలల పాటు పదవీ బాధ్యతలు విజయవంతంగా చేపట్టానని ఈ సందర్భంగా బదిలీపై వెళ్లడం ఆనందం కలిగించిందని హనుమంతరావు చెప్పారు.

**వర్గీకరణ తీర్పు ఇవ్వడం పట్ల దళిత నేత**

# పలివెల సుధాకర్ హర్షం వ్యక్తం

**భారతదేశంలో ఎస్సీ వర్గీకరణ చారిత్రాత్మక విజయం**

**ఎందరో త్యాగమూర్తుల త్యాగమే ఈ వర్గీకరణ**



**మండపేట టౌన్, విశ్వంవాయిస్ న్యూస్ :** భారతదేశంలోని సుప్రీంకోర్టు న్యాయస్థానం ఎస్సీ వర్గీకరణ కోసం గత సుదీర్ఘకాలం నుంచి చర్చించి ఎస్సీ వర్గీకరణ దేశం లోనే ఇది అవసరమని తీర్పు ఇవ్వడం పట్ల దళిత నేత పలివెల సుధాకర్ హర్షం వ్యక్తం చేస్తూ గత ఇరవై సంవత్సరాలుగా ఎన్నో ఆటుపోట్లు ఎదుర్కొన్నప్పటికి దీనిపై ఎన్నో రాజకీయం చేసినప్పటికీ ఎన్నో కుట్రలు ఎదురైనప్పటికీ సుదీర్ఘకాలంగా ఉద్యమం చేస్తున్న ఆరాధ్య దైవం మందకృష్ణ మాదిగ నాయకత్వంలో ఈ వర్గీకరణ కోసం ఎందరో త్యాగమూర్తుల త్యాగమే ఈ వర్గీకరణ మాదిగ మాదిగ ఉపకులాల సుప్రీంకోర్టులో ఈరోజు న్యాయమే గెలిచింది రాష్ట్ర తెలుగు ముఖ్యమంత్రిలు రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మాదిగ మాదిగ ఉపకులాల విద్య ఉద్యోగులలోకానీ నష్టపోకుండా తక్షణమే అమలు చేసే విధంగా కృషి చేయాలని కోరారు ఎందరో ఉద్యమకారులుకు గత 30 సంవత్సరాలుగా ఉద్యమం చేస్తున్న మా ఆరాధ్య దైవం మందకృష్ణ మాదిగ ఈ వర్గీకరణ కోసం సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలిపుతూ సుధాకర్ హర్షం వ్యక్తం చేశారు.

# పలువురికి ఎమ్మెల్యే వేగుళ్ళ పరామర్శ



**మండపేట టౌన్, విశ్వంవాయిస్ న్యూస్ :** మండపేట నియోజకవర్గంలో ఇటీవలె మరణించిన పలువురి కుటుంబ సభ్యులను గురువారం శాసన సభ్యులు వేగుళ్ళ జోగేశ్వరరావు పరామర్శించారు. ఇటీవలె మరణించిన మండపేట పట్టణం 7వ వార్డులో విప్పర్తి రత్నమ్మ, మండపేట మండలం, మారేడుబాక గ్రామంలో నురుకుర్తి సత్తిబాబు, రాయవరం మండలం, లొల్ల గ్రామంలో ఎస్.కె సుభాన్ బీబీ, మాసిన మంగాదేవి, కపిలేశ్వరపురం మండలం, నేలటూరు గ్రామంలో రిమ్మలపూడి వీరవెంకట సత్యనారాయణ, అచ్యుతాపురం గ్రామంలో చంద్రు రాజు, కుసునూరి త్రిమూర్తులు, నల్లూరు గ్రామంలో రెడ్డి సూర్యనారాయణ, నీల సత్యవతి, అంగర గ్రామంలో కొండేటి వెంకన్న, చీకట్ల జానికమ్మ, భీరక సర్వేశ్వరీ దేవి, పిల్లా సుబ్బారావు, కపిలేశ్వరపురం గ్రామంలో కాటూరి సత్యం, ఏన్నూతుల చంటి, కూళ్ళ నాగరత్నం గార్ల కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే పరామర్శించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ పరామర్శలలో ఎమ్మెల్యే వెంట మాజీ మున్సిపల్ చైర్మన్ చంద్రు శ్రీవర ప్రకాష్, పట్టణ టీడీపీ అధ్యక్షులు ఉంగరాల రాంబాబు, జొన్నపల్లి సూర్యారావు, శిరంగి ఈశ్వరరావు, మందపల్లి దొరబాబు, ముమ్మిడివరపు నారాయణ, మోరంపూడి సూరిబాబు, రాయి దొరబాబు, పెందుర్తి ప్రదీప్, పసలపూడి శ్రీనివాస్, రాయుడు గంగరాజు, వాసంశెట్టి శ్రీనివాస్, కుక్కల శ్రీను, వాసంశెట్టి గవర్రాజు, సోడసాని మురళీ, వీరబాబు, పానుగంటి శివ, పైడిమళ్ళ డేవిడ్, గుత్తుల రాజు, వైట్ల సతీష్, బోగిళ్ళ సతీష్, పాండ్రాకుల వెంకటరమణ, రుద్రాక్షుల సోమేష్, చల్లా శ్రీనివాస్, వాసా సత్తిబాబు, వాసా దుర్గారావు, పెనుమర్తి వెంకన్న, పెనుమర్తి పట్టాభి, రెడ్డి ప్రసాద్, గుణ్ణం సత్యనారాయణ, రిమ్మలపూడి సత్యనారాయణ, బొజ్జా సాయి, ముత్యాల వెంకట్రావు, నరాల వీర్రాఘవులు, పెనుమర్తి కాశి, వల్లూరి అప్పలరాజు, నరాల వెంకటరమణ, నరాల త్రిమూర్తులు, తిపురశెట్టి వెంకటేశ్వరరావు, ఎం.డి కరీం, బొల్లోజు రాం ప్రసాద్, మత్సా గంగరాజు, కట్టా నాగేంద్ర, యానాల సుబ్బారావు, మేడేపల్లి రామకృష్ణ, గుత్తుల వీరవెంకట రమణ, పోనేటి ప్రసాద్, చల్లా రాంబాబు, పువ్వుల చిట్టిబాబు, కొప్పిశెట్టి వాసు, బలవరెడ్డి సత్తిబాబు, నామాల బుజ్జియ్య, కాదా వెంకట రాంబాబు, చిట్టూరి బ్రహ్మాజి, కొప్పిశెట్టి సతీష్, దొమ్మేటి వీర్రాజు, తదితర్లు ఉన్నారు.

# కుళాయిల ద్వారా వస్తున్న మురికి నీరు






**ఏలేశ్వరం, విశ్వంవాయిస్ న్యూస్ :** మార్కెట్ ఏరియా, శివాలయం రోడ్లో కుళాయిల ద్వారా వస్తున్న త్రాగునీరు మురికి నీరులా వస్తుందని అక్కడ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వివరాల్లోకి వెళితే నగర పంచాయతీ పరిధిలోని పోలీస్ స్టేషన్ వద్ద ఉన్న మంచినీటి ట్యాంకు నుంచి కుళాయిల ద్వారా వస్తున్న మంచినీరు కలుషితమై మురికి నీరులా వస్తుందని మార్కెట్ ఏరియా, శిమణవాలయం వీధిలో ప్రజలు గగ్గోలు పెడుతున్నారు.చేపల మార్కెట్ వద్ద మురికి కాలువ ఉండడంతో అక్కడ కొళాయినీరువెళ్లే పైపులు బాగోకపోవడంతో అందులోంచి మురికి నీరు ప్రవహించి ప్రజలకు వెళ్లే మంచినీటి పైపుల ద్వారా కలుషిత నీరు వెళ్లడంతో మలేరియా,టైఫాయిడ్, డయేరియా,డెంగ్యూ వంటి తదితర సీజనల్ వ్యాధులు వచ్చే అవకాశం ఉందని అక్కడ ప్రజలు బెంబేలెత్తుతున్నారు. అసలే వర్షాకాలం కావడంతో రకరకాల వ్యాధుల బారిన పడే అవకాశం ఉందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నగర పంచాయతీ శానిటరీ విభాగం ఎప్పటికప్పుడు తిరుగుతున్నా సరే చేపల మార్కెట్ వద్ద ఉన్న మురికి కాలం మాత్రం పట్టించుకోవడంలేదని ఉదయమే ఆఫీస్ కి వెళ్లి మస్తర్వేసి వాళ్ళ పనుల మీద వెళ్ళిపోతున్నారని ప్రజల కోసం కనీసం పట్టించుకునే పరిస్థితి లేదని సానిటరీ అధికారుల పరిస్థితి చాలా విడ్డూరంగా ఉందని ప్రజలు అంటున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి మా ఏరియాలలో మంచినీరు వచ్చేలా చేయండి మహాప్రభో.!

# సంక్షేమంతో కూడిన అభివృద్ధి చంద్రబాబుతోనే సాధ్యం

## - ఇంటి దగ్గరకే రూ.4 వేల పెన్షన్

## కోఆర్డినేటర్, మాజీ ఎమ్మెల్యే "పిల్లి"

కాకినాడ రూరల్, విశ్వం వాయిస్ న్యూస్: ప్రతి అవ్వా తాతకు ఇంటి దగ్గరకే రూ.4 వేల పెన్షన్ ను ముఖ్యమంత్రి చంద్రబాబు పంపించాడని, సంక్షేమంతో కూడిన అభివృద్ధి చంద్రబాబుతోనే సాధ్యమని నియోజక వర్గ కో ఆర్డినేటర్ పిల్లి సత్యనారాయణ మూర్తి, మాజీ ఎమ్మెల్యే పిల్లి అనంత లక్ష్మి అన్నారు.ఎన్టీఆర్ భరోసా పింఛను పంపిణీ కార్యక్రమాన్ని పురస్కరించుకునిమాజీ ఎమ్మెల్యే పిల్లి అనంత లక్ష్మి, కో ఆర్డినేటర్,టీడీపి రాష్ట్ర కార్యదర్శి పిల్లి సత్యనారాయణ మూర్తి నియోజక వర్గంలోని వలసపాకల,వాకలపూడి, రాయుడు పాలెం, గైగోలుపాడు, ఏపీఎస్పీ, పి.వెంకటాపురం, నేమం( గుత్తులవారి పాలెం), పెనుమర్తి తదితర గ్రామాల్లో టిడిపి శ్రేణులతో కలిసి పింఛనుదారులకు పింఛను అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...సమాజంలోని అన్ని విభాగాల సంక్షేమం, అభివృద్ధికి



కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. సమాజంలోని పేద, బలహీన వర్గాల కష్టాలను, వృద్ధులు, బలహీనులు, వితంతువులు, వైకల్యం ఉన్నవారి కష్టాలను తీర్చడానికి, గౌరవప్రదమైన జీవితాన్ని పొందేందుకు ఒక ప్రధాన సంక్షేమం గా ఎన్టీఆర్ భరోసా పింఛను కార్యక్రమం నిలిచిందన్నారు. ఈ బృహత్తర లక్ష్యాన్ని సాధించేందుకు, ఆర్థిక పరిస్థితులు సవాలుగా ఉన్నప్పటికీ ముఖ్యమంత్రి చంద్రబాబు ఇచ్చిన మాట ప్రకారం పెంచిన పింఛను లబ్ధిదారులకు అందిస్తున్నారని కొనియాడారు. వృద్ధాప్య, వితంతు, చేనేత, మత్స్యకార, కల్లుగీత, ఒంటరి మహిళ, సంప్రదాయ చెప్పులు కుట్టేవారు, ట్రాన్స్ జెండర్స్,డప్పు కళాకారులకు,కళాకారులకు గతంలో 3వేలు ఇచ్చేవారన్నారు.దానికి అదనంగా వెయ్యి పెంచి 4వేల రూపాయలు అందిస్తున్నామని ,దివ్యాంగులకు, కుష్టు వ్యాధిగ్రస్తులు కు గతంలో 3వేలు ఇచ్చే వారని దానిని 6వేల కు పెంచి ఇవ్వడం జరుగుతుందన్నారు. అదే విధంగా దీర్ఘకాల రోగస్తులకు గతంలో 5వేలు ఉంటే నేడు రూ.15వేల కు పెంచడం జరిగిందన్నారు. అదే విధంగా కిడ్నీ వ్యాధిగ్రస్తులకు డయాలసిస్ అవసరం పడిన వారికి గతంలో 5వేలు ఇవ్వగా కూటమి ప్రభుత్వంలో రూ.10వేలకు కు పెంచి ఇస్తున్నారని తెలిపారు.కాకినాడ రూరల్ మండలం లో వివిధ పింఛన్లకు సంబంధించి 18,294 మందికి పింఛన్లు అందించడం జరుగుతుందని ఇందుకు రూ.7,65,45,500 వెచ్చిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సచివాలయం సిబ్బంది, టిడిపి, జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

## శంఖవరంలో 96.82 శాతం పింఛన్ల పంపిణీ పూర్తి

శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్ : కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజక వర్గంలోని శంఖవరం మండలంలో గురువారం పింఛన్ల పంపిణీ సజావుగా సాగింది. సాయంత్రం పంపిణీ ముగిసిన సాయంత్రం 7.30 గంటల సమయానికి 96.82 శాతం పూర్తి అయ్యింది. శంఖవరం మండలంలోని ఎన్.టి.ఆర్. భరోసా పథకంలో ఆగష్టు నెలకు సంబంధించి 7,698 మంది పింఛను లబ్దిదారులకు రూ. 3,22,85,000 లను ప్రభుత్వం విడుదల చేసింది. ఇందులో అన్నవరం సచివాలయం 1 పరిధిలో 457 మందికి రూ. 19,71,500, అన్నవరం సచివాలయం 2 పరిధిలో 465 మందికి రూ. 20,06,000, అన్నవరం సచివాలయం 3 పరిధిలో 372 మందికి రూ. 15,62,000, గొంధి కొత్తపల్లిలో 546 మందికి రూ. 23,41,000, గౌరంపేటలో 336 మందికి రూ. 14,42,000, కత్తిపూడి సచివాలయం 1 పరిధిలో 564 మందికి రూ. 23,71,500, కత్తిపూడి సచివాలయం 2 పరిధిలో 584 మందికి రూ. 24,23,000, కత్తిపూడి సచివాలయం 3 పరిధిలో 475 మందికి రూ. 19,63,000, కొంతంగిలో 474 మందికి రూ. 19,61,500, మండపంలో 509 మందికి రూ. 21,85,500, పెదమల్లాపురంలో 449 మందికి రూ. 18,60,500, శంఖవరం సచివాలయం 1 పరిధిలో 473 మందికి 20,05,000, శంఖవరం 2 పరిధిలో 471 మందికి రూ. 19,57,500, శంఖవరం సచివాలయం 3 పరిధిలో 544 మందికి రూ. 21,37,500, వజ్రకూటంలో 752 మందికి రూ. 31,75,500, వేళంగిలో 227 మందికి రూ.92,200 చొప్పున నిధులు విడుదల అయ్యాయి. వీటిని 1 ఆగష్టు 2024 న ఉదయం 6 గంటల నుంచే లబ్దిదారులకు పంపిణీని ప్రారంభించారు. తొలి రోజే 99 శాతం పంపిణీ పూర్తి కావాలని, రెండో రోజుతో 100% పంపిణీ పూర్తి కావాలని ప్రభుత్వం లక్ష్యాన్ని నిర్దేశించింది. కాగా గురువారం పింఛన్ల పంపిణీ సజావుగా సాగింది. మండలంలోని




7,698 మంది పింఛను లబ్దిదారులకు గానూ 7,453 పింఛన్లను పంపిణీ చేశారు. మండలం మొత్తం మీద ఇంకా 245 పింఛన్లను పంపిణీ చేయాల్సి ఉంది. అయితే ఈ 245 మందిలోనూ 20 మంది లబ్ధిదారులు మరణించగా, 225 మంది లబ్ధిదారులు మాత్రం కుటుంబ జీవనాధారం నిమిత్తం వివిధ వృత్తి పనులు నిమిత్తం వివిధ దూర ప్రాంతాలకు వలస పోయారు. దీంతో దాదాపు పంపిణీ పూర్తి అయ్యినట్టే. ఐతే వలస కూలీలు సకాలంలో తిరిగి వస్తే వారికీ పంపిణీ చేయడానికి మండల యంత్రాంగం సిద్దంగా ఉంది. మిగిలిన 1.18 శాతం పింఛన్లను శుక్రవారం పంపిణీ చేయాలని మండల పరిషత్తు అభివృద్ధి అధికారి ఎం.విజయ్ కుమార్ మండలలంలోని వివిధ సచివాలయాల్లోని వివిధ శాఖల సిబ్బందిని ఆదేశించారు. ఆయన ఉదయం 10 గంటలకే అన్నవరం సచివాలయం 1 పరిధిలో పింఛన్ల పంపిణీని స్వయంగా పర్యవేక్షించారు. కొంత మంది లబ్ధిదారులకు ఆయన పింఛన్లను పంపిణీ చేశారు. అనంతర మండలం కేంద్రం శంఖవరంలోని పరిషత్తు కార్యాలయానికీ చేరుకుని సాయంత్రం వరకూ చరవాణీలో సూచనలను ఇస్తూ పంపిణీని సమన్వయం చేసారు.

## కాకినాడ రూరల్‌లో సందడిగా పెన్షన్ల పండగ

కరప : విశ్వం వాయిస్ న్యూస్ ఉదయం 6 గంటల నుండి మొదలైన ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమాలుకాకినాడ రూరల్ నియోజకవర్గం కరప మండలం పెనుగుదురు గ్రామంలో నిర్వహించిన ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో కరప మండలజనసేన పార్టీ అధ్యక్షులు బండారు మురళి పాల్గొని లబ్దిదారులకు పింఛన్లను అందించారు.అనంతరం మీడియాతో మాట్లాడుతూ పెన్షన్లకు అర్హులైన నియోజకవర్గంలోని ప్రతి ఒక్కరికీ సామాజిక పింఛన్లను కూటమి ప్రభుత్వం అందిస్తుందన్నారు, అంకితభావం కూటమి ప్రభుత్వం సొంతమని వారు పేర్కొన్నారు.. పించన్ పంపిణీ కార్యక్రమాలలో కూటమి నాయకులు సంభందిత అధికారులతో కలిసి పాల్గొని త్వరితగతిన పూర్తి చేయాలని విజ్ఞప్తి చేశారు... ఈ కార్యక్రమంలో మండల నాయకులు అధికారులు, కూటమి నాయకులు తదితరులు ఉన్నారు



## ముంపు బాధితులను ప్రభుత్వం ఆదుకోవాలి:జక్కంపూడి.

### ముంపు నివారణ పనులు వేగం చేయాలి.



కోరుకొండ విశ్వం వాయిస్ న్యూస్: రాజానగరం నియోజకవర్గంలో వర్షాల కారణంగా తీవ్రంగా నష్టపోయిన ముంపు బాధ్యతలను ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలని వైఎస్ఆర్సిపి జిల్లా అధ్యక్షులు రాజానగరం నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు జక్కంపూడి రాజా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం కోరుకొండ మండలంలోని శ్రీరంగపట్నం, కోటి, కోరుకొండ, మునగాల, బుచ్చింపేట తదితర గ్రామాల్లో ముంపు పొలాలను సందర్శించి, బాధితులను ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కోరుకొండ మండలంలో సుమారు ఎనిమిది గ్రామాల్లో సుమారు 580 హెక్టార్లలో అన్ని పంటలకు నష్టం వాటిల్లిందన్నారు. తమ ప్రభుత్వంలో వరదల్లో నష్టపోయిన రైతులకు వెంటనే ఇన్పుట్ సబ్సిడీ, నష్టపరిహారాన్ని సత్వరమే అందించేమన్నారు. నియోజకవర్గంలో శాశ్వతముంపు నివారణకు వైసిపి ప్రభుత్వం తొర్రగడ్డ రివర్స్ పంపింగ్ స్కీం నిర్మాణానికి 91 కోట్లు, మైనర్ ఇరిగేషన్ పనులకు 38 కోట్లు కేటాయిస్తూ జీవో జారీ చేసి టెండర్లు పిలవడం జరిగిందన్నారు. ఎన్డీఏ ప్రభుత్వం ఈ పనులను వేగవంతం చేసి ముంపు సమస్య శాశ్వతంగా పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## బాదం బాలకృష్ణ ప్రాజెక్ట్స్ ద్వారా 78 మందికి కళ్ళ జోళ్ళ పంపిణీ

కాకినాడసిటీ : విశ్వం వాయిస్ న్యూస్ బాదం బాలకృష్ణ క్లాత్ అండ్ ఐ గ్లాస్ ప్రాజెక్ట్స్ ద్వారా లయన్స్ క్లబ్ హాలులో 78 మందికి కళ్ళజోళ్ళు, బట్టలు పూర్వపు జిల్లా గవర్నర్ ముంజులూరి విశ్వేశ్వరరావు చేతుల మీదుగా పంపిణీ చేశారు ఈ సందర్భంగా ముంజులూరి విశ్వశ్వర్రావు మాట్లాడుతూ ఈ ప్రాజెక్ట్స్ ద్వారా గత 11 సంవత్సరాలలో అనేక మందికి సేవలందించారని, ఖవిష్యత్తులో మరింత మందికి సేవలందించాలని కోరారు. తమ ఇంటివద్ద వాడని పాత కళ్ళజోళ్ళు, బట్టలు ఉంటే ఇవ్వాలని వాటిని అవసరమైన వారికి అందజేస్తారని తెలిపారు. ఇటువంటి ప్రాజెక్టు పర్యావరణాన్ని కాపాడతాయని, దీన్ని నిర్వహిస్తున్న లయన్స్ క్లబ్ వారు అభినంద నీయులన్నారు. ఈ కార్యక్రమంలో పూర్వపు జిల్లా గవర్నర్ డాక్టర్ బాదం బాలకృష్ణ, ప్రాజెక్ట్స్ ఛైర్మన్ జివిఎల్ జగన్నాధరావు, జియుఎస్ గాంధీ తదితరులు పాల్గొన్నారు

## స్పీకర్ అయ్యన్నపాత్రుడికి ఘన స్వాగతం పలికిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ



జగ్గంపేట :విశ్వం వాయిస్ న్యూస్

గోకవరం మండలం గోకవరం నుండి తంటికొండ దేవస్థానం కొండపైకి3 కోట్ల 75 లక్షల రూపాయలతో రోడ్డు శంకుస్థాపన చేసేందుకు జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ కుమార్ తో కలిసి జగ్గంపేట విచ్చేసిన ఆంధ్రప్రదేశ్ శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడికి జగ్గంపేటలో ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ ఘన స్వాగతం పలికారు. ముందుగా రాష్ట్ర టిడిపి కార్య దర్శి ఎస్వీఎస్ అప్పలరాజు, మహిళా కమిటీ కండువాలతో సత్క రించి స్వాగతం పలికారు. జగ్గంపేట ఎమ్మెల్యే నెహ్రూ ఇంటి వద్ద భోజనం చేసి టిడిపి శ్రేణులతో కలిసి గోకవరం బయలుదేరారు. ఈ కార్యక్రమంలో కిర్లంపూడి ఎంపీపీ తోట రవి, మారిశెట్టి భద్రం, తోట గాంధీ, చదరం చంటిబాబు, అనుకుల శ్రీకాంత్, నీలం శ్రీను, అల్లు విజయకుమార్, పాఠం శెట్టి మురళీకృష్ణ, కుంచె తాతాజీ, దాపర్తి సీతారామయ్య, సూరిశెట్టి వెంకట శివ, భూసాల బాబురావు, యల్లమిల్లి సీఎం మంచి కంటి శ్రీను, గంగిరెడ్ల దొరబాబు, మహిళా శక్తి కమిటీ సభ్యులు పాల్గొన్నారు

## ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా సుప్రీంకోర్టు తీర్పు వెలువడడం హర్షనీయం

### ఎమ్మార్పీఎస్ నాయకులు



సీతానగరం విశ్వం వాయిస్ న్యూస్: తూర్పుగోదావరి జిల్లా సీతానగరం మండల కేంద్రం బస్ స్టాండ్ సెంటర్ నందు ఎమ్మార్పీఎస్ నాయకుల ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా సుప్రీంకోర్టు తీర్పు వెలువడడం హర్షనీయమని సీతానగరం మండల ఎంఆర్పిఎస్ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. మంద కృష్ణ మాదిగ నాయకత్వంలో 30 ఏళ్ల పోరాటానికి న్యాయం జరిగిందని సుప్రీంకోర్టు తీర్పే న్యాయాన్ని బ్రతికించిందని పలువురు ఎమ్మార్పీఎస్ నాయకులు అన్నారు. 2004లో వర్గీకరణ చేసి చట్టం అమలుపరిచారని అదే చట్టం ఈరోజు సుప్రీంకోర్టులో తీర్పునిచ్చిందని ప్రధాని మోడీ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆధ్వర్యంలో వర్గీకరణ చేయడం అభినందనీయమని తెలియజేశారు. అనంతరం మోడీ చంద్రబాబు నాయుడు పవన్ కళ్యాణ్ ఫోటోలకు పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో సీతానగరం మండలం లోని ఎంఆర్పిఎస్ నాయకులు కూటమి నాయకులు పాల్గొన్నారు

## సేవా దృక్పథం , క్రమశిక్షణపెంపొందించేందుకు బిఎస్ జి తోడ్పడుతుంది

### గవర్నర్ వనుం శ్రీనివాసరావు



కరప :విశ్వం వాయిస్ న్యూస్ విద్యార్థులలో సేవా దృక్పథం క్రమశిక్షణ పెంపొందించేందుకు భారత స్కాట్ అండ్ గైడ్స్ తోడ్పడుతుందని అలయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ గవర్నర్ వనుం శ్రీనివాసరావు అన్నారు.కాకినాడ రూరల్ నడకుదురు జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల నందు వరల్డ్ స్కార్ఫ్ డే ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అలయన్స్ క్లబ్, స్వాతి హెల్పింగ్ హ్యాండ్స్ ప్రతినిధులు పాల్గొన్నారు.ఈసందర్భంగా వారు మాట్లాడుతూ వరల్డ్ స్కార్ఫ్ డే సందర్భంగా ప్రతి విద్యార్థి క్రమశిక్షణతో విద్యనభ్యసించడంతో పాటు బి ఎస్.జి.లో ప్రవేశం పొందాలని సూచించారు.ఈ సందర్భంగా భారత స్కాట్ అండ్ గైడ్ ప్రవేశంలో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు స్కార్ఫ్ అండ్ బ్యాడ్జి బహుకరణ చేసారు.అనంతరం క్లబ్ ఆధ్వర్యంలో పాఠశాల ఆవరణలో క్లబ్ సభ్యులు,విద్యార్థులు మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో జిల్లా అసిస్టెంట్ కమిషనర్ ఎస్.ఎస్.బేగం, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎంవివిఎస్.నారాయణ, జిల్లా జాయింట్ సెక్రటరీ డివిఎస్-ఎస్.లక్ష్మి(గైడ్ విభాగం), పాఠశాల ప్రధానోపాధ్యాయుడు టి.మురళీబాబు, పెంకె గోవింద రాజులు, దుర్గ సుభద్ర ,కె.సతీష్ ,ఉపాధ్యాయులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ భరోసా' పింఛన్ల పంపిణీ పర్యవేక్షించిన కమిషనర్



కాకినాడ సిటీ :విశ్వం వాయిస్ న్యూస్

ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ ప్రక్రియను కాకినాడ నగరపాలక సంస్థ కమిషనర్ భావన ఐఏఎస్ గురువారం పర్యవేక్షించారు. 46వ డివిజన్ పరిధిలోని మిలిటరీ రోడ్డు ప్రాంతంలో సచివాలయ కార్యదర్శుల పర్యవేక్షణలో జరుగుతున్న పింఛన్ల పంపిణీ ని కమిషనర్ పరిశీలించారు.ఆ ప్రాంతంలోని లబ్ధిదారులకు స్వయంగా ఆమె పింఛన్లు అందజేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ పింఛన్ల పంపిణీ ప్రక్రియను ఎటువంటి లోటుపాట్లకు ఆస్కారం లేకుండా సకాలంలో నూరు శాతం పూర్తయ్యేలా చూడాలని కమిషనర్ సంబంధిత అధికారులను ఆదేశించారు.

## అంబాజీపేటలో పింఛన్ల పంపిణీ

### కార్యక్రమంలో ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ



అంబాజీపేట విశ్వంవాయిస్‌న్యూస్ )అంబాజీపేట మండలంలో పుల్లేటికురు గ్రామంలో పంచాయతీ పరిధిలో గురువారం పి. గన్నవరం ఎమ్మెల్యే గడ్డి సత్యనారాయణ పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. మండలంలో ఉదయం ఆరు గంటలకి పింఛన్ల పంపిణీ కార్యక్రమం మొదలయ్యింది. ఈకార్యక్రమంలో పుల్లేటికురు సర్పంచ్ జల్లి బాలరాజు , పి . గన్నవరం నియోజకవర్గ కన్వీనర్ నామన రాంబాబు , కో-కన్వీనర్ దాసరివీవీ సత్యనారాయణ , బొంతు పెదబాబు , గణపతి వీర రాఘవులు , వీరా రవి , శిరిగినీడి వెంకటేశ్వరరావు , అరిగెల సూరిబాబు , మైపాల్ తాతాజీ , దంతుల శ్రీనివాసరాజు, దొమ్మేటి సాయి కృష్ణ , నాగ బత్తుల సుబ్బారావు, మట్టపర్తి భారతి , ఎంపీటీసీ పబ్బినీడి రాంబాబు రమణం రాము , దొమ్మేటి శ్యామ్, చిన్నం విజయరావు నూకపెయ్యి చిన్నవర్మ , పుల్లేటికురు కత్తుల బాబులు, వంగ చిన్న వక్కపట్ల సుబ్రమణ్యం, వాసంశెట్టికుమార్ ,ఆకుల సూరిబాబు , ఎర్రం శెట్టి నాగేంద్ర, కొప్పిశెట్టి వెంకటేశ్వరరావు, నేదునూరి బాబులు తదితరులు పాల్గొన్నారు. పెదపూడి గ్రామపంచాయతీ పరిధిలో పెదపూడి శ్రీనివాసరావు , మంద రాజేష్ పంపిణీ చేశారు

## పురోహిత బ్రాహ్మణ సమైక్య జిల్లా అధ్యక్షులుగా మర్ల.

కోరుకొండ విశ్వం వాయస్ న్యూస్: ఆంధ్రప్రదేశ్ పురోహిత బ్రాహ్మణ సమైక్య తూర్పుగోదావరి జిల్లా అధ్యక్షులుగా మర్ల సీతారామశాస్త్రి (రాజా) నియమితులైనట్లు ఆంధ్రప్రదేశ్ పురోహిత బ్రాహ్మణ సమైక్య రాష్ట్ర అధ్యక్షులు పొదిలి నారాయణమూర్తి ప్రకటన విడుదల చేశారు. బుధవారం విశాఖపట్నం శిల్పారామంలో జిల్లా పురోహిత బ్రాహ్మణ సమైక్య అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు నూతన అధ్యక్షులు మర్ల సీతారామశాస్త్రి తెలిపారు. జిల్లా గౌరవ అధ్యక్షులు జోశ్యుల సుబ్రమణ్యం, జిల్లా గౌరవ సలహాదారులు పురాణం మాధవనంద శర్మ, ప్రధాన కార్యదర్శి ఆరాధ్యుల నరేంద్రబాబు, అధికార ప్రతినిధి వెలివెంటి సత్య నాగ వరప్రసాద్, కార్యనిర్వహక అధ్యక్షులు మర్ల కౌండిన్య శర్మ, ప్రచార కార్యదర్శి అనపర్తి రాజా, జిల్లా యువజన అధ్యక్షులు కిరణ్ శర్మ, కోశాధికారి భవానిబట్ల శ్రీకాంత్ నియమితులైనట్లు మర్ల తెలిపారు. జిల్లా నూతన కార్యవర్గాన్ని రాష్ట్ర కార్యవర్గం అభినందిస్తూ సమైక్య అభివృద్ధికి ఎల్లవేళలా కృషి చేయాలని తెలిపార న్నారు. అనంతరం జిల్లా కార్యవర్గం రాష్ట్ర కార్యవర్గానికి, రాష్ట్ర పురోహితులకు కృతజ్ఞతలు తెలియజేశారు. జిల్లా కార్యవర్గం నూతన అధ్యక్షులు మర్లను అభినందిస్తూ పూలమాలవేసి సాల్వతో ఘనంగా సత్కరించారు.

## తల్లికి వందనం.. ఎప్పుడు



రావులపాలెం, విశ్వం వాయిస్ న్యూస్: తల్లికి వందనం ఎప్పుడు ఇస్తారో తెలియజేయాలని అసోసియేషన్ ఫర్ ప్రొటెక్షన్ ఆఫ్ సివిల్ రైట్స్ రాష్ట్ర కో ఆర్డినేటర్ షేక్ అన్సారి పేర్కొన్నారు. రావులపాలెం లో గురువారం జరిగిన మీడియా సమావేశంలో అసోసియేషన్ ఫర్ ప్రొటెక్షన్ ఆఫ్ సివిల్ రైట్స్ రాష్ట్ర కో ఆర్డినేటర్ షేక్ అన్సారి మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎన్నికల ముందు ఇచ్చిన హామీలలో ఒకటైన తల్లికి వందనం పేరుతో ఇంట్లో చదువుతున్న ప్రతిపిల్లలకు 15 వేల రూపాయలు ఇస్తానని ప్రతి తల్లికీ భరోసా ఇచ్చారు. ఆ భరోసా తో నే తమ అర్హతకు మించి మంచి పాఠశాలల్లో తమ పిల్లలని చదివించాలని చాలా మంది తల్లులు ప్రయివేటు పాఠశాలల్లో చేరిపించారని ఇప్పుడు ఆ పథకం గురించి చాల రకాల మాటలు వినిపించడం తో ఆ తల్లులు దిక్కుతోచని అయోమయ స్థితిలో ఉన్నారని వారందరికీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పందించి తల్లికి వందనం పై ఆ తల్లులకు భరోసా ఇస్తూ అది యెప్పుడు అమలుచేస్తారో తెలియచేయాలని మీడియా ద్వారా షేక్ అన్సారీ కోరారు .

# నగరంలో 30 వేల మందికి ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ

**- 15న అన్న క్యాంటిన్ ప్రారంభం - ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్**

**- నూరు శాతం పెన్షన్ల పంపిణీకి చర్యలు తీసుకున్నాం**

**- జిల్లా కలెక్టర్ ప్రశాంతి**



రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్: తన నియోజకవర్గంలో ఉదయం 5 గంటల నుంచే పెన్షన్ల పంపిణీ చేపట్టినట్టు రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) అన్నారు. గురువారం ఉదయం రాజమహేంద్రవరం రాజేంద్రనగర్‌లోని 3,4 వార్డులలో జనసేన పార్టీ రాజమండ్రి ఇన్‌ఛార్జ్ అత్తి సత్యనారాయణ, బీజేపీ నగర ఇన్‌ఛార్జ్ యెనుముల రంగబాబు, టిఎన్‌టియూసీ జిల్లా మాజీ అధ్యక్షులు నక్కా చిట్టిబాబు, బీసీ సాధికార సమితి శెట్టిబలిజ విభాగం రాష్ట్ర కన్వీనర్ కుడుపూడి సత్తిబాబు తదితర కూటమి నాయకులు, జిల్లా కలెక్టర్ పి. ప్రశాంతి, కమిషనర్ కేతన్ గర్గ్‌లతో కలిసి ఆయన లబ్ధిదారులకు పెన్షన్లు పంపిణీ చేశారు. అలాగే నగరంలోని 38, 39, 21, 25, 24, 29, 31, 6 డివిజన్లలో స్థానిక కూటమి నాయకులతో కలిసి లబ్ధిదారులకు పెన్షన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ రాజమహేంద్రవరం నగరంలో 30 వేల మంది ఎన్టీఆర్ భరోసా పెన్షన్ లబ్ధిదారులకు ఉదయం 5 గంటలకే ఇంటింటికి వెళ్లి పెన్షన్ అందిస్తున్నామన్నారు. వృద్ధాప్య పెన్షన్లు రు. 3వేల నుంచి రు. 4 వేల వరకు, దివ్యాంగులకు రు. 3 వేల నుంచి నుంచి రు. 6 వేల వరకు, ఆరోగ్య సమస్యలతో ఉన్న వారికి రు.15 వేలకు పెంచి ఒకటవ తేదీ ఉదయం ఐదు గంటలకే ఇంటింటికి వెళ్లి పెన్షన్ ను అబ్ధిదారులకు అందించడం అందిస్తున్నామని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్ని ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నప్పటికీ ఇచ్చిన హామీ మేరకు ఉదయం 5 గంటలకే లబ్ధిదారులకు పెన్షన్ అందిస్తున్నామన్నారు. వాతావరణం అనుకూలించక పోయినప్పటికీ జిల్లా యంత్రాంగంతో కలిసి ఎన్డీఏ కూటమి పంపిణీ కార్యక్రమాన్ని కి ఎటువంటి ఆటంకం కలగకుండా ఈ పింఛన్లను లబ్ధిదారులకు అందించే కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఇది తమ కూటమి ప్రభుత్వం శుద్ధికి నిదర్శనం అన్నారు. నగరంలో ఆగస్టు 15వ తేదీ నుంచి పేద ప్రజలకు ఆకలిని తీర్చేందుకు మూడు అన్నా క్యాంటీన్లు ను ప్రారంభించుకోను ఉన్నామని, అదేవిధంగా మల్లి విడతలో మరో రెండు అన్నా క్యాంటీన్లను ఏర్పాటు చేసుకునేందుకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపడం జరిగిందని పేర్కొన్నారు. కలెక్టర్ పి ప్రశాంతి మాట్లాడుతూ జిల్లాలో 2,40,595 మంది ఎన్టీఆర్ భరోసా పెన్షన్ లబ్ధిదారులకు రూ.102 కోట్ల 55 లక్షలు ఉదయం 5 గంటల నుంచి తదితరుల ఇంటికెళ్లి పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. జిల్లాలోని ప్రతి నియోజకవర్గంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను ఉదయం 5 గంటల కే సచివాలయ సిబ్బంది, ఇతర ప్రభుత్వ ఉద్యోగుల ద్వారా ఇంటింటికీ వెళ్లి అందించడం జరుగుతున్నదని పేర్కొన్నారు. ఇందుకోసం 4200 మంది సిబ్బందిని నియమించామని వారిలో 3900 మంది సచివాలయం సిబ్బంది కాగా 300 మంది ఇతర సిబ్బంది ఉన్నట్లు పేర్కొన్నారు. ఎన్టీఆర్ పెన్షన్ భరోసా కంపెనీ కార్యక్రమంలో జిల్లాలోని ప్రతి నియోజకవర్గంలో స్థానిక ప్రజాప్రతినిధులు హాజరై లబ్ధిదారులకు పెన్షన్ అందజేస్తారని తెలిపారు. ఉదయం ఏడు గంటలకే సుమారు 40 శాతం మంది పూర్తి చేయడం జరిగిందన్నారు. నగరపాలక సంస్థ కమిషనర్ కేతన్ గర్గ్ పింఛను దారులతో మాట్లాడుతూ పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో సిబ్బందితో ఏమైనా ఇబ్బందులు తలెత్తితే తన దృష్టికి తీసుకురావాలన్నారు. పెంచిన దారులు ఎవరు కూడా ఆందోళన చెందాల్సిన అవసరం లేదని తమ ఇంటి వద్దకే ప్రతినెల 1వ తారీఖున ఉదయాన్నే సిబ్బంది వచ్చి పింఛను డబ్బులను తమ చేతికి అందజేయడం జరుగుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు



## బీటీ రోడ్డు పనులకు శంకుస్థాపన



రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:నిత్యం ప్రజల రాకపోకలతో ఎంతో రద్దీగా ఉన్న ప్రాంతమైన జాగృతి బ్లడ్ బ్యాంక్ జంక్షన్ నుండి షెల్టన్ హొటల్ జంక్షన్ వరకు గల బీటీ రోడ్డు పునరుద్ధరణ పనులను రు.80 లక్షలు రూపాయలతో చేపట్టడం జరిగిందని సిటీ శాసనసభ్యులు ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) పేర్కొన్నారు. స్థానిక జాగృతి బ్లడ్ బ్యాంక్ జంక్షన్ నుండి షెల్టన్ హొటల్ జంక్షన్ వరకు గల 1500 మీటర్ల నిడివి గల బీటీ రోడ్డు పునరుద్ధరణ పనులకు శాసనసభ్యులు ఆదిరెడ్డి వాసు జనసేన పార్టీ రాజమండ్రి ఇంచార్జ్ అత్తి సత్యనారాయణ తదితర నాయకులతో కలిసి శంకుస్థాపన చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నిత్యం ప్రజలు తమ అవసరాలు నిమిత్తం జాగృతి బ్లడ్ బ్యాంక్ జంక్షన్ నుండి షెల్టన్ హొటల్ జంక్షన్ వరకు గల రహదారి మార్గాన వస్తుంటారన్నారు. గత ప్రభుత్వ హయాంలో ఈ రోడ్డును ఎటువంటి మరమ్మతులు చేపట్టకుండా గాలికి వదిలేసారని, దీనివలన ద్విచక్ర వాహన చోధకులు ఈ మార్గం గుండా వెళ్లాలంటే అనేక ఇబ్బందులకు గురవుతూ ప్రమాదాల బారిన పడేవారన్నారు. ఈ ప్రాంతంలోని ట్రాఫిక్ సమస్యను పరిగణంలోనికి తీసుకొని అదేవిధంగా రోడ్డు పెద్దపెద్ద గుంతలు పడటంతో వాహనదారులకు ఎదురయ్యే ఇబ్బందులను కూడా గుర్తించి నగరపాలక సంస్థ సాధారణ నిధులు రు. 80 లక్షల రూపాయలతో ఈ రహదారి నిర్మాణ పనులను చేపట్టడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. నగర ప్రజలకు ఎటువంటి సమస్యలు ఉత్పన్నమైన తన దృష్టికి తీసుకొస్తే పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. నేడు శంకుస్థాపన చేసుకున్న ఈ రహదారిని సంబంధిత కాంట్రాక్టర్ త్వరితగతిన నిర్మాణ పనులు పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, నగర పాలక సంస్థ అధికారులు తదితరులు పాల్గొన్నారు

## ఎమ్మెల్యేతో కలిసి పింఛన్లు పంపిణీ చేసిన సర్పంచ్ వడ్డి సుభాషిణి



అల్లవరం విశ్వం వాయిస్ న్యూస్ :అల్లవరం మండలం తుమ్మలపల్లి గ్రామం లో సర్పంచ్ వడ్డి శుభాషిణి ఎలీషా రాజు ఆధ్వర్యంలో గురువారం అమలాపురం ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ చేసారు. తుమ్మలపల్లి గ్రామానికి విచ్చేసిన ఎమ్మెల్యే ఆనందరావు కి సర్పంచ్ వడ్డి శుభాషిణి ఎలీషా రాజు ఘన స్వాగతం పలికి ఆహ్వానించారు. అనంతరం ఎమ్మెల్యే తో కలిసి పింఛన్లు పంపిణీ చేసారు.

## ఇంటింటా ఫించన్ పంపిణీ.

**..తెల్లవారుజాము నుండే సందడి...**



మండపేట టౌన్ న్యూస్:- కూటమి అధికారం లోని వచ్చిన రెండవ నెల లో తెల్లవారు జాముున నుండే మండపేట టౌన్ లో ఫించన్ పంపిణీ పండుగ జరిగింది.గురువారం ఉదయం నుండి మండపేట టౌన్ లోని అన్ని వార్డుల్లో ఈ కార్యక్రమం నిర్వహించారు. మండపేట బ్యాంక్ కాలని లో మునిసిపల్ కమిషనర్ బి రాము పంపిణీ కార్యక్రమం లో పాల్గొన్నారు. దాదాపు అన్ని వార్డుల్లో ఆయన పర్యటించారు. ఎక్కడికక్కడ అధికారులు సిబ్బంది కి సూచనలు చేశారు. వంద శాతం గురువారం పంపిణీ లక్ష్యం గా పనిచేస్తున్నామని కమిషనర్ వెల్లడించారు.ఈ కార్యక్రమం లో టౌన్ టిడిపి అధ్యక్షులు ఉంగరాల రాంబాబు , టిడిపి నాయకులు, కార్యకర్తలు, మునిసిపల్ సిబ్బంది వున్నారు.

# ఆసుపత్రి సమస్యలు పరిష్కారిస్తా...

**రాయవరం ప్రభుత్వ ఆసుపత్రిని పరిశీలించిన ఎమ్మెల్యే వేగుళ్ళ...**



రాయవరం, విశ్వం వాయిస్ న్యూస్:-రాయవరం ప్రభుత్వ ఆసుపత్రి సమస్యలను త్వరలోనే పరిష్కరిస్తానని ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు హామీ ఇచ్చారు. మండల కేంద్రమైన రాయవరం గ్రామంలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు గురువారం పరిశీలించారు. ఆసుపత్రి భవనం శిధిలావస్థకు చేరుకుందని గ్రామస్థులు ఫిర్యాదు చేశారు. దీంతో ఆసుపత్రిని పరిశీలించారు. ఆసుపత్రికి వచ్చిన రోగులు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. త్వరలోనే ఈ సమస్యను పరిష్కరిస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. అనంతరం రాజేశ్వరి కాలనీలో ఫించన్లు పంపిణీ కార్యక్రమంలో పాల్గొని లబ్ధిదారులకు ఫించన్లు పంపిణీచేశారు. ఈ కార్యక్రమంలో ఉండవిల్లి రాంబాబు, వల్లూరి శ్రీనివాస్, చిరట్ల మణికంఠ, ఉండవిల్లి శ్రీను, జనసేన నాయకులు దేవిశెట్టి చిన్ని, దేవిశెట్టి కరుణ కుమార్, గ్రామ శాఖ అధ్యక్షులు వెలుగుబంట్ల గోపికృష్ణ, కందుకూరి గంగరాజు, జుత్తుక రవి కుమార్, బర్ల రాజు, కేత శ్రీను, కురుపూడి సూర్యనారాయణ, తదితర్లు పాల్గొన్నారు.

## జీవితాల్లో కొత్త ఆశలు... రూ 15 వేలు ఫించన్ పంపిణీ.

**బిజెపి జిల్లా అధ్యక్షుడు యాళ్ల దొరబాబు**



అమలాపురం టౌన్ విశ్వం వాయిస్ న్యూస్ డాక్టర్ బి అర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురం అధికశాతం వికలాంగత్వానికి గురైన వారి జీవితాల్లో కొత్త ఆశలు చిగురించేలా చేసిన ఘనత దేశ ప్రధాని నరేంద్ర మోడీ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి కొనెదల పవన్ కళ్యాణ్ కే దక్కుతుందని బిజెపి జిల్లా అధ్యక్షుడు యాళ్ల దొరబాబు అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఈరోజు పెన్షన్ల పంపిణీ కార్యక్రమం జరుగుతుంది రు 6 వేలు నుండి రు15 వేల లకు పెంచిన దివ్యంగ పింఛన్లను లబ్దిదారులకు రాష్ట్రవ్యాప్తంగా అందజేస్తున్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దివ్యంగులకు రూ 6 వేల లను పింఛనుగా అందిస్తుండగా అధిక శాతం వికలాంగత్వంతో బాధ పడుతున్న వారికి రూ15 వేల రూపాయలు పెంచి వారి జీవితాల్లో వెలుగులు నింపారన్నారు. పెరిగిన పింఛనుతో వారి ఆత్మ గౌరవం పెంపొందిందన్నారు. ఇచ్చిన మాట నిలబెట్టుకున్న ఘనత ఎన్.డి.ఎ.కూటమి ప్రభుత్వానికే దక్కుతుందన్నారు

## ఎన్టీఆర్ భరోసా' పింఛన్ల పంపిణీ పర్యవేక్షించిన కమిషనర్



కాకినాడ సిటీ :విశ్వం వాయిస్ న్యూస్ ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ ప్రక్రియను కాకినాడ నగరపాలక సంస్థ కమిషనర్ భావన ఐఏఎస్ గురువారం పర్యవేక్షించారు. 46వ డివిజన్ పరిధిలోని మిలిటరీ రోడ్డు ప్రాంతంలో సచివాలయ కార్యదర్శుల పర్యవేక్షణలో జరుగుతున్న పింఛన్ల పంపిణీ ని కమిషనర్ పరిశీలించారు.ఆ ప్రాంతంలోని లబ్ధిదారులకు స్వయంగా ఆమె పింఛన్లు అందజేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ పింఛన్ల పంపిణీ ప్రక్రియను ఎటువంటి లోటుపాట్లకు ఆస్కారం లేకుండా సకాలంలో నూరు శాతం పూర్తయ్యేలా చూడాలని కమిషనర్ సంబంధిత అధికారులను ఆదేశించారు.

## ప్రమాద బీమా పాలసీలలో మండపేటకు ప్రథమ స్థానం...



మండపేట టౌన్ న్యూస్:- తపాలా శాఖలోని ఇండియా పోస్ట్ పేమెంట్ బ్యాంక్, కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రమాద బీమా పాలసీలను చేయించడంలో మండపేట తపాలా కార్యాలయం ముందంజలో ఉంది. కేవలం బుధవారం ఒక్క రోజులోనే 125 పాలసీలు చేయించి రాష్ట్రస్థాయిలో రామచంద్రపురం పోస్టల్ సబ్ డివిజన్ ప్రథమ స్థానాన్ని పొందింది. ఈ సందర్భంగా పలువురు అధికారులు మండపేట తపాల ఉద్యోగులను అభినందించారు. ముఖ్యంగా కె.వి నారాయణరావు కొండపల్లి సూర్యనారాయణల కృషిని ఉద్యోగులంతా అభినందించారు. రాష్ట్రస్థాయిలో రామచంద్రపురం సబ్ డివిజన్, రాజమండ్రి పోస్టల్ డివిజన్ ప్రమాద బీమా పాలసీల సేకరణలో ప్రథమ స్థాయిలో నిలవడం పట్ల పోస్ట్మాస్టర్ జి శివయ్య, రిటైర్డ్ పోస్ట్మాస్టర్ టి పుల్లేశ్వరరావు పోస్ట్ మాన్ ఉద్యోగుల నాయకుడు కె ఈశ్వరరావు, ఎండిఎం లతోపాటు తపాలా ఉద్యోగులంతా హర్షం వ్యక్తం చేశారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమం



ఏలేశ్వరం,విశ్వం వాయిస్ న్యూస్.ఏలేశ్వరం:నగర పంచాయతీ కార్యాలయం ఆవరణలో పచ్చదనం పరిశుభ్రత లో భాగంగా లయన్స్ క్లబ్ అధ్యక్షులు అనుసూరి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమం ప్రారంభించారు.ఈ కార్యక్రమానికి మున్సిపల్ కమిషనర్ కే.శివప్రసాద్, కౌన్సిలర్ అలమండ చలమయ్య విచ్చేసి మొక్కలు నాటారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మొక్కలు నాటడం ద్వారా స్వచ్ఛమైన గాలి,ఆక్సిజన్ ను మనకు అందిస్తాయని వారు అన్నారు. అనంతరం లయన్స్ క్లబ్ అధ్యక్షులు అనుసూరి నాగేశ్వరరావు మాట్లాడుతూ నా వంతు కృషిగా మండల వ్యాప్తంగా కొన్ని మొక్కలను లయన్స్ సభ్యులతో కలిసి మొక్కలు నాటడం ప్రారంభించానని పర్యావరణాన్ని పరిరక్షించేందుకు నా వంతుగా కృషి చేస్తున్నానని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సభ్యులు అలమండ దుర్గాప్రసాద్, దంత వైద్యులు అఫ్జల్ ఖాన్, గొల్లపూడి గణేష్,తాండూరు రాము తదితర సభ్యులు పాల్గొన్నారు.

## పురుషోత్తపట్నంలో పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో కూటమి నాయకులు



సీతానగరం విశ్వం వాయిస్ న్యూస్ తూర్పుగోదావరి జిల్లా సీతానగరం మండలం పురుషోత్తపట్నం గ్రామంలో కూటమి నాయకులు సచివాలయ ఉద్యోగులతో కలిసి ఉదయం గం 5:15 నుండి పింఛన్ల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో జనసేన, టీ.డి.పి నాయకులు కే విజయ శంకర్ , మీరా షరీఫ్ (రాజు), కందికట్ల అరుణ డ్వాక్రా సి.వో కుమారి, సిహెచ్ చిన్నారి తదితర నాయకులు పాల్గొన్నారు.

# జీవితాల్లో కొత్త ఆశలు

**రూ 15 వేలు ఫించన్ పంపిణీ...**



మండపేట టౌన్ న్యూస్:- అధికశాతం వికలాంగత్వానికి గురైన వారి జీవితాల్లో కొత్త ఆశలు చిగురించేలా చేసిన ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కే దక్కుతుందని మండపేట ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు అన్నారు. మండపేట 24వ వార్డులో ఆయన రు 6 వేలు నుండి రు15 వేల లకు పెంచిన దివ్యంగ పింఛన్లను లబ్దిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దివ్యంగులకు రూ 6 వేల లను పింఛనుగా అందిస్తుండగా అధిక శాతం వికలాంగత్వంతో బాధ పడుతున్న వారికి రు15 వేల రూపాయలు పెంచి వారి జీవితాల్లో వెలుగులు నింపారన్నారు. పెరిగిన పింఛనుతో వారి ఆత్మ గౌరవం పెంపొందిందన్నారు. మండపేట నియోజకవర్గ వ్యాప్తంగా మొత్తం 39,283 మంది పించనుదార్లకు రికార్డు స్థాయిలో రూ 16 కోట్ల 54 లక్షలు పంపిణీ చేశామన్నారు . ఇచ్చిన మాట నిలబెట్టుకున్న ఘనత కూటమి ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పురపాలక సంఘం కమిషనర్ బి రాము,మాజీ మున్సిపల్ చైర్మన్ చుండ్రు శ్రీ వర ప్రకాష్, బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు కొన సత్యనారాయణ, టౌన్ టిడిపి అధ్యక్షులు ఉంగరాల రాంబాబు, ఆ వార్డు ఇంచార్జీ కడియాల వేంకట లక్ష్మి, టిడిపి మైనార్టీ నాయకులు షేక్ వల్లి జానీ మాజీ కో ఆప్షన్ సభ్యులు జొన్న పల్లి సూర్య రావు తదితరులు పాల్గొన్నారు

# నీట మునిగిన పంటపొలాలను పరిశీలించిన ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ

సీతానగరం విశ్వం వాయిస్ న్యూస్: తూర్పుగోదావరి జిల్లా రాజానగరం నియోజకవర్గంలో ఇటీవల కురిసిన అకాల వర్షాల వల్ల సీతానగరం మండలం కూనవరం కోరుకొండ మండలం బుచ్చింపేట మునగాల గ్రామాల్లో భారీగా వరద నీరు పోటెత్తడంతో వేల ఎకరాల పంట పొలాలు పూర్తిగా నీట మునిగి రైతులకు తీవ్ర నష్టం వాటిల్లింది.రాజానగరం ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ నీట మునిగిన పంట పొలాలను పరిశీలించి రైతులతో మాట్లాడి నష్టపోయిన ప్రతీ రైతుకు ప్రతీ ఎకరానికి నష్టపరిహారం ప్రభుత్వం ద్వారా అందేలా చేస్తామని భరోసా ఇచ్చారు.అలాగే స్థానికంగా నివసిస్తున్న ప్రజలకు ఏ విధమైన అనారోగ్య సమస్యలు రాకుండా తగిన చర్యలు తీసుకోవాలని, అవసరమైన మెడిసిన్ అందుబాటులో



ఉండేలా చూడాలని, అధికారులుఅందుబాటులో ఉండాలని సంబంధిత మండల హెల్త్ ఆఫీసర్ లకు సూచించారు.వరద నీటి ప్రభావం వలన పొలాల్లోకి నీరు చేరడం వలన విష సర్పాలు గ్రామాల్లోని ఇళ్లల్లోకి వస్తున్నాయని,అత్యవసర పరిస్థితుల్లో పాము కాటుకు మందులను పి హెచ్ సి లలో అందుబాటులో ఉండేలా చూడాలని సంబంధింత వైద్య శాఖ అధికారులకు సూచించారు.ప్రజలకు మంచినీటి సమస్య లేకుండా చూడాలని ఆర్ డబ్ల్యు ఎస్ అధికారులను ఆదేశించారు. విద్యుత్ సౌకర్యాలకు అంతరాయం కలగకుండా చూడాలని విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు. అలాగే పశువులకు ఏ విధమైన హాని కలగకుండా సురక్షిత ప్రాంతాలకు తీసుకువెళ్లాలని రైతులకు సూచించారు.
ఈ కార్యక్రమంలో ఎన్ డి ఎ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు

# బిడ్డల బడి.. పెద్దల పాలన



భీమవరం: ప్రభుత్వ పాఠశాలలకు నిర్వహణ కమిటీల (ఎస్ఎంసీ) ఎన్నిక ప్రక్రియ ప్రారంభమైంది. రెండేళ్ల పాటు కొనసాగే ఈ కమిటీల ఎన్నికలు సజావుగా జరిగేలా తగిన ఏర్పాట్లు చేసినట్లు ఏలూరు, పశ్చిమ డీఈవోలు అబ్రహం, జి.నాగమణి తెలిపారు. గత వైకాపా ప్రభుత్వ హయాంలో ఈ ఎన్నికలు జరిగినా రాజకీయ జోక్యంతో ఏకపక్షంగా మారాయి. ఈ సారి అలాంటి అవకాశం లేకుండా పాఠశాలల అభివృద్ధికి, విద్యార్థుల సంక్షేమానికి సేవాభావంతో కృషి చేసేవారికి ప్రాధాన్యం ఇచ్చేలా మార్గదర్శకాలు అమలు చేస్తామని అధికారులు చెబుతున్నారు.
తల్లిదండ్రులకు ఓటు హక్కు.. నిర్వహణ కమిటీల ఎన్నికల్లో ప్రతి విద్యార్థి తల్లిదండ్రులకు ఓటుహక్కు ఉంటుంది. దీనికి సంబంధించిన జాబితాలను ఇప్పటికే సిద్ధం చేశారు. వీటిని పాఠశాలల్లో అందుబాటులో ఉంచి అభ్యంతరాలను కూడా స్వీకరిస్తారు. దీనికి ఈ నెల 5వ తేదీ వరకు అవకాశం ఉంది. 8న ఎన్నికలు నిర్వహిస్తారు. 6 నుంచి 10 వరకు ప్రతి తరగతిలో విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి ముగ్గురు చొప్పున సభ్యులను ఎన్నుకుంటారు. ఇలా ఎన్నికైనా 15 మంది సభ్యుల నుంచి అదే రోజు ఛైర్మన్, వైస్ ఛైర్మన్‌ను ఎంపిక చేస్తారు. మహిళలు, ఎస్సీ, ఎస్టీ, బీసీ సామాజికవర్గాల వారికి కమిటీల్లో ప్రాధాన్యం ఉంటుంది. ఎక్స్అఫిషియో సభ్యుడిగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఉంటారు. ఎన్నికల ప్రక్రియను ఎంపీడీవో, తహసీల్దారు కార్యాలయాల అధికారులు పర్యవేక్షిస్తారు. వైకాపా హయాంలో ఇష్టారాజ్యం.. పాఠశాలల నిర్వహణ కమిటీ ఎన్నికలు గతంలో 2021 సెప్టెంబరు 22న జరిగాయి. ఆ కమిటీల పదవీకాలం గతేడాది సెప్టెంబరుతో ముగిసింది. అప్పట్నుంచి మళ్లీ ఎన్నికలు జరగలేదు. తాజాగా కొత్త కమిటీల ఎంపికకు ఎన్డీయే ప్రభుత్వం చర్యలు చేపట్టింది. వైకాపా ప్రభుత్వ హయాంలో కొన్నిచోట్ల నిబంధనలు పట్టించుకోకుండానే ఆ పార్టీ నాయకులకు నచ్చినవారిని ఎంపిక చేసుకున్నారు. పోటీలో ఉన్నవారిపై దురుసుగా ప్రవర్తించి అనర్హులుగా ప్రకటించడంలో ద్వితీయశ్రేణి నాయకులు కీలకంగా వ్యవహరించారు. ప్రతిపక్ష పార్టీల మద్దతుదారులు పోటీ నుంచి తప్పుకోకపోతే బెదిరింపులకు పాల్పడ్డారు

# శాంతించిన గోదావరి



రాజమహేంద్రవరం విశ్వం వాయిస్ న్యూస్ : గోదావరి నది వరద శాంతించింది. గడిచిన 24 గంటలుగా క్రమ క్రమంగా తగ్గుముఖం పట్టింది. ఎగువ రాష్ట్రాల్లో కురుస్తున్న వర్షాలతో పాటు రాష్ట్రంలోనూ వర్షాలు తోడవటంతో గత కొన్ని రోజులుగా వరద ఉధృతి క్రమ క్రమంగా పెరిగిన విషయం విదితమే. ఈ నేపథ్యంలో అనేక లంక గ్రామాల్లో ప్రజలు బిక్కు బిక్కు మంటూ జీవనం గడిపారు. ఎగువ రాష్ట్రాల్లో వర్షాలు తగ్గుముఖం పట్టడంతో వరద ఉధృతి తగ్గింది. భద్రాచలం వద్ద గురువారం సాయంత్రం 6.00 గంటలకు 40.60 అడుగుల నీటిమట్టం నమోదైంది. 24 గంటల క్రింత అక్కడ 42.60 అడుగుల నీటిమట్టం నమోదైన విషయం విదితమే. సుమారు 2.00 అడుగుల మేర నీటిమట్టం తగ్గింది. క్రమ క్రమంగా తగ్గుముఖం పట్టడంతో అల్లూరి సీతారామరాజు జిల్లా, తూర్పు గోదావరి, కోనసీమ జిల్లాల్లోని పరీవాహక ప్రాంత ప్రజలు కొంత ఊరట లభించింది. గురువారం సాయంత్రం 6 గంటలకు సర్ ఆర్థర్ కాటన్ బ్యారేజీ వద్ద 12.10 అడుగుల నీటిమట్టం నమోదయ్యింది. 24 గంటల క్రితం అక్కడ 13.00 అడుగుల నీటిమట్టం నమోదైన విషయం విదితమే. 0.90 అడుగుల నీటిమట్టం తగ్గింది. అక్కడి 175 గేట్ల ద్వారా 10.33 లక్షల క్యూసెక్కుల మిగులు జలాలను సముద్రానికి విడుదల చేస్తున్నారు. తూర్పు, పశ్చిమ, మధ్య డెల్టా కాల్వలకు 8800 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. రాజమహేంద్ర వరంలోని పాత బ్రిడ్జి వద్ద 14.36 మీటర్లు నీటిమట్టం ఉంది. కాటన్ బ్యారేజీ వద్ద 11.75 అడుగుల పైబడి నీటిమట్టం ఉండటతో మొదటి ప్రమాద హెచ్చరిక అమలులో ఉంది. అధికారుల గణాంకాల ప్రకారం కోనసీమ జిల్లాల్లో 7 గ్రామాలు ముంపునకు గురవుతాయని అంచనా. అయితే క్షేత్రస్థాయిలో అదనంగా మరో 20 గ్రామాలపై ప్రభావం ఉంది. పలు కాజ్‌వేలు ముంపునకు గురవటంతో లంక గ్రామాల రాకపోకలకూ ఇబ్బందులు తలెత్తాయి. ప్రస్తుతం తగ్గుముఖం పట్టడంతో కొంత ఊరట లభించింది.

# ఉపాధి కూలీల వేతన వేదన

రాజమహేంద్రవరం విశ్వం వాయిస్ న్యూస్ :ఉపాధి కూలీలు ఆకలి కేకలు పెడుతున్నారు. జిల్లావ్యాప్తంగా అక్షరాలా రూ.45 కోట్లు బకాయిలు ఉన్నాయి. ప్రతి ఏటా జిల్లాలో ముమ్మరంగా ఉపాధి పనులు జరుగుతుంటాయి. రోజువారీ వేలాది మంది కూలీలు పనులకు హాజరవుతుంటారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం వారం లేదా సాంకేతిక సమస్యలు, ఇతరాత్ర కారణాలేమైనా ఉన్నా 15 రోజుల్లో వేతనాలు చెల్లించాలి. కేంద్ర ప్రభుత్వం నిబంధనలకు తిలోదకాలిస్తోంది. దీంతో ఉపాధి కార్మికులు పూటగడవక అప్పులు చేసి బతుకీడ్చుతున్నామని చెబుతున్నారు. క్షేత్రస్థాయి సిబ్బందికి సైతం జీతాల చెల్లింపును లక్ష్యాలను విధించటంతో అవస్థలు పడుతున్నారు. మరో వైపు కార్మికులకు సమాధానం చెప్పలేక ఇబ్బంది పడుతున్నారు. క్షేత్రస్థాయి సిబ్బందిని కార్మికులు వేతనాలపై ప్రశ్నించటంతో వారు కూడా సమాధానం చెప్పలేక సతమతం అవుతున్నారు. తమ చేతుల్లో ఏమీ లేదని చేతులెత్తేస్తున్నారు. ఉన్నతాధికారులు ప్రత్యేక సబ్సిడీ సారించి వేతనాలు సకాలంలో చెల్లించాలని కూలీలు కోరుతున్నారుజిల్లాలో ముమ్మరంగా ఉపాధి పనులు జిల్లాలో 1.25 లక్షల జాబ్‌కార్డులు ఉన్నాయి. ఎస్సి కులానికి చెందిన వారు 52,645 మంది కాగా ఎస్టి కులానికి చెందిన వారు 2,279 మంది కార్డుదారులున్నారు. వికలాంగులు కార్డుదారులు 3,214 మంది కాగా మిగిలిన వారు ఇతర కులాలకు చెందిన వారున్నారు. ఈ ఏడాది మే నెల 19 నుంచి కూలీలు బకాయిలు ఉన్నాయి. గడిచిన నాలుగు నెలల్లో 18 లక్షల పనిదినాలు జరిగాయి. తాజాగా గ్రామీణ ప్రాంతాల్లో సిసి రోడ్లు, సిమెంటు రోడ్లు, సిమెంట్ డ్రెయిన్స్ తదితర పనులు జరుగుతున్నాయి. గత నాలుగు నెలలుగా బకాయిలు రాకపోవడంతో కూలీల్లో ఆందోళన వ్యక్తమవుతోంది. దీంతో జిల్లా, పట్టణ కేంద్రాలకు వలస కూలీలుగా తరలి వెళ్తున్నారు. కరోనా సమయంలో ఇతర పనులకు ఆటంకం కలిగినా ఉపాధి పనులు కొనసాగడంతో వ్యవసాయ కూలీలు కొంత ఊరట చెందారు. గ్రామీణ ఆర్థిక వ్యవస్థలో కీలక భూమిక పోషించిన ఉపాధి పథకంపై ప్రభుత్వ నిర్లక్ష్యం వైఖరి పలు విమర్శలకు దారి తీస్తోంది.రెండు లేక మూడు నెలలకోసారి సాధారణంగా పనులు చేసిన కూలీలకు వారం వారం మస్టర్ల ప్రకారం వేతనాలు వ్యక్తుల వారీగా క్షేత్రస్థాయిలో సిబ్బంది ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేస్తారు. అలా చేసిన వారంలోపే వారి అకౌంట్లలో నేరుగా వేతన మొత్తాలు జమ అవుతాయి. బిజెపి ప్రభుత్వం 2014లో అధికారంలోకి వచ్చినప్పటి నుంచి రెండు లేక మూడు నెలలకోసారి జమ చేయటం పరిపాటిగా వస్తోంది.

# కనకరావు కుటుంబ సభ్యులను యం యల్ ఏ సత్యపభ పరామర్శ.

ఏలేశ్వరం, విశ్వం వాయిస్ న్యూస్. ఏలేశ్వరం.మండలంయర్రవరం గ్రామంలోఇటీవలమృతిచెందిన మైరాల చక్రరావు కుటుంబ సభ్యులు టిడిపి నాయకులు మైరాల కనకారావు కుటుంబ సభ్యులనుప్రత్తిపాడునియెాజకవర్గశాసనసభ్యురాలువరుపుల సత్యప్రభ పరామర్శించారు. వారి కుటుంబ సభ్యులతో మమేకమయ్యారు.కనకారావు కుటుంబ సభ్యులను పరామర్శించిన వారిలోబస్వా ప్రసాద్ ఏలేశ్వరంనగర పంచాయతీ కౌన్సిలర్ బొద్దిరెడ్డి గోపి, పసల సూరిబాబు,బ్యాంకు రాజు,కోరుకొండ నూకరాజు, వైభోగుల సుబ్బారావు, తదితరులు పరామర్శించిన వారిలో ఉన్నారు



# మొదటి రోజే 98 శాతం పింఛన్ల పంపిణీ:

అల్లవరం విశ్వం వాయిస్ న్యూస్ :అల్లవరం మండలం లో మొత్తం 9450 పింఛన్లు పంపిణీ చేయాల్సి ఉండగా గురువారం ఉదయం 5 గంటలనుండి పంపిణీ ప్రారంభించి సాయత్రం కు మొదటి రోజే 9230 పింఛన్లు సిబ్బంది పంపిణీ చేయ గలిగారు,ఇక 23 సచివాలయం ల పరిధిలో కేవలం 220 పింఛన్లు పంపిణీ చేయాల్సి ఉండగా వీరిలో ఎక్కువ శాతం గ్రామంలో తాత్కాలికంగా అందుబాటులో లేకపోవడం, డెత్ కేస్ లు ఉన్నాయిశుక్రవారం వారం కూడా పంపిణీ జరుగుతుంది ఉదయం నుండి పంపిణీ తీరును అధికారులు ప్రతి గంటకు సమీక్షిస్తూ సాంకేతిక సమస్యలు కు పరిష్కారం తెలుపుతూ ప్రోగ్రెస్ పెరిగేందుకు కృషి చేయడం జరిగిందని ఎంపీడీఓ తెలిపారు.

# ఎస్సీ వర్గీకరణ పై సుప్రీం కోర్టు తీర్పు హర్షణీయం..



రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:ఎస్సీ వర్గీకరణపై సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పును స్వాగతిస్తున్నామని బిజెపి ఎస్సీ మోర్చ జిల్లా అధ్యక్షుడు దున్న సుమన్ బాబు అన్నారు. మన భారత దేశం గర్వించదగిన ప్రధాని నరేంద్ర మోడీకి, బిజెపి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుపాటి పురంధేశ్వరికి, బిజెపి జాతీయ కార్యవర్గ సభ్యులు సోము వీర్రాజుకి, బిజెపి ఎస్సీ మోర్చ రాష్ట్ర అధ్యక్షులు గుడిసె దేవానంద్, భారతీయ జనతా పార్టీ తూర్పుగోదావరి జిల్లాఎస్సీ మోర్చా తరుపున ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యమంలో జిల్లా ఎస్సీ మోర్చా అధ్యక్షుడు దున్న సుమన్ బాబు, జనరల్ సెక్రటరీ లు పి.ధర్మా, బి.నిరంజన్ బాబు,ఉపాధ్యక్షులు ఏం.రవికుమార్ యు.సుస్వేశవరావు పలువురు ఎస్సీ మోర్చా నాయకులు పాల్గొన్నారు.

# సీతానగరం మండలంలో పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న బత్తుల వెంకటలక్ష్మి

సీతానగరం విశ్వం వాయిస్ న్యూస్: తూర్పుగోదావరి జిల్లా సీతానగరం మండలం ఇనుగంటి వారి పేట గ్రామంలో నిర్వహించిన పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో రాజానగరం నియోజకవర్గ జనసేన పార్టీ కోఆర్డినేటర్ బత్తుల వెంకటలక్ష్మి పాల్గొని లబ్ధిదారులకు పింఛన్లను అందించారు. అర్హులైన ప్రతి ఒక్కరికి సామాజిక పింఛన్లను ప్రభుత్వం అందిస్తుందన్నారు. అంకితభావం, నిబద్ధత ఎన్డీఏ కూటమి ప్రభుత్వం సొంతమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం, జనసేన, బిజెపి నాయకులు కార్యకర్తలు, సచివాలయ ఉద్యోగులు, పాల్గొన్నారు.



# ఒక్క ఫోన్ కాల్‌తో పరిష్కారం

ఏలూరు : జిల్లాలోని వివిధ ప్రాంతాల ప్రజలు ఏదో ఒక సమస్యతో ఇబ్బందులు పడుతూనే ఉంటారు. వాటి పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రతి సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ – మీకోసం కార్యక్రమం నిర్వహిస్తోంది. కలెక్టరేట్‌తో పాటు ఆర్డీవో, తహసీల్దార్, పురపాలక సంఘ కార్యాలయాల్లో నిర్వహించే కార్యక్రమానికి కొందరే రాగలుగుతారు.. కొందరు రాలేక పోతుంటారు. ఇలాంటి పరిస్థితుల్ని గమనించిన కలెక్టర్ కె.వెట్రిసెల్వి జూన్ 29వ తేదీన కలెక్టరేట్‌లో ప్రత్యేక విభాగం ఏర్పాటు చేశారు.
ఇప్పటి వరకు 50కలెక్టరేట్‌లో ప్రత్యేక విభాగం ఏర్పాటుచేసి నెల దాటింది. ఇంతవరకు సుమారు 350 సమస్యలొచ్చాయి. కొందరు చరవాణి ద్వారా సమస్యలను తెలియజేస్తుండగా.. మరికొందరు వాట్సాప్ ద్వారా సంక్షిప్త సందేశాలను పంపిస్తున్నారు. వాటికి అనుబంధంగా సమస్యను ప్రతిబింబించే ఛాయాచిత్రాలను కూడా జత చేస్తున్నారు. ఇలా అందిన వాటిల్లో ఇప్పటి వరకు 50 సమస్యలను ఆయా శాఖల అధికారులు పరిష్కరించారుఎటువంటివి వస్తున్నాయంటే..ప్రత్యేక విభాగానికి ఎక్కువగా భూమి సంబంధిత సమస్యలు వస్తున్నాయి. అందులో కొన్ని ఆస్తుల పంపకం.. మరికొన్ని సరిహద్దు తాగాదాలుంటున్నాయి. వీటిలో కొన్ని న్యాయస్థానాల పరిధిలో ఉన్నవి. ఇటువంటివి అధికారుల స్థాయిలో పరిష్కారానికి వీలుండదు. తర్వాత సామాజిక పింఛన్లకు సంబంధించిన సమస్యలొస్తున్నాయి. చేతి వేలిముద్రలు సరిగా పడకపోవడం, ఇతర కారణాలతో తమ పింఛన్లు నిలిపేశారని పలువురు పేర్కొంటున్నారు. వీటిలో సాధ్యమైన వాటిని ఒకటి రెండు రోజుల్లోనే పరిష్కరిస్తున్నారు. పరిష్కారమైనవి కొన్ని ఇలా.. భీమడోలు మండలం ఆగడాలలంకలో తాగునీరు కలుషితం అవుతోందని ఆ గ్రామానికి చెందిన ఒక వ్యక్తి ఫిర్యాదు చేశారు. వెంటనే ఈ సమస్యను ఆర్‌డబ్ల్యూఎస్ అధికారుల దృష్టిలో పెట్టారు. ఆ శాఖాధికారులు గ్రామానికి వెళ్లి నీటి పరీక్షలు చేశారు. పైపులైన్ పాడవడంతో నీరు కలుషితం అవుతోందని గుర్తించారు. వెంటనే పైపులైనుకు మరమ్మతు చేయించారు.

# 30 ఏళ్ల పోరాటం ఫలించింది

తాళ్లపూడి: ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు సానుకూల తీర్పు పట్ల మండలంలో నాయకులు హర్షం వ్యక్తం చేశారు. పైడిమెట్ట జగ్జీవన్ సమాఖ్య సభ్యులు హర్షం వ్యక్తం చేశారు. దశాబ్దాల కల నెరవేరిందని కేకు కట్ చేసి ఆనందం వ్యక్తం చేశారు. ఎస్సీ వర్గీకరణపై 30 ఏళ్లుగా పోరాటం చేస్తున్న మందకృష్ణ మాదిగ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా సమాఖ్య సభ్యులు జె.వి.ప్రమోద్ కుమార్ మాట్లాడుతూ.. ఎస్సీ వర్గీకరణపై కృష్ణ మాదిగ చేసిన పోరాటం ఫలించిందని, త్వరలోనే రెండు తెలుగు రాష్ట్ర ప్రభుత్వాలు వర్గీకరణ అమలు చేయాలని కోరారు. విద్యార్థులు బాగా చదివి వర్గీకరణ ఫలాలు అందుకోవాలని యువతకు సూచించారు. ఈ కార్యక్రమంలో దేవరపల్లి రమేష్, గెడ్డం గణేష్, కొల్లి చినబాబు, కప్పాక వినిత్, గెడ్డం రాజు, కొప్పాక అంథోనిరాజు తదితరులు పాల్గొన్నారు.

# పద్మ మేడం సేవలు ప్రశంసనీయం

కడియం(తూర్పుగోదావరి) : కడియం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గణితోపాధ్యాయునిగా పనిచేస్తున్న భావరాజు పద్మ గురువారం స్వచ్ఛంద పదవీ విరమణ చేశారు. 30 సంవత్సరాల ఉద్యోగ జీవితంలో ఏడు పాఠశాలల్లో పనిచేసి గ్రామస్తులు, అధికారులు, విద్యార్థుల మన్ననలు పొందారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు టి.సత్యనారాయణ మాట్లాడుతూ మేడం అంకితభావంతో పనిచేశారని ఇలాంటి ఉపాధ్యాయులు నేటి తరంలో అరుదని కొనియాడారు. ఈ సందర్భంగా పద్మ తల్లిదండ్రులు కీర్తిశేషులు భావరాజు శ్రీనివాసరావు, వరలక్ష్మి దంపతుల జ్ఞాపకార్థం పాఠశాల గ్రంథాలయానికి పదివేల రూపాయలు విలువచేసే ఇనుప బీరువాను భర్త కామశాస్త్రి, కుమారుడు వంశీకృష్ణ చేతుల మీదుగా అందజేశారు. శ్రీసత్యదేవా నర్సరీ అధినేత పుల్లా ఆంజనేయులు పద్మ దంపతులను వివిధ రకాల పూలతో, విలువైన కానుకలతో ఘనంగా సత్కరించారు. ప్రముఖ మెజీషియన్ రమణమూర్తి మ్యాజిక్ షో, మరియు చిన్నారులు శరణ్య బృందం చేసిన నాట్యం పిల్లల్ని ఎంతగానో ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో ఎంఈఓ వై.నాగేశ్వరావు, స్టాఫ్ కార్యదర్శి గొల్లపల్లి సత్యనారాయణ, యుటిఎఫ్ నాయకులు ప్రసాద్, ఉపాధ్యాయులు డేవిడ్, రఫీయుద్దీన్, సువర్ణవేణి, పుష్పకుమారి, నాగమణి తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేదల ఆదరాభిమానాలు చూరగొన్న ప్రభుత్వం చంద్రన్న ప్రభుత్వం

## ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీలో ఎమ్మెల్యే కొండబాబు....

కాకినాడ సిటీ :విశ్వం వాయిస్ న్యూస్
పేదలకు ఇచ్చిన మాట ప్రకారం పింఛన్ సొమ్ము ఒకే సారి పెంచి అందిస్తున్న ఎన్డీఏ ప్రభుత్వం నిరుపేదల ఆదరాభిమానాలు చూరగొంటోందని కాకినాడ సిటీ శాసనసభ్యులు వనమాడి కొండబాబు పేర్కొన్నారు. గురువారం ఎన్టీఆర్ పెన్షన్ భరోసా పథకం ద్వారా నిరుపేద లబ్ధిదారులకు వనమాడి కొండబాబు 10 వ డివిజన్ దుమ్ములపేట నందు స్థానిక నాయకులతో కలిసి లబ్ధిదారులకు అందచేశారు. ఈ సందర్భంగా కొండబాబు మాట్లాడుతూ ఎన్నికల ముందు టీడీపీ అధినేత నారా చంద్రబాబు



నాయుడు, జనసేన పార్టీ అధినేత కొణిదల పవన్ కళ్యాణ్ ఇచ్చిన మాట ప్రకారం అధికారంలోకి వచ్చిన వెంటనే టిడిపి, జనసేన, బిజెపి కూటమి ప్రభుత్వంలో నిరుపేదలకు అత్యధిక మేలు కలిగించేలా పెన్షన్ సొమ్మును మొదటి నెలలోనే పెంచి అందిస్తూ పేదల కళ్ళల్లో ఆనందం నింపిన ఏకైక ప్రభుత్వంగా నిలిచిందని, లబ్ధిదారులకు పెన్షన్ సొమ్మును వారి ఇంటి వద్దకే ఒకటో తేదీ తెల్లవారుజామునే అందిస్తూ ఎన్టీఆర్ పెన్షన్ భరోసా పథకాన్ని సమర్ధవంతంగా అమలు చేయడం జరుగుతుందని, నిరుపేదల ఆదరాఅభిమానాలను చూరగొన్న ప్రభుత్వం చంద్రన్న ప్రభుత్వమని, కూటమి ప్రభుత్వంలో అన్ని వర్గాల ప్రజలకు మేలు జరుగుతుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది మరియు స్థానిక నాయకులు ఎరిపిల్లి రాము, మూగు రాజు, చోడిపిల్లి సతీష్, తుమ్మల సునీతా రమేష్, సంగిశెట్టి అశోక్, తిరిది ఎల్లయమ్మ, మూగు చిన్ని, మోసా పేతురు, చొడిపిల్లి ప్రేమానందం, కొండ్రు తాతారావు, ఆనంద్, చీకట్ల బుజ్జి, ఏరిపిల్లి సత్తిబాబు, గంపల లక్ష్మణరావు, మేరుగు రాజన్న, రాజేశ్వరి, రాజు, తదితరులు పాల్గొన్నారు.

ఆగస్టు 5 నుంచి జీ తెలుగులో సరికొత్త ధారావాహిక

# కలవారి కోడలు కనకమహాలక్ష్మి

**కూతురు జీవితం నాన్న కల, నాన్న కలే కనకమహాలక్ష్మి కథ..**




**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :**
ఆసక్తికరమైన మలుపులు, అదిరిపోయే ట్విస్టతో సాగే సీరియల్స్ ను అందిస్తున్న జీ తెలుగు మరో ఆసక్తికరమైన అంశంతో సాగే సీరియల్ను అందించేందుకు సిద్ధమైంది. నిండు నూరేళ్ళ సావాసం, జగద్ధాత్రి, మా అన్నయ్య, మేఘసందేశం వంటి సీరియల్స్ ఆరంభం నుంచే అశేష ప్రేక్షకాదరణ పొందుతున్న తరుణంలో మరో ఆసక్తికరమైన కథ, కథనం ప్రేక్షకులను అలరించేందుకు జీ తెలుగు అందిస్తున్న సరికొత్త సీరియల్ 'కలవారి కోడలు కనకమహాలక్ష్మి'. నమ్మకద్రోహానికి బలైన ఇద్దరు వ్యక్తుల జీవితమే ఇతివృత్తంగా తెరకెక్కుతున్న ఈ సీరియల్ ఆకట్టుకునే కుటుంబ కథగా ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. తండ్రీకూతుళ్ల బంధం, భార్యాభర్తల అనుబంధం మధ్య ఉద్వేగభరితంగా సాగే సరికొత్త సీరియల్ 'కలవారి కోడలు కనకమహాలక్ష్మి' ఆగస్టు 5న ప్రారంభం, సోమవారం నుంచి శనివారం వరకు ప్రతిరోజు మధ్యాహ్నం 3 గంటలకు, మీ జీ తెలుగులో మాత్రమే! కూతురు భవిష్యత్తు కోసం ఆరాటపడే తండ్రి, ఆయన సంతోషం కోసం పాటుపడే కూతురు, తండ్రి కోరికను గౌరవించడం తప్ప మరో కల లేని కనక మహాలక్ష్మి కథే ఈ సీరియల్. తండ్రి కోరికమేరకు డిగ్రీ పూర్తి చేసిన కనకమహాలక్ష్మి ఓ దుష్టపన్నాగానికి బలైపోతుంది. అదే ఆమె జీవితాన్ని తలకిందులు చేస్తుంది. మరోవైపు బాధ్యతాయుతమైన కొడుకుగా ఉన్న విష్ణు విహారి జీవితం నమ్మకద్రోహానికి బలవుతుంది. విష్ణు విహారిని కలుసుకున్న కనకమహాలక్ష్మి జీవితం అనుకోని మలుపు తిరుగుతుంది. అనూహ్యంగా జరిగే వివాహంతో ఇద్దరి జీవితాలు ముడిపడతాయి. ప్రేమ, పెళ్లి, విధి నడుమ సాగే కథ ఉత్కంఠరేపే మలుపులతో ఆకట్టుకుంటుంది. విధిని ఎదిరించి కనకం, విష్ణు వారి జీవన ప్రయాణంలోని అడ్డంకులను ఎలా ఎదుర్కొంటారు? అనేది తెలియాలంటే కలవారి కోడలు కనకమహాలక్ష్మి సీరియల్ తప్పకుండా చూడాల్సిందే!

సినీ వాయిస్ CINEMA

# డెనిమ్స్‌లో ఖుషి కపూర్



'ది ఆర్చీస్' వెబ్ సిరీస్‌తో నటిగా పరిచయం అయింది ఖుషీ కపూర్. ఖుషి ఆరంగేట్రం సమయంలో జాన్వీ కపూర్ బోలెడన్ని సలహాలు ఇచ్చింది

'ది ఆర్చీస్' వెబ్ సిరీస్‌తో నటిగా పరిచయం అయింది ఖుషీ కపూర్. ఖుషి ఆరంగేట్రం సమయంలో జాన్వీ కపూర్ బోలెడన్ని సలహాలు ఇచ్చింది. ఖుషి ఇంకా డెబ్యూ నటి. తనను తాను నిరూపించుకుని జాన్వీ తరహాలో ఎదగాల్సి ఉంటుంది. ఒక్కో మెట్టు ఎక్కుతూ స్టార్ అనిపించుకోవాల్సి ఉంటుంది. అయితే అందుకు ఇంకా చాలా సమయం పడుతుంది. ఇప్పుడు సైఫ్ అలీఖాన్ సరసన ఖుషీ తన రెండో సినిమా చేస్తోంది. ఈలోగానే ఖుషీ కపూర్ స్పీడ్ గురించి చాలా విస్తృతంగా వెబ్ లో చర్చ సాగుతోంది. తన అక్క బాటలోనే ఖుషి కూడా డేటింగ్ లో ఉందని బాలీవుడ్ మీడియాలో ప్రచారమవుతోంది. ప్రస్తుతం ఈ భామ నటుడు వేదంగ్ రైనా తో ప్రేమలో పడిందన్న ఊహాగానాలు సాగుతున్నాయి. ఖుషి వయస్సును బట్టి ప్రేమ, శృంగార సంబంధాలు యువతరంలో ఆసక్తికరంగా మారాయి. జాన్వీ, ఖుషి ఎవరికి వారు తమ బోయ్ ఫ్రెండ్స్ తో చెట్టాపట్టాల్ అంటూ షికార్లు చేయడంపైనా నిరంతరం గుసగుసలు వినిపిస్తున్నాయి. మరోవైపు ఖుషి కపూర్ ఫ్యాషన్ సెన్స్ గురించి యువతరం నిరంతరం ముచ్చటించుకుంటోంది. తాజాగా ఖుషీ ప్రఖ్యాత లెవీస్ బ్రాండ్ కి చెందిన డెనిమ్ షర్ట్ -జాకెట్ ధరించి కనిపించింది. ఖుషి డెనిమ్స్ లో షో స్టాపర్ గా నిలిచిందంటూ ప్రశంసలు కురుస్తున్నాయి. ఖుషి ఈ లుక్ లో ఎంతో ఆకర్షించింది. తన అందచందాలను డెనిమ్ జీన్స్ తో కవరప్ చేసిన ఖుషి షర్ట్ ని భుజాల మీదుగా ఉంచింది. ప్రస్తుతం ఈ కిల్లింగ్ లుక్ అంతర్జాలంలో వైరల్ గా మారుతోంది. ఖుషి తదుపరి నాదనియాన్ అనే చిత్రంలో నటిస్తోంది. ఈ సినిమాతో సైఫ్ అలీఖాన్ కుమారుడు ఇబ్రహీం అలీఖాన్ కథానాయకుడిగా రంగ ప్రవేశం చేస్తున్నాడు.

మూవీ రివ్యూ

# శివం భజే

*'రాజు గారి గది' ఫ్రాంఛైజీతో గుర్తింపు సంపాదించిన నటుడు అశ్విన్ బాబు. గత ఏడాది 'హిడింబ' అనే వెరైటీ సినిమా చేసిన అతను.. ఇప్పుడు 'శివం భజే' అనే చిత్రంతో ప్రేక్షకుల ముందుకు వచ్చాడు.*

*నటీనటులు: అశ్విన్ బాబు-దిగంగన సూర్యవంశీ-అర్బాజ్ ఖాన్-మురళీ శర్మ-హైపర్ ఆది-తులసి-తనికెళ్ల భరణి-బ్రహ్మాజీ తదితరులు సంగీతం: వికాస్ బడిస ఛాయాగ్రహణం: శివేంద్ర దాశరథి నిర్మాత: మహేశ్వరరెడ్డి మూలి కథ-స్క్రీన్ ప్లే-దర్శకత్వం: అబ్దుల్ అఫ్సర్*



**కథనం-విశ్లేషణ:** ఏ కథను ఎలా చెప్పాలి అని లిఖిత నిబంధనలు లేకపోవచ్చు కానీ.. ఆ కథకు తగ్గ శైలిలో కథనాన్ని నడిపిస్తే.. ఒక మూడ్ క్రియేట్ చేస్తేనే ప్రేక్షకులు అందులో ఇన్వాల్వ్ అవుతారు. ముఖ్యంగా థ్రిల్లర్ సినిమాలకు ఇది చాలా అవసరం. వాటి నడత పూర్తిగా వేరుగా ఉంటుంది. అందులోకి ఏవేవో జానర్లు.. కమర్షియల్ మసాలాలు తెచ్చి కలిపిస్తే.. చాలా అంశాలు చెప్పాలని చూస్తే అసలు కథ చెడిపోతుంది. 'శివం భజే' విషయంలో అదే జరిగింది. పేరు చూసి ఇదేదో 'కాంతార' తరహా ఫాంటసీ టచ్ ఉన్న సినిమాలా కనిపిస్తుంది కానీ.. వాస్తవానికి ఇది ఒక మెడికల్ స్కామ్ చుట్టూ నడిచే థ్రిల్లర్ సినిమా. మెయిన్ ప్లాట్ ఆసక్తికరంగానే అనిపిస్తుంది. ఐతే 'కాంతార' సహా కొన్ని చిత్రాల ప్రభావంతో ఆ తరహా దేవుడు-కల్చర్ అంటూ అవసరం లేని అంశాలను ఇందులో కలిపడానికి ట్రై చేశారు. అది చాలదన్నట్లు చైనా-పాకిస్థాన్ అంటూ సరిహద్దు గొడవల్ని కూడా తీసుకొచ్చారు. వీటన్నింటి మధ్య హీరో ఎలివేషన్లు.. హైపర్ ఆదిని పెట్టి సిల్లీ కామెడీలు.. హీరో హీరోయిన్ల రొమాన్స్.. ఇలా ఏ మసాలానూ వదల్లేదు. వీటన్నింటి మధ్య అసలు కథ పక్కదారి పట్టి 'శివం భజే' ఎటూ కాని సినిమాలా తయారైంది. మనిషికి జంతువుల అవయవాలు అమర్చే 'జీనో ట్రాన్స్ ప్లాంటేషన్' నేపథ్యంలో బహుశా ఇప్పటిదాకా తెలుగు సినిమాల్లో ఎవ్వరూ కథ రాసి ఉండకపోవచ్చు. కొత్త దర్శకుడు అబ్దుల్ అప్సర్ ఈ పాయింట్ మీద కథ రాసి ప్రేక్షకులకు కొత్త అనుభూతి పంచడానికి ట్రై చేశాడు. ఇది సినిమాలో సర్ప్రైజ్ పాయింట్. దాని చుట్టూ నడిపిన సన్నివేశాలు కూడా ప్రేక్షకుల్లో క్యూరియాసిటీ పెంచుతాయి. ఐతే ఈ పాయింట్లోకి కథ రావడానికే చాలా టైం పటేస్తుంది. వరుస హత్యలు.. ల్యాబ్ లో ప్రయోగాల చుట్టూ కథను ఆసక్తికరంగానే ఆరంభించినా.. తర్వాత సాధారణమైన సన్నివేశాలతో 'శివం భజే' విసిగిస్తుంది. హీరో హీరోయిన్ల లవ్ ట్రాక్ కానీ.. హీరో-హైపర్ ఆది మధ్య వచ్చే కామెడీ సీన్లు కానీ కనీస స్థాయిలో కూడా ఎంగేజ్ చేయవు. అవి చాలవన్నట్లు హీరో ఎలివేషన్ కోసం అవసరం లేని ఫైట్లు పంటి కింద రాళ్లలా తగులుతుంటాయి. ఇంటర్వెల్ ముంగిట మలుపు వచ్చాక కానీ.. ప్రేక్షకులు కథలో ఇన్వాల్వ్ కారు. అక్కడి నుంచి దర్శకుడు కొంచెం టెంపో మెయింటైన్ చేశాడు. మొదట్నుంచి అనేక విషయాలు చూపిస్తూ.. అనేక ప్రశ్నలు సంధిస్తూ సాగడం వల్ల.. జవాబుల కోసం ఆసక్తిగా సినిమా చూస్తాం. చిక్కుముడులను విప్పే క్రమంలో వచ్చే సన్నివేశాలు పర్వాలేదనిపిస్తాయి. ఐతే థ్రిల్లర్ చిత్రాల్లో ఉండాల్సిన ఉత్కంఠను క్రియేట్ చేయడంలో మాత్రం 'శివం భజే' విఫలమైంది. ఈ కథకు 'కాంతార' తరహా ట్రీట్మెంట్ ఇవ్వడానికి చేసిన ప్రయత్నం పూర్తిగా బెడిసికొట్టేసింది. క్లైమాక్స్ సీన్లయితే 'కాంతార' నుంచి దించేసినట్లు అనిపిస్తాయి. ఆ సీన్లు మరీ వెటకారంగా తయారయ్యాయి. మరోవైపు చైనా-పాకిస్థాన్ కుట్ర అంటూ ఈ కథలో పెద్ద పెద్ద విషయాలను చూపించారు కానీ.. అవి అస్సలు సింక్ కాలేదు. లాజిక్ లేకుండా సిల్లీగా అనిపించేలా ఆ సన్నివేశాలను డీల్ చేయడంతో అవి కూడా తేడా కొట్టాయి. జీనో ట్రాన్స్ ప్లాంటేషన్ నేపథ్యంలో నడిచే సన్నివేశాలు.. దాని చుట్టూ కొంత ఉత్కంఠ వల్ల మాత్రమే 'శివం భజే' అక్కడక్కడా ఆసక్తి రేకెత్తిస్తుంది. దర్శకుడు చాలా అంశాలు చెప్పాలని చూసి దేన్నీ సరిగా ప్రెజెంట్ చేయలేకపోయాడు. సినిమా కలగా పులగంగా తయారైంది. మరీ రొటీన్ అనిపించకపోవడం.. కొత్త కాన్సెప్ట్ ట్రై చేయడం 'శివం భజే'లో చెప్పుకోదగ్గ విషయాలు. సెకండాఫ్ పర్వాలేదనిపించినా.. కానీ ఒక పకడ్బందీ థ్రిల్లర్ చూసిన ఫీలింగ్ అయితే కలగదు.

క్రీడా వాయిస్

# హాకీ జట్టుకు తొలి ఓటమి



పారిస్ ఒలింపిక్స్‌లో భారత పురుషుల హాకీ జట్టు తొలిసారి ఓటమి పాలైంది. పూల్ బిలో బెల్జియంతో జరిగిన మ్యాచ్‌లో 1-2 తేడాతో భారత్ ఓడింది. తొలి క్వార్టర్‌లో రెండు జట్లు గోల్ చేయలేకపోయాయి. రెండో క్వార్టర్ ఆరంభంలో (18వ నిమిషం) అభిషేక్ గోల్ చేయడంతో భారత్ ఆధిక్యంలోకి వెళ్లింది. మూడో క్వార్టర్ (33వ నిమిషం) థిబ్యూ స్టాక్‌బ్రోక్స్ గోల్ చేయడంతో 1-1 స్కోరుతో సమం అయింది. 44వ నిమిషంలో డోహ్మెన్ జాన్ జాన్ మరో గోల్ చేయడంతో బెల్జియం ఆధిక్యంలోకి వెళ్లి విజయం సాధించింది. కాగా ఈ మ్యాచ్ కంటే ముందే క్వార్టర్ ఫైనల్ బెర్తును ఖరారు చేసుకున్న భారత్ ఆగస్టు 2న సాయంత్రం 4: 45కు తన చివరి పూల్ బి మ్యాచ్‌లో ఆస్ట్రేలియాతో తలపడుతుంది.

# బాక్సర్ నిఖత్ జరీన్ ఓటమి



ఒలింపిక్స్‌లో భారత బాక్సర్ నిఖత్ జరీన్‌కు ఓటమి పాలైంది. మహిళల 50 కేజీల ప్రి క్వార్టర్స్‌లో నిఖత్‌పై 0-5 తేడాతో వు హు (చైనా) విజయం సాధించింది. చైనా బాక్సర్ వు హు 30-27, 29-28, 29-28, 30-27తో విజయం సాధించింది. దీంతో ఒలింపిక్స్‌లో నిఖత్ పతక ఆశలు ఆవిరయ్యాయి. కాగా రెండుసార్లు ప్రపంచ చాంపియన్, తెలంగాణ అమ్మాయి నిఖత్ జరీన్‌కు ఇవే తొలి ఒలింపిక్స్.

**నిఖత్ భావోద్వేగం :** "సారీ.. ఈ అనుభవం నాకు కొత్త పాఠం నేర్పింది. నేను ఇంతకుముందు వు యుతో తలపడలేదు. తను చాలా వేగంగా కదిలింది. పొరపాటు ఎక్కడ జరిగిందో సరిచూసుకోవాలి. ఎంతో కష్టపడి ఇక్కడిదాకా చేరుకున్నాను. శారీరకంగా.. మానసికంగా ఒలింపిక్స్‌కి సన్నద్ధమయ్యాను. రెట్టించిన ఉత్సాహంతో తిరిగి వస్తాను" అని 28 ఏళ్ల నిజామాబాద్ అమ్మాయి నిఖత్ జరీన్ భావోద్వేగానికి గురైంది.

# షూటింగ్‌లో స్వప్నిల్‌కు కాంస్యం



**భారత్ ఖాతాలో మూడో పతకం**

పారిస్ ఒలిపిక్స్‌లో భారత్‌కు మరో పతకం వచ్చింది. పురుషుల సింగిల్స్ 50 మీటర్స్ ఈవెంట్ ఫైనల్‌లో స్వప్నిల్ కుసలే కాంస్య పతకం సాధించాడు. ఫైనల్ మ్యాచుల్ స్వప్నిల్ కుసాలే మూడో స్థానంతో భారత్‌కు మరో కాంస్య పతకాన్ని అందించాడు. కుసాలే మొత్తం స్కోరు 451.4తో ముగించగా, ఉక్రెయిన్‌కు చెందిన సెర్హి కులిష్ 461.3తో రజతం సాధించాడు. 463.6 పాయింట్లతో టాప్‌లో ఉన్న చైనీస్ యుకున్ లియు గోల్డ్ మెడల్ సాధించారు. కాగా ఇప్పటికే మహిళల 10 మీటర్ల ఎయిర్ పిస్టల్ వ్యక్తిగత విభాగంలో మనూ భాకర్ 10 మీటర్ల ఎయిర్ పిస్టల్ మిక్స్‌డ్ టీమ్ ఈవెంట్‌లో మనూ భాకర్%-%సరబ్‌జోత్ కాంస్య పతకాలు గెలిచిన విషయం తెలిసిందే.

# రోహిత్, కోహ్లి చేరిక



కొలంబో: టి20 సిరీస్ నెగ్గిన ఉత్సాహంలో ఉన్న టీమిండియా.. ఇక శ్రీలంకతో వన్డే సిరీస్‌కు సిద్ధమైంది. సూర్యకుమార్ యాదవ్ సారథ్యంలోని భారతజట్టు టి20 సిరీస్‌ను 3-0తో క్లీన్‌స్వీప్ చేయగా.. వన్డే సిరీస్‌కు టి20 ప్రపంచకప్ సాధించిన రోహిత్ శర్మ అందుబాటులోకి వచ్చాడు. అలాగే విరాట్ కోహ్లి కూడా జట్టుతో కలవడంతో భారత బ్యాటింగ్ ఆర్డర్ మరింత పటిష్టంగా మారింది. మరోవైపు శ్రీలంక టి20 సిరీస్‌ను కోల్పోయినా.. స్వదేశంలో కనీసం వ్డే సిరీస్‌ను అయినా నెగ్గాలనే దృఢ సంకల్పంతో బరిలోకి దిగుతోంది. విరాట్ కోహ్లి, రోహిత్ శర్మ ప్రాక్టీస్ లేకుండానే బరిలోకి దిగుతున్నారు.

ఇండియా: రోహిత్(కెప్టెన్), శుభ్‌మన్, కోహ్లి, కెఎల్ రాహుల్, పంత్(వికెట్ కీపర్), దూబే, అక్షర్, కుల్దీప్, సిరాజ్, అర్ష్‌దీప్, ఖలీల్ అహ్మద్, సుందర్, రియాన్ పరాగ్, హర్షిత్ రాణా.

శ్రీలంక: అసలంక(కెప్టెన్), నిస్సంక, ఫెర్నాండో, కుశాల్ మెండిస్(వికెట్ కీపర్), సమరవిక్రమ, లైనగే, వెల్లెలిగే, హసరంగ, తీక్షణ, అసితా, షిరాజ్, కరుణరత్నే, ధనుంజయ, కమిందు, మధుశంక, మలింగ.

# పతకాల్లో చైనా అగ్రస్థానం



పారిస్ ఒలింపిక్స్ పతకాల సాధనలో కమ్యూనిస్టు చైనా తన ఆధిపత్యాన్ని ఆరో రోజూ కొనసాగించింది. ఒలింపిక్స్ ప్రారంభం నుంచి ప్రతి రోజూ పతకాల పట్టికలో చైనా అగ్రస్థానంలోనే నిలుస్తోంది. ఆరోరోజు పోటీలు ముగిసే సమయానికి చైనా 11స్వర్ణ, 7రజత, 3కాంస్యాలతో సహా మొత్తం 21 పతకాలతో అగ్రస్థానంలో కొనసాగుతోంది. మరోవైపు టోక్యో ఒలింపిక్స్‌లో అగ్రస్థానంలో నిలిచిన అమెరికా నేటికీ 5వ స్థానంలోనే ఉంది. ఆరో రోజుకు అమెరికా 6స్వర్ణ, 13రజత, 12కాంస్యా లతో సహా 31 పతకాలతో 5వ స్థానంలో ఉంది. అథ్లెటిక్స్, స్విమ్మింగ్, జిమ్నాస్టిక్స్ విభా గాల్లో అమెరికాకు, టేబుల్ టెన్నిస్, బ్యాడ్మింటన్ విభాగాల్లో చైనాకు మరిన్ని పతకాలు దక్కే ఛాన్స్ ఉంది. ఈ క్రమంలో చైనా-అమెరికాల మధ్య పతకాల సాధన, అగ్రస్థానంపై అందరిలోనూ ఉత్కంఠ నెలకొంది.

విశ్వం వాయిస్
తెలుగు దినపత్రికలో
వెలువడుతున్న ప్రత్యేక శీర్షికలు...

భక్తి వాయిస్
బిజినెస్ వాయిస్
సినీ వాయిస్
క్రైం వాయిస్
హెల్త్ వాయిస్
కిసాన్ వాయిస్
విద్యా వాయిస్
సక్సెస్ వాయిస్
వనిత వాయిస్
కిడ్స్ వాయిస్
తీర్పు వాయిస్

VISWAM VOICE Telugu Daily: Edited, Printed, Published and Owned by KHANDAVELLI SUNIL KUMAR, H.No:3-168, Pedda Brahmamgariveedi, Rayavaram, Rayavaram (M), East Godavari District, Andhra Pradesh. Pin:533346. Ph:092460 33999, 9238823333, 8099966647, Printed at Kumar Publication, H.No.9-125, Indiramma Colony, Rayavaram, Rayavaram(M), East Godavari District, Andhra Pradesh. Pin:533346, Editor: KHANDAVELLI SUNIL KUMAR. RNI No: APTEL 2017/73603, viswamvoice@gmail.com